Crime News
# క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక



రైతుల పాలిట శాపంగా చంద్రబాబు పాలన

2

సంపుటి:19 సంచిక:163 ఆదివారం ఫిబ్రవరి 16, 2025 పేజీలు :8 వెల:రూ 5/-
published fromAnanthapuramu, Eluru, Kadapa, Kakinada, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana





సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన సీఎం

# గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతాం..
# గిరిజన చట్టాలను కాపాడతాం

-రాజకీయ అవకాశాలు కల్పించి ఆర్థికంగా పైకి తెచ్చింది టీడీపీనే
-సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న తాండాలను పంచాయతీలుగా చేసి అధికారాలు ఇచ్చాం
-సేవాలాల్ సేవలు భావితరాలకు ఆదర్శనీయం
ఆయన అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో నిలిచిపోతాయి
-సీఎం చంద్రబాబు నాయుడు

ప్రతినిధి,ఉండవల్లి: సమగ్ర ప్రణాళికతో గిరిజనుల్లో పేదరికాన్ని నిర్మూలిస్తామని, గిరిజన చట్టాలను కాపాడతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజను లను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎన్టీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ఆయన స్ఫూర్తితో గిరిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించి అండగా నిలిచామని తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి నివాళులర్పించారు. తన బోధనలు, రచనలతో సమాజాన్ని చైతన్య పరిచిన సేవాలాల్ జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

సంత్ సేవాలాల్ స్ఫూర్తిని భావితరాలకు అందిస్తాంనేడు పవిత్రమైన రోజు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 288వ జయంతిని మనం ఘనంగా జరుపుకుంటున్నాం. 288 ఏళ్ల క్రితం పుట్టిన భారతీయ సామాజిక మత సంస్కర్త, బంజారాల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ తన బోధనలతో ఈ ప్రపంచానికి దశ దిశా నిర్దేశించారు. బంజారా గ్రామాల్లో ప్రజలు ఆయన్ను నిత్యం గుర్తుచేసుకుని పూజిస్తారు. మనది పుణ్యభూమి. ఎందరో మహానుభావులు ఈ తెలుగునేలపై పుట్టారు. 1739, ఫిబ్రవరి 15న వెనుకబడిన అనంతపురం జిల్లా గుత్తి మండలం రామ్ జీ నాయక్ తాండాలో భీమా నాయక్ , ధర్మణి మాత దంపతులకు సేవాలాల్ జన్మించారు. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి ప్రజలను ఎంతలా ప్రభావితం చేస్తారు, వారు అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఎలా నిలిచిపోతాయి అనే దానికి సేవాలాల్ నిదర్శనం. ఆ మహనీయుని స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. ఆయన పుట్టిన గ్రామంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు రూ. 50 లక్షలు విడుదల చేయాల్సిందిగా ఆదేశించాము. అమ్మ భవానిని తన గురువు, మార్గదర్శకురాలిగా స్వీకరించి, అన్ని విద్యలు నేర్చుకుని ప్రజలకు ఎనలేని సేవలు అందించారు సేవాలాల్.

మిగతా 2లో



2

## ఎవరైనా సిఫార్సు చేశారా?

-రుషికొండ బిల్లుల చెల్లింపుపై మంత్రి పయ్యావుల ఆగ్రహం
-బిల్లులు ఎందుకు చెల్లించారంటూ అధికారులను నిలదీసిన మంత్రి పయ్యావుల
-మీ సొంత నిర్ణయమా లేక ఎవరైనా సిఫార్సు చేశారా అంటూ ఆరా
-ప్యాలెస్ నిర్మాణానికి సంబంధించిన బిల్లులు కాదని అధికారుల వివరణ

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే



-నెల్లూరు జిల్లా కందుకూరులో సీఎం చంద్రబాబు పర్యటన
- కందుకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న సీఎం

ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామని, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా కందుకూరులో చంద్రబాబు పర్యటించారు. కందుకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం, దూబగుంటలో గ్రామస్థులతో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.కందుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో స్టాళ్లను పరిశీలించిన సీఎం, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. వేస్ట్ టు వెల్త్ అనేది తన నినాదమని ముఖ్యమంత్రి అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, క్రిమిసంహారక మందులు వాడిన ఆహారం తినాల్సి వస్తుందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రజలతో సీఎం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగం కావాలని మీ దగ్గరికి వచ్చానన్న సీఎం, స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామన్న సీఎం, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలని కోరారు. ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదని స్పష్టం చేశారు. నేరస్తుల పట్ల కఠినంగా ఉంటామని, ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టమని హెచ్చరించారు. గంజాయి ఉత్పత్తి చేస్తే ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు.

మిగతా 2లో



## ఒక బీసీ ప్రధానిగా రాణిస్తుంటే అగ్రవర్ణాలు జీర్ణించుకోలేకపోతున్నాయి

-మోదీ కన్వర్టెడ్ బీసీ అన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన ఆర్.కృష్ణయ్య
-రిజర్వేషన్లను పక్కదారి పట్టించేందుకే మోదీ కులాన్ని తెరపైకి తెచ్చారు
-మోదీ కులం గురించి మాట్లాడినందుకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్

2



## దళితుడ్ని కిడ్నాప్ చేసినందుకు వంశీ అరెస్ట్

వల్లభనేని వంశీ అరెస్ట్ పై మంత్రి నారా లోకేశ్

ప్రతినిధి,అమరావతి:-
గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ అంశంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. దళితుడిని కిడ్నాప్ చేసినందుకు వల్లభనేని వంశీ జైలుకెళ్లారని స్పష్టం చేశారు. వంశీపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. తప్పు చేసిన వైసీపీ నేతలు శిక్షలు తప్పించుకోలేరని లోకేశ్ హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ అరాచక పాలనను అందరూ చూశారని,

మిగతా 2లో



## పోలీసు, న్యాయ వ్యవస్థల సమన్వయంతో చాలా కేసులు ఛేదించవచ్చు

-విజయవాడలో డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు
- సదస్సులో పాల్గొని కీలకమైన అంశాల గురించి మాట్లాడిన మంత్రి అనిత

సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని హోంమంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులపై అత్యాచారాలు దురదృష్టకరమని అన్నారు. విజయవాడలో ప్రాసిక్యూషన్ డైరెక్టరేట్ నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి న్యాయవిచారణలో కీలకమైన సాంకేతిక ఆధారాల పాత్రపై మాట్లాడారు. న్యాయవాదులందరినీ ఒక చోట చేర్చి ఇలాంటి సదస్సు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. న్యాయవ్యవస్థల్లో మహిళలు ఎక్కువ ఉండడం శుభపరిణామమని వివరించారు.పోలీస్, లాయర్ వృత్తిలోకి రావడం గొప్ప విషయమని మంత్రి అన్నారు. ఎక్కడబడితే అక్కడ సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని దొంగలు ఇప్పుడు చాలా తెలివిమీరి పోయారని అన్నారు.
నేరస్థులను పట్టుకోవడానికి మనం చాలా అప్‌గ్రేడ్ అవ్వాలని మంత్రి సూచించారు. సాంకేతికతని ఉపయోగించుకుని నేరాలను నియంత్రించాలని అన్నారు. పోలీసు, న్యాయ వ్యవస్థల సమన్వయంతో చాలా కేసులు ఛేదించొచ్చని మంత్రి తెలిపారు. సమాజానికి ధైర్యమిచ్చే వారు పోలీసులు, ప్రజలకు న్యాయం చేసే వారు న్యాయవాదులని మంత్రి కొనియాడారు. ఎంతటివారైనా కోర్టుకు వస్తే చేతులు కట్టుకుని నిల్చునేంతటి గౌరవం న్యాయ వ్యవస్థకు ఉందని తెలిపారు.

మిగతా 2లో

## షష్ట షణ్ముఖ ఆలయ యాత్ర పూర్తి చేసుకున్న పవన్ కల్యాణ్

-దక్షిణ భారతదేశంలో పవన్ కల్యాణ్ ఆధ్యాత్మిక పర్యటన
-6 సుప్రసిద్ధ ఆలయాల సందర్శన
-తిరుత్తణి ఆలయ సందర్శనతో పూర్తయిన పవన్ యాత్ర

,అమరావతి:-
డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దక్షిణ భారతదేశ ఆధ్యాత్మిక పర్యటన ముగిసింది. తమిళనాడులోని తిరుత్తణి క్షేత్ర సందర్శనతో పవన్ కల్యాణ్ చేపట్టిన షష్ట షణ్ముఖ యాత్ర ముగిసింది. ఈ ఉదయం మధురై జిల్లాలో అళగర్ కొండల్లో కొలువైన అరుల్మిగు సోలైమలై మురుగన్ ఆలయాన్ని పవన్ కళ్యాణ్ సందర్శించారు. ఆలయ అధికారులు, అర్చకులు పవన్ ను పూలమాలలు, శాలువాతో



సత్కరించి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయానికి అనుగుణంగా మురుగన్ కు పవన్ కళ్యాణ్ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

మిగతా 2లో

క్రైమ్ న్యూస్ Crime News తెలుగు దినపత్రిక

## 2019లో వైసీపీకి పాట పాడి ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నా: సింగర్ మంగ్లీ

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
2019 ఎన్నికలకు ముందు వైసీపీకి పాట పాడినందుకు తాను ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నానని ప్రముఖ గాయని మంగ్లీ అన్నారు. నా పాట ప్రతి ఇంట్లో పండుగ పాట కావాలని, కానీ పార్టీల పాట కాకూడదన్నది తన అభిప్రాయమని అన్నారు. 2024లో ఎన్నికల్లో తాను ఏ పార్టీకి పాటలు పాడలేదని తెలిపారు. తనకు ఏ పార్టీతోనూ సంబంధం లేదని స్పష్టం చేశారు. దేవుడి కార్యక్రమానికి వెళితే తనపై రాజకీయ పార్టీ ముద్ర వేసి ఆరోపణలు చేయడం సరికాదని ఆమె అన్నారు.ఆమె ఇటీవల కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో కలిసి అరసవల్లి దేవాలయానికి వెళ్లారు. దీంతో టీడీపీ క్యాడర్‌తో పాటు సామాజిక మాధ్యమంలో అసంతృప్తులు వెల్లువెత్తాయి. దీంతో మంగ్లీ బహిరంగ లేఖ రాశారు. 2019 ఎన్నికలకు ముందు వైసీపీ నాయకులు తనను సంప్రదిస్తే పాట పాడానని అన్నారు. పాటలు పాడానే తప్ప ఇతర పార్టీలకు సంబంధించిన ఎవరినీ ఒక్కమాట అనలేదని ఆమె అన్నారు.

## దళితుడ్ని కిడ్నాప్ చేసినందుకు వంశీ అరెస్ట్

మొదటిపేజీ తరువాయి
ప్రజా సమస్యలపై పోరాడిన తమపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు.

లోకేశ్ ను కలిసిన వెటర్నరీ విద్యార్థులు

కాగా, వెటర్నరీ విద్యార్థులు ఇవాళ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. వారి సమస్యలను లోకేశ్ సానుకూల ధోరణితో విన్నారు. ఎన్టీఆర్ వర్సిటీ వెటర్నరీ విద్యార్థులు స్టయిఫండ్ పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎంబీబీఎస్ విద్యార్థులకు సమానంగా స్టయిఫండ్ ఇవ్వాలని కోరారు. వెటర్నరీ విద్యార్థుల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని లోకేశ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## పోలీసు, న్యాయ వ్యవస్థల సమన్వయంతో చాలా కేసులు ఛేదించవచ్చు

మొదటిపేజీ తరువాయి
న్యాయవ్యవస్థకు అవసరమైన వనరులు, వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి స్వయంగా తనకు తాను నిఘా పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. దొంగతనాలు, నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం చాలా అవసరమని తెలిపారు. ప్రోటోకాల్ లేకుండా ట్రాఫిక్‌లో ప్రయాణించి ప్రజల కష్టాలను తెలుసుకునే ప్రయత్నం చేశానని తెలిపారు. టెక్నాలజీ ద్వారా ట్రాఫిక్ రద్దీ తగ్గించడం సులభమని తెలిపారు. ఫాస్ట్‌ట్రాక్, ప్రత్యేక కోర్టులు, పోక్సో కోర్టులు ఎన్నో ఉన్నాయని తెలిపారు.

## చెరువులో బోల్తా పడిన స్కూల్ పిల్లల బస్సు

ప్రజాభూమి పలాస:
శ్రీకాకుళం జిల్లా మందస మండలం ఉమ గిరి సమీపంలో ఉన్న చెరువులో అదుపుతప్పి ఓ ప్రైవేట్ బస్సు బోల్తా పడింది శనివారం సాయంత్రం స్కూలు పిల్లలతో వెళ్తున్న బస్సు ఒక్కసారిగా అదుపుతప్పి చెరువులకు దూసుకెళ్లింది ఈ ప్రమాదంలో ఐదుగురు చిన్నారులకు గాయాలయ్యాయి గమనించిన స్థానికులు హటావోటెన ఘటన స్థలానికి చేరుకొని చెన్నారులను చికిత్స నిమిత్తం మానస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## రైతుల పాలిట శాపంగా చంద్రబాబు పాలన

ముఖ్యమంత్రి చంద్రబాబు పచ్చి రైతువ్యతిరేకి అని వైయస్ఆర్ సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. నెల్లూరు క్యాంప్ కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాడు వ్యవసాయం దండుగ అన్నాడు, నేడు ఏకంగా సాగునీటి కాలువలనే ప్రైవేటు పరం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ జగన్ హయాంలో విత్తు నుంచి విక్రయం వరకు రైతుకు అండగా నిలిచిన ఆర్బీకేలను చంద్రబాబు కక్షసాధింపులో భాగంగా పూర్తిగా నిర్వీర్యం చేశాడని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మిర్చి రైతులు రేటు లేక కన్నీరు పెడుతుంటే చంద్రబాబు దళారీలకు కొమ్ముకాస్తున్నడని ఆక్షేపించారు. కూటమి సర్కార్ అసమర్థత, నిర్లక్ష్యం, రైతు వ్యతిరేక విధానాలు రైతుల పాలిట శాపంగా మారాయి. రాష్ట్రంలో రైతులు పండించిన ఏ పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదు. వైయస్ జగన్ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలిచిన ఆర్బీకే వ్యవస్థను కూటమి ప్రభుత్వం పూర్తిగా ధ్వంసం చేసింది. గత వైయస్సార్సీపీ పాలనలో రైతుల కోసం మొత్తం 10,778 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, ఆక్వాఫీడ్, సీడ్, సంపూర్ణ దాణా వంటి సాగు ఉత్పాదకాలన్నీ ఆర్బీకేల ద్వారా నిర్వహించారు. గిట్టుబాటు ధర కల్పించడం, నష్టం జరిగినప్పుడు పరిహారం చెల్లించడంలో ఆర్బీకేలు రోల్ మోడల్‌గా పనిచేశాయి. ఆర్బీకే సేవలను దేశంలో ఉన్న వివిధ రాష్ట్ర బృందాలు పరిశీలించడంతోపాటు ఇథియోపియో, వియత్నం వంటి దేశాల నుంచి బృందాలు వచ్చి పరిశీలించాయి. వారి దేశాల్లో ఏర్పాటు చేయడానికి చర్యలు ప్రారంభించాయి. ఐక్యరాజ్యసమితి అనుబం ధ సంస్థగా ఉన్న ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, నీతి అయోగ్, ఆర్బీఐ, ఐసీఏఆర్ వంటి జాతీయ అంతర్జాతీయ సంస్థలు ఆర్బీకేలను ప్రశంసించాయి. కూటమి ప్రభుత్వం వచ్చా క రైతులను ఎలా దోచుకోవాలనే ఆలోచన తప్ప, వ్యవసాయ రంగాన్ని గాడిన పెట్టాలన్న చిత్తశుద్ధి కనిపించడం లేదు. రైతు ఏవిధంగా నష్టపోతున్నాడనే విషయంపై ముఖ్యమంత్రి కానీ, వ్యవసాయ శాఖ మంత్రికి కానీ అస్సలు పట్టడం లేదు. సమీక్షలు నిర్వహించి రైతులను ఆదుకునే చర్యలు తీసుకోవడం లేదు. వైయస్ జగన్ తీసుకొచ్చిన ఆర్బీకే విధానం ఉండకూడదు, ఆయన పేరు వినిపించకూడదన్న కుట్రతో రైతు భరోసా కేంద్రాల పేరును రైతు సేవా కేంద్రాలుగా మార్చేసి వదిలేశారు. గతంలో సీఎం యాప్ ద్వారా పలానా గ్రామంలో ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు, ఎంత దిగుబడి వచ్చింది అనే వివరాలతో పాటు ఏరోజు ధరలు ఆరోజు చూసుకునే వెసులుబాటు ఉండేది. రైతుల కష్టనష్టాలపై గ్రామ స్థాయి అధికారే నేరుగా ముఖ్యమంత్రికి రిపోర్టు ఇచ్చే వ్యవస్థ ఉండేది. ఆర్బీకేలను నిర్వీర్యం చేసిన కారణంగా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు వచ్చాయి. రైతులకు ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గిపోయింది. మద్దతు ధర లభించడం లేదని అన్నారు.

## గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతాం... గిరిజన చట్టాలను కాపాడతాం

మొదటిపేజీ తరువాయి
300 ఏళ్లకంటే ముందే మూఢ నమ్మకాలను రూపు మాపేందుకు ఎంతో కృషి చేశారు. సాక్షాత్తు అమ్మవారిని పూజించాలని ఫలితం ఆశించవద్దని బంజారాలకు చెప్పారు. హింస మహా పాపమని అహింసా మార్గానికి కట్టుబడి ఉండాలని సేవాలాల్ సిద్ధాంతాలు చెబుతున్నాయి. మహాత్ముని కంటే ముందే సేవాలాల్ అహింసా మార్గాన్ని బోధించారు. వాటిని గాంధీజీ సహా ఎందరో మహానుభావులు ఆచరించి దేశానికి విముక్తి కలిగించారు. బ్రిటీష్ వారు, అన్యమత పాలకులు బంజారాలను మతమార్పిడిపై ఒత్తిడి తెచ్చినా సేవాలాల్ తలవంచలేదు. ప్రజల కోసం అనేక ఉద్యోమాలు చేశారు. వీటిలో పేరీ ఫర్ ఒకటి. మత మార్పిడులు అరికట్టడం, ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం సేవాలాల్ సిద్ధాంతాలు. సేవాలాల్ ఒక్క ఏపీకే కాకుండా దేశమంతా తిరిగి విద్య, వైద్యంపై ప్రజలను చైతన్య పరిచారు.

పేదలకు సేవ చేయడం, సామాన్యుడిగా జీవించడం నేర్పించారు. గిరిజన చట్టాలను కాపాడతాంసేవాలాల్ వంటి మహనీయుల స్ఫూర్తితో అందరి మనోభావాలు కాపాడుతూనే సమాజహితం కోసం పనిచేస్తున్నాము. ఎన్టీఆర్ పేదలకు ముఖ్యంగా గిరిజనులకు సేవ చేసి చూపించారు. ఆయన స్ఫూర్తితో కొండప్రాంతాల్లో ఉండే గిరిజనులతో పాటు, మైదానంలో ఉండే యానాదులు, బంజారాలు, చెంచులకు సంక్షేమం అందిస్తున్నాము. గిరిజన చట్టాలను కాపాడతాం. గిరిజన, మైదాన ప్రాంతాల్లో జీరో ప్రావర్టీ ప్రణాళిక పెట్టుకున్నాం. పేదలు ఎక్కువ ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా సేవలు అందిస్తాము. ఉగాది నుంచి పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుడతాం. ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్టనర్ షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలనకు అడుగులు వేస్తాం. సంపద సృష్టించి పేదలకు అందిస్తాము. ప్రజలే మనకు ఆస్తి. దృఢ సంకల్పం, దూరదృష్టితో పనిచేసిన దైవ సమానుడైన సేవాలాల్ ఆశయాలను నెరవేర్చుతాం. వెల్త్, హెల్త్, హ్యాపీ మా నినాదం.

ఈ మూడు సిద్ధాంతాల ఆధారంగా స్వర్ణాంధ్ర విజన్ 2047 రూపొందించాము. దాని కోసం 24 గంటలూ పనిచేస్తాం. సమాజంలో ప్రతి పేదవారికి అండగా పనిచేస్తాం. శ్రీ సేవాలాల్ ఆశయాలను చిత్తశుద్ధితో అమలుచేసి గిరిజనులను అన్నివిధాలా పైకి తీసుకొస్తాం. సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న గిరిజన తండాల్లో అగ్రవర్ణాల వారే పెత్తనం చేసేవారు. దీంతో ఆ తాండాలను పంచాయతీలుగా మార్చాం. ఆర్థికంగా అండగా నిలిచాం. గిరిజనులను ఎమ్మెల్యేలు, మంత్రులను చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో వరంగల్ కు చెందిన చందూలాల్ ను మొదటిసారిగా మంత్రిని చేశాం. బంజారాలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, అందుకు తగిన సహాయ, సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే

మొదటిపేజీ తరువాయి
పట్టణాల్లో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందని, అక్టోబర్ 2 నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్‌శాఖకు అప్పగించామని గుర్తు చేశారు. చెత్తను పునర్వినియోగం చేసేందుకు కృషి చేస్తున్నామన్న చంద్రబాబు, చెత్త నుంచి సంపద సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు యత్నిస్తున్నామని చెప్పారు.

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్: ప్రతినెల పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నామన్న సీఎం, ఏడాదికి రూ.33 వేల కోట్లు పింఛన్ల రూపంలో ఇస్తున్నామని వెల్లడించారు.

ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

సంక్షేమాన్ని పరుగులు పెట్టించాలనే సంకల్పం ఉన్నా: ప్రజల్లో ఉత్సాహం చూస్తే తనకు ఎక్కడ లేని ధైర్యం వస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలకు సేవలు అందించడమే తన లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పు చేసిందని, వాటికి అసలు, వడ్డీలు కట్టాలని తెలిపారు. అప్పులు చెల్లించాలని కొందరు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్నారన్న చంద్రబాబు, తమ ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లోనే అభివృద్ధిని పరుగులు పెట్టించామని చెప్పారు. సంక్షేమాన్ని పరుగులు పెట్టించాలనే సంకల్పం ఉన్నా ఖజానా ఖాళీగా ఉందని అన్నారు.

పథకాల అమలుపై ప్రజల అభిప్రాయం సేకరిస్తున్నాం: గత ప్రభుత్వం రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చేందుకు మట్టి కూడా వేయలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వం రాగానే రోడ్ల మరమ్మతులకు రూ.1600 కోట్లు కేటాయించామని గుర్తు చేశారు.

సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయం సేకరిస్తున్నామని, వినూత్నమైన ఆలోచనలతో ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు. అంతకుముందు కందుకూరు చేరుకున్న సీఎంకు మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వాగతం పలికారు.

## షష్ట షణ్ముఖ ఆలయ యాత్ర పూర్తి చేసుకున్న పవన్ కల్యాణ్



మొదటిపేజీ తరువాయి
ఆలయంలో జరుగుతున్న స్కంద షష్టి కవచం, తిరుప్పుకల్ పారాయణంలో ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ ఆయన తనయుడు అకీరా నందన్, మిత్రుడు టీటీడీ బోర్డు సభ్యుడు ఆనంద్ సాయి ఉన్నారు. అరుల్మిగు సోలైమలై ఆలయ సందర్శన అనంతరం పవన్ కల్యాణ్ తిరుత్తణి ఆలయానికి తరలి వెళ్లారు. ఇక్కడి సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పర్యటనలో పవన్ వెంట తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసలు కూడా ఉన్నారు. షష్ట షణ్ముఖ యాత్రలో పవన్ కల్యాణ్ మొత్తం 6 సుప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు.

## ఒక బీసీ ప్రధానిగా రాణిస్తుంటే అగ్రవర్ణాలు జీర్ణించుకోలేకపోతున్నాయి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కన్వర్టెడ్ బీసీ అంటూ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఒక బీసీ ప్రధానమంత్రి గొప్పగా రాణిస్తుంటే అగ్రవర్ణాల్లోని కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. అత్యున్నత ప్రధాన మంత్రి పదవిని బీసీ చేపడితే ఓర్వలేకపోతున్నారన్నారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో బీసీ సంఘాల ప్రతినిధులతో కృష్ణయ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ కుల గణన తప్పులతడకగా సాగిందని, ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకే నరేంద్ర మోదీ కులాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. ప్రధాన మంత్రిపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. బీసీ సమస్యలను పక్కదారి పట్టించేందుకు రేవంత్ రెడ్డి కొత్త ఎత్తుగడ వేశారన్నారు.మోదీ బీసీ కాదనడానికి ఆధారాలు లేకపోయినప్పటికీ ఆ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు దేశంలోని బీసీలను అవమానించడమే అన్నారు. ఇందుకు ఆయన క్షమాపణలు చెప్పాలని ఆర్.కృష్ణయ్య అన్నారు. దేశంలో బీసీలకు రక్షణ కల్పించడానికి మోదీ చర్యలు చేపట్టారని ఆయన అన్నారు. బీసీ కమిషన్‌కు రాజ్యాంగ బద్ధత కల్పించారని, విస్తృత అధికారాలు ఇచ్చారని అన్నారు.బీసీలపై చిత్తశుద్ధి ఉంటే రీసర్వే చేయాలని డిమాండ్ చేశారు. ఇదివరకు సర్వేలో ప్రభుత్వం ఎన్నో ప్రశ్నలు అడిగిందని, అవన్నీ కాకుండా 3 ప్రశ్నలతో ఇంటింటికి సర్వే చేయాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకుంటే ఊరుకునేది లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## బ్రహ్మాండ వాసు దేవుని బ్రహ్మోత్సవం

### -మందుసాలో వాసుదేవుని 16వ బ్రహ్మోత్సవాలు
### -17 నుండి 23 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహణ
### -ముస్తాబవుతున్న మందస

పలాస:
మందసలో శ్రీనివాస దేవ పెరమాల్ బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి ఈ ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరపడానికి నిర్వాహకులు సలహాలు చేస్తున్నారు వాసు దేవుని 16వ బ్రహ్మోత్సవాలను ఆలయ అభివృద్ధి కమిటీ విజయవంతం చేయడానికి శ్రమిస్తుంది బ్రహ్మోత్సవాలకు మందస ముస్తాబవుతుంది శ్రీ వాసుదేవ పెరుమాళ్ ఎంతో దారాత్మక ఆలయం 14వ శతాబ్దానికి చెందినది ఒడిశా శిల్పాలు ఆలయాన్ని నిర్మించడంతో ఒడిశాలోని ఎంతో ప్రసిద్ధి చెందిన లింగరాజాలయాన్ని వాసుదేవ ఆలయం హోలీ ఉంటుంది ఒక్క అంట సంస్కృతి ఆలయంలో కనిపిస్తుంది కాంచీపురంలోని శ్రీ వరదరాజ స్వామి ఆలయం ప్రాంతంలో స్వామివారి విగ్రహాన్ని శిల్పులు తయారు చేశారు కష్టశిలతో శ్రీ వాసుదేవుని నిజస్వరూపాన్ని చెక్కారు మందస సంస్థానాన్ని రాజులు పరిపాలించే కాలంలో ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది వారి హయాంలో స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగేవి రాచరిక పాలనలో 9 రాజుల పాటు వాసుదేవుని బ్రహ్మోత్సవాలు నిర్వహించేవారు రాజరిక పాలన అంతరించడంతో కాలక్రమేనా బ్రహ్మోత్సవాలు నిలిచిపోయాయి శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో 2010 వా సంవత్సరం ఫిబ్రవరి 5న తేదీన బ్రహ్మోత్సవాలు పున ప్రారంభించారు ఈ ఏడాది కూడా ఫిబ్రవరి 17వ తేదీ నుంచి 23వ తేదీ వరకు మందస శ్రీ వాసుదేవ స్వామి 16వ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి ప్రత్యేకంగా శ్రీ త్రితండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జి ఆర్ స్వామి శ్రీ కెతండి అహోబిల రామానుజ జి ఆర్ స్వామి శ్రీ గీతాన్ని దేవరాజ రామానుజ జి ఆర్ స్వామి పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు కూర్మాచార్యులు వాసుదేవా సేవా సమితి ప్రతినిధులు తెలిపారు

1744వ సంవత్సరంలో వాసుదేవ ఆలయాన్ని మందస సంస్థానానికి విధ్వంసులుగా నరసాపురానికి చెందిన తెలికిచెర్ల కందాడ రామానుజన్ స్వామి విధ్వంసులుగా ఉంటూ ఆలయానికి స్థానధార్యులుగా ఉండేవారు ఇతని వద్ద శ్రీ దండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్ద జీయర్ స్వామి గోపాలచార్య స్వామి శిష్యులుగా ఉండేవారు వాసుదేవుని ఆలయ ప్రాంగణంలో ఉన్న వేద పాఠశాలలో వీరు ఇరువురు చేరి వేద పండిత విద్యను అభ్యసించారు ఈ వేద పాఠశాలలో ఎంతో మంది ప్రముఖులు వేదాంత విద్యను అభ్యసించి వాసుదేవ ఆలయంలో నిత్య పూజలు జరిపేవారు ప్రతి ఆట అంగరంగ వైభవంగా తొమ్మిది రోజులు పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించారు ఈ బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు అప్పటి రాజురిక పాలనలో ఉన్న ఇరుగుపొరుగు రాజ్యాల నుండి ఆశ భక్తి జనం వచ్చేవారని ప్రతీది రాజరిక పాలన అంతరించిన తర్వాత కొన్ని దశాబ్దాల పాటు ఆలయం మూతబడి శిథిలావస్థకు చేరుకుంది శ్రీ త్రితండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్ద జీయర్ స్వామి గోపాలచారి స్వాములు వద్ద త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జి ఆర్ స్వామి శిష్యరికం చేశారు ఆయన వాసుదేవుని ఆలయాన్ని చారిత్రక ప్రాముఖ్యతను గుర్తించి గురువులు స్మారకార్థం చేసేందుకు సంకల్పించారు ఈ ఆలయాన్ని పునప్రతిష్టించేందుకు పూనుకున్నారు 2000 జూలై 7వ తేదీన చిన్న జీయర్ స్వామి సారథ్యంలోని మధుబయ్య వేదాంత ఆచార్య పీఠం దేవాదాయ శాఖ నుంచి వాసుదేవుని ఆలయం పై సర్వహక్కులు తీసుకుంది శిథిలావస్థకు చేరిన ఆలయం 2001 నుంచి ఆలయం పునర్నిర్మాణ పనులు చేపట్టారు నిర్మాణానికి సుమారు రెండు కోట్లు ఇచ్చినారు ఒడిశాకు చెందిన శిల్పకళాకారులను తెప్పించి పూర్వకళాకృతిలో నిర్మాణం జరిపారు 2009 ఫిబ్రవరి 19వ తేదీన సాంప్రదాయ బద్ధంగా వేద పండితులతో అంగరంగ వైభవంగా కులప్రతిష్టించారు రాజరిక పాలన ఉన్న విగ్రహాన్ని యధావిదంగా ఉన్న ప్రతిష్టించారు వాసుదేవుని తిరుపతి కొండపై ఉన్న వెంకటేశ్వర స్వామి విగ్రహం మాదిరిగానే నల్ల రాతితో వాసుదేవుడు నిజస్వరూపం ఉండటం విశేషం గత 15 ఏళ్లుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు ఈ ప్రాంతీయలే కాకుండా ఇతర జిల్లాల నుంచి రాష్ట్రాల నుంచి భక్తులు వస్తూ ఉంటారు.

## 'ఎవరైనా సిఫార్సు చేశారా?'

మరావతి:-
రుషికొండ ప్యాలెస్ నిర్మాణ కాంట్రాక్టరుకు బిల్లుల చెల్లింపుల వ్యవహారంపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టరుకు ఎందుకు బిల్లులు చెల్లింపులు చేశారంటూ? ఆర్థిక శాఖ ఉన్నతాధికారులపై ఆయన మండిపడ్డారు. రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టరుకు బిల్లులు ఎందుకు చెల్లించారో వివరణ ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. రుషికొండ ప్యాలెస్ నిర్మాణ పనుల బిల్లులను చెల్లించలేదని అధికారులు వెల్లడించారు. అదే సంస్థ చేపట్టిన వేరే పనులకు బిల్లుల చెల్లింపు జరిగినట్టు అధికారులు వివరించారు. వేరే బిల్లులైనా సరే ఆ కాంట్రాక్టరుకు ఎందుకు చెల్లింపులు జరపాల్సి వచ్చిందని మంత్రి పయ్యావుల అసంతృప్తి వ్యక్తం చేశారు.

చెల్లింపులు జరిపితే పరిణామాలు : గతంలో ఓసారి చెప్పినా వినకుంటే ఎలా అంటూ మండిపడ్డారు. అసలు ఆ కాంట్రాక్టరుకు జరిపిన చెల్లింపుల వివరాలు ఏయే పనులకు బిల్లులు చెల్లించారో నివేదిక ఇవ్వాలని మంత్రి పయ్యావుల ఆదేశించారు. చెల్లింపుల కోసం ఎవరైనా సిఫార్సు చేశారా? లేక సొంత నిర్ణయమా? అంటూ అధికారులను మంత్రి ప్రశ్నించారు.

ఇకపై ఆ కాంట్రాక్టరు చేపట్టిన ఎలాంటి పనులకైనా సరే బిల్లుల చెల్లింపులు చేపట్టవద్దని స్పష్టం చేశారు. సీఎం లేదా తన దృష్టికి తీసుకురాకుండా బిల్లుల చెల్లింపులు జరిపితే పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందంటూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రపంచ దేశాలతో నేడు భారతదేశం పోటీపడుతుంది

- స్వదేశీ పరిజ్ఞానం, ఆలోచనలతో ముందుకెళుతూ వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తుంది
- సామాజిక, సమరత వేదిక తెలంగాణ ప్రాంత సంయోజక్ అప్పాల ప్రసాద్



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి15(ది క్రైమ్ న్యూస్):** భారతదేశం పై ఎన్నో దేశాలు దాడులు చేసి , మన సంస్కృతిని నాశనం చేసిన నిలదొక్కుకుని, నేడు ప్రపంచ దేశాల తో అన్నింట పోటీ పడుతుందని , స్వదేశీ పరిజ్ఞానం, ఆలోచనలతో ముందుకెళ్తూ వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తుందని సామాజిక , సమరసత వేదిక తెలంగాణ ప్రాంత సంయోజక్ అప్పాల ప్రసాద్ జి అన్నారు. స్వదేశీ మేళా ప్రోగ్రాంలో భాగంగా శనివారం రోజున అంబేద్కర్ స్టేడియంలో ఇంటర్ విద్యార్థులతో నిర్వహించిన సెమినార్ కార్యక్రమానికి అప్పాల ప్రసాద్ జి ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. ముఖ్యంగా జపాన్ దేశంపై అనుబాంబు దాడి జరిగినప్పుడు దేశం పూర్తిగా నాశనం అయిపోయిందని అందరూ అనుకున్న , కొద్ది సంవత్సరాల లోనే ఆ దేశం అన్ని రంగాల్లో అమెరికాతో పోటీ పడే స్థితికి వచ్చిందన్నారు. 250 ఏళ్లు భారతదేశ సంస్కృతిని, సంపదను దోచుకున్నారన్నారని, అయినా అన్నింటినీ తట్టుకొని నిలబడిందని, ఇది భారత దేశగొప్పతనమన్నారు. ప్రజల ఆలోచన విధానాల్లో మార్పు రావాలని, మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించుకుంటూ, కాపాడుకోవాలని, భారతదేశంలో పుట్టినందుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలన్నారు. స్వదేశీ అంటే విదేశానికి వ్యతిరేకం కాదన్నారు. ముఖ్యంగా మన దేశంలో తయారైన వస్తువులను మనమే కొనాలని, మన డబ్బు మన దేశంలోనే ఉండేలా చూసుకోవాలన్నారు. 1947 స్వాతంత్ర అనంతరం వేద దేశంగా ఉన్న భారతదేశం అమెరికా ఇచ్చే గోధుమలు తినే పరిస్థితుల్లో ఉండేదని , నేడు 75 సంవత్సరాల తర్వాత ఆర్థిక అభివృద్ధి సాధించి 102 దేశాలకు అన్నం పెడుతుందన్నారు. 1947 లో ప్రపంచంలో 168 ఆర్థిక ర్యాంకింగ్ తో ఉన్న దేశం నేడు 5 వ స్థానంతో దూసుకుపోతుందన్నారు. దేశం ఇంకా ఆర్థికంగా బలోపేతం కావాలంటే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలన్నారు. ముఖ్యంగా దేశ సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక రంగాలలో స్వాలంబన సాధించేందుకు స్వదేశీ జాగారణ్ మంచ్ స్వచ్ఛందంగా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమన్నారు. మన సంస్కృతి , వారసత్వాన్ని రాబోయే తరాలకు అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేస్తుందన్నారు. ఇవాళ ప్రపంచీకరణ ప్రభావంతో బౌల జాతి సంస్థల తుఫాన్ లో చిక్కుకొని చిన్నచిన్న పని వారు, కులవృత్తులు, వివిధ వృత్తులు , మన పటిష్ట ఆర్థిక కేంద్రాలకు మూల స్తంభాలైన వారసంతల వంటివెన్నో విలవిల్లాడుతూ కొట్టుకుపోతున్న పరిస్థితుల్లో గత మూడు దశాబ్దాలుగా దేశంలోని ఆర్థిక రంగాలన్నింటిలోనూ, మన ఆర్థిక ప్రయోజనాలను రక్షించడానికి, మన ఆర్థిక వ్యవస్థ పై విదేశీ శక్తుల ప్రభావాలకు



వ్యతిరేకంగా స్వదేశీ జాగరణ మంచ్ పోరాడుతుందన్నారు.. ఆ దిశలోనే స్వదేశీ భావజాల వ్యాప్తికి , సదస్సులు , సమావేశాలు, కార్యక్రమాలతో పాటు స్వదేశీ మేళాలు నిర్వహిస్తూ మళ్లీ మనదైన సాంస్కృతిక సామాజిక ఆర్థిక రంగాల పునర్ వైభవం కోసం కృషి చేస్తుందన్నారు. స్వదేశీ మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రతి ఒక్కరు సందర్శించాలని, ఇక్కడి వస్తువులను కొనుగోలు చేసి వారికి ప్రోత్సాహం ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. సభాధ్యక్షులు, స్వదేశీ మేళా కో కన్వీనర్ కళ్లెం వాసు దేవ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం పరం వైభవ స్థితికి చేరుకోవడానికి ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలన్నారు. ముఖ్యంగా దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, జీవితంలో రాణిచ్చే రంగాన్ని ఎన్నుకొని భవిష్యత్తును ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. అవసరానికి మించి సోషల్ మీడియాను వినియోగించ వద్దన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ముక్కహరీష్ బాబు, ముత్యాల జగన్ రెడ్డి , వసంత్ వ్యాలీ స్కూల్ కరస్పాండెంట్ ఇనుకొండ బుచ్చిరెడ్డి, సప్తగిరి హై స్కూల్ చైర్మన్ నగేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌కి పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుంది

- ప్రధాని మోదీ కులం గురించి మాట్లాడే స్థాయి రేవంత్ రెడ్డికిఎక్కడిది..
- బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొంరయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి...
- మీడియా సమావేశంలో బిజెపి రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ వ్యాఖ్యలు..



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి15(ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ సామాజికవర్గం గురించి మాట్లాడే స్థాయి లేదని, రేవంత్ రెడ్డికి మతి తప్పిందని అందుకే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని, అధికారంలో ఉన్నామని విర్రవీగి ఇష్టం వచ్చినట్టు మాట్లాడినోళ్ళు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని బిజెపి రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. కరీంనగర్ లోని శుభ మంగళ కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయిందని, అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో అవాకులు, చావకులు పేలుతున్నాడన్నారు. కాంగ్రెస్ సర్కార్ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని , అందుకే ప్రజల దృష్టిలో మరల్చడానికి రేవంత్ రెడ్డి ఇలాంటి చిల్లర కామెంట్స్ చేస్తున్నారని ఆయన ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డికి కి ప్రధాని మోదీ కులం గురించి మాట్లాడడానికి సిగ్గు అనిపిస్తలేదా? మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ఓ బోగస్ ప్రక్రియ అన్నారు. హిందూ ముస్లిం , బీసీ ముస్లిం అని ప్రపంచంలో ఎక్కడైనా ఉందా? ఈ సర్వే దేశానికి రోల్ మోడలా? రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే లెక్కలు బోగస్ అని తేలడంతోనే మళ్లీ సర్వే కు అవకాశం ఇచ్చారన్నారు. కుల గణనపై కాంగ్రెస్ ప్రభుత్వానిక చిత్తశుద్ధి లేదన్నారు .ఉంటే.. తెలంగాణలో రెండోసారి కులగనన ఎందుకు? ముందు దీనికి సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, బీసీల పట్ల మీరు చేస్తున్న ద్రోహానికి ప్రస్తుతం బీసీలు కూడా కాంగ్రెస్ వైపు లేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలనే కసి ప్రజల్లో ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకోవాలని , లేకపోతే మొన్న కెసిఆర్ నిన్న కేజ్రీవాల్ కు పట్టిన గతే నీకు పడుతుందనీ ఆయన హెచ్చరించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ కు గాడిద గుడ్డు ఇచ్చినా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి రావడంలేదని , రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గు ఉంటే ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుంటే , ప్రజలను



మోసం చేసి పబ్బం గడుపు కోవాలనే కాంగ్రెస్ కు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు , టీచర్స్ తగిన బుద్ధి చెప్పాలన్నారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొంరయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇట్టి సమావేశంలో బిజెపి ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి , మాజీ మేయర్ లు డి శంకర్, సునీల్ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టబద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావునే గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మానం



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి15(ది క్రైమ్ న్యూస్):** నిజామాబాద్ జిల్లా నందిపేట్, డంకేశ్వర్ ,నవీపేట్, మాకులూర్, ఆలూరూ మండల కేంద్రాలా పట్టబద్రులు, టీచర్లతో రాజనగర్ పద్మశాలి సంఘంలో జరిగినటువంటి ట్రస్మా ఆత్మీయ సమ్మేళనంలో ట్రస్మ బలపరిచిన నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు విచ్చేయడం జరిగింది. ఇట్టి ఆత్మీయ సమ్మేళనంలో నందిపేట్, డొంకేశ్వర్ మండలాలకు చెందిన ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు మరియు ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరు కావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ నేటి వరకు ప్రైవేటు పాఠశాలలు మరియు ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది కొరకు నిర్విరామంగా కృషి చేయడం జరిగిందని. నేడు తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఆరు సంవత్సరాల పాటు ప్రైవేటు పాఠశాలల కొరకు విశిష్టమైన సేవలు అందిస్తానని అట్లాగే ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత తనకు వచ్చే 72 నెలల వేతనాన్ని ప్రతి మండల కేంద్రంలో యువత అభ్యున్నతికి రిసోర్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని తెలపడం జరిగింది. ఇట్టి రిసోర్స్ కేంద్రాల్లో మండలానికి చెందినటువంటి నిరుద్యోగ యువత అనేక రంగాల్లో శిక్షణను పొంది భవిష్యత్తును బంగారమయం చేసుకోవడానికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఈ రిసోర్స్ కేంద్రాల్లో ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా సేవలు అందిస్తానని తెలిపారు. గతంలో ట్రస్మ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేస్తున్న కాలంలో కోవిడ్ సమయంలో ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్నటువంటి ప్రతి ఉపాధ్యాయునికి రెండువేల గౌరవ వేతనం, 25 కిలోల బియ్యాన్ని ప్రభుత్వంతో కొట్లాడి ఇప్పించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. ఈ ఎన్నికలు కార్పొరేట్ శక్తులకు సామాన్య కరస్పాండెంట్ కు మధ్య జరుగుతున్న ఎన్నికలని కష్టాలను తెలిసిన



వ్యక్తి కాబట్టి తనకు తోడ్పాటును అందించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని వేడుకోవడం జరిగింది. తనకు ఓటర్ లిస్టులో 47వ నంబరు పైన మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇట్టి కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు రాస నిత్యానందం , జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి గోజూరి అరుణ్, ట్రస్మా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పండ్ల రమేష్ , ఉమ్మడి నందిపేట్ మండల ట్రస్మ అధ్యక్షులు శ్రీ చుక్కబొట్ల దేవన్న, నందిపేట్, డొంకేశ్వర్ మండలాలకు చెందిన ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, 500 మంది ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**బెజ్జంకి (ది క్రైమ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలకేంద్రంలో హిందూ వాహిని జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 19న సిద్దిపేటలో నిర్వహించే బైక్ ర్యాలీ, బహిరంగ సభకు సంబంధించి గోడ ప్రతులు, కరపత్రాలను హిందు వాహిని మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. అనంతరం హిందూ వాహిని విధి ప్రముఖ్ దోనె అశోక్ మాట్లాడుతూ..... ఫిబ్రవరి 19న చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని హిందూ వాహిని సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని ఎల్లమ్మ ఆలయం నుండి శివాజీ చౌక్ వెంకటేశ్వర దేవాలయం వరకు సాయంత్రం4 గంటలకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం సాయంత్రం 6 గంటలకు శివాజీ చౌక్ లో నిర్వహించే బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా శ్రీభువనేశ్వరి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ పూజ కమలానంద భారతి, ప్రధాన వక్త శ్రీ అప్పల ప్రసాద్ హాజరై యావత్ హిందూ సమాజం, చత్రపతి శివాజీ విరోచిత ధైర్య సహసాలపై ప్రసంగిస్తారని కావున మండలంలోని యువత, హిందూ అభిమానులు శివాజీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

# గంజాయి విక్రయించడానికి వచ్చిన వ్యక్తి అరెస్ట్.....!

**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం జంగారెడ్డిపల్లి శివారులో శనివారం అక్రమంగా గంజాయి విక్రయించడానికి వచ్చిన వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు.సిరిసిల్ల రూరల్ సిఐ ఆర్.మొగిలి తెలిపిన వివరాల ప్రకారం.....ఇల్లంతకుంట మండలం గొల్లపల్లికి చెందిన పున్ని వేణు(19) అనే యువకుడు ఆటో నడుపుకుంటూ వచ్చిన డబ్బులతో జల్సాలకు అలవాటుపడి గంజాయి తాగడమే కాక గంజాయి అమ్మితే అధిక డబ్బులు సంపాదించవచ్చనే దురాలోచనతో గుర్తుతెలియని వ్యక్తుల వద్ద గంజాయిని కొని దాన్ని అమ్మడానికి శనివారం జాంగారెడ్డి పల్లె శివారులోకి రాగా పక్కా సమాచారంతో ఇల్లంతాకుంట ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ తన సిబ్బందితో సహ అక్కడికి చేరుకుని అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా అతని వద్ద 60 గ్రాముల గంజాయిని,ఒక చరవాణిని స్వాధీనం చేసుకొని వేణుపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు వెల్లడిస్తూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో గంజాయి పరిక్ష కిట్లు అందుబాటులో ఉన్నాయని డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలోనే గంజాయి పరిక్ష నిర్వహించి బానిసైన వారిని అదుపులోకి తీసుకుంటామని ,గంజాయి వాడుతున్న లేదా విక్రయిస్తున్న వారిని ఎవరైనా గుర్తించితే వెంటనే డయల్100 లేదా టాస్క్‌ఫోర్స్ సి.ఐ ఫోన్ నెంబర్ 87126 56392 కి సమాచారం అందించాలని, అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సిఐ ఆర్.మొగిలి తెలిపారు.

# కరివేపాకు మజ్జిగ

## ఒక గ్లాసు తాగితే ప్రయోజనాలే వేరు..!



ఉత్తమ ఆహారాలలో మజ్జిగ అతి ముఖ్యమైనది. మజ్జిగను భోజనానికి ముందు, భోజనం తర్వాత, పడుకునే సమయంలో ఎప్పుడైనా తీసుకోవచ్చు. ఒక గ్లాసు మజ్జిగ తాగడం వల్ల సహజంగా వేసవి ఎండ నుంచి శరీర ఉష్ణోగ్రతను చల్లబరుస్తుంది. మజ్జిగ జీర్ణక్రియను మెరుగుపరిచే ప్రోబయోటిక్. ఇది గట్‌లోని ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను కూడా సమతుల్యం చేస్తుంది. మజ్జిగను ఇతర మూలికలు, సుగంధ ద్రవ్యాలతో కలిపి తీసుకోవడం వల్ల అదనపు ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాగే, కరివేపాకు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కరివేపాకులో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, విటమిన్లు సి,ఎ,బి,ఇ మొదలైనవి ఉంటాయి. ఇవి మంచి యాంటీ ఆక్సిడెంట్లు, రక్తాన్ని శుద్ధి చేస్తాయి. ఇది ఇన్ఫెక్షన్లతో కూడా పోరాడుతుంది. కరివేపాకు జుట్టు పెరుగుదల, చర్మ సంరక్షణలో సహాయపడుతుంది. కరివేపాకు తినడం వల్ల గుండె పనితీరు కూడా మెరుగుపడుతుంది. అయితే మీరు ఎప్పుడైనా కరివేపాకు మజ్జిగ తాగారా? ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కరివేపాకు మజ్జిగకు కావలసినవి: పెరుగు 1కప్పు, నీరు 2 కప్పులు, కరివేపాకు– 1కట్ట, మిరియాల పొడి – 1/2, ఉప్పు రుచికి తగినంతగా కరివేపాకు మజ్జిగ ఎలా తయారు చేయాలి: ముందుగా పెరుగును నీళ్లలో కలిపి మజ్జిగ చేసుకోవాలి. తర్వాత మిక్సీ జార్‌లో కరివేపాకు, పచ్చిమిర్చి,మిరియాలు, ఉప్పు వేసి పేస్ట్‌లా చేసుకోవాలి.తర్వాత ఈ కరివేపాకు మిశ్రమాన్ని మజ్జిగలో వేసి బాగా కలపాలి.ఇప్పుడు హెల్తీఅండ్ టేస్టీ కరివేపాకు మజ్జిగ రెడీ.

# టెన్షన్‌లో ఉన్నారా.. ఇలా చేస్తే చాలా త్వరగా రిలాక్స్ అవ్వోచ్చు..

కాలంతో పరిగెడుతున్న జీవితాలు మనవి. ఎప్పుడూ ఉరుకులు పరుగుల జీవితాలే. కాస్త టైమ్ దొరికితే రిలాక్స్ అవ్వడానికి చూస్తాం. కానీ టైమే ఉండదు. దీనికి తోడు పని ఒత్తిడి.అందుకే చాలా మంది స్ట్రెస్ ఫీల్ అవ్వడం ఒక్కోసారి ఫ్రెస్టేట్ కూడా అవుతాం. దీంతో మానసిక ప్రశాంతత అనేది లేకుండా పోతుంది. స్ట్రెస్ కారణంగా ఏదో ఒక ఆరోగ్య సమస్య తలెత్తుతున్నాయి. అయితే వీటన్నిటికీ చెక్ పెట్టాలంటే ఇలా చేయండి అంటున్నారు నిపుణులు. ప్రతిరోజు రెగ్యులర్ పనులన్ని పూర్తయిపోయాక.. బాడీ అంతా అలసిపోయిన కానీ నిద్ర రాదు. వర్క్ టెన్షన్, ఒత్తిడి కారణం ఏదైనా రిలాక్స్ అవుదామని అనుకున్నా నిద్ర రాదు. ఇలాంటివి మనం రెగ్యులర్?గా గమనిస్తూ ఉంటాం. ఇలా అనిపించినప్పుడు ఏమీ ఆలోచించకుండా కేవలం నేలపై పడుకోవలని నిపుణులు సూచిస్తున్నారు. యోగ చేసే వారికే కాదు.. చేయని వారికి తెలిసిన ఆసనం శవాసనం. నేల మీద వెల్లకిలా పడుకొని కాళ్లు చేతులను దూరంగా ఉంచడమే శవాసనం. ఈ శవాసనం చేయడం ద్వారా కండరాల మధ్య ఉన్న ఒత్తిడి తొలగిపోతుంది. ఆందోళనలో ఉన్నప్పుడు ఇలా నేలపై పడుకోవడం ద్వారా అసంకల్పిత ప్రతీకార చర్యను శాసించే నాడులు ఉత్తేజం చెంది.. ఒత్తిడి హార్మోన్లను నియంత్రిస్తాయి. దీంతో మనసు కుదటపడుతుంది అని అంటున్నారు నిపుణులు. నిత్యం యోగా, ఆసనాలు, ధ్యాసం లాంటివి చేసే వారికి ఇవన్నీ కొత్తేమీ కాదు. కానీ వీటిని రెగ్యులర్ గా చేయని వారికి కూడా ఈ శవాసనంచాలా చక్కగా ఉపయోగపడుతుంది అనిఅంటున్నారు నిపుణులు.



# పంటల ఉత్పత్తి..

## ఎగుమతులపై కార్యాచరణ కావాలి !

సంపాదకీయం

భారతదేశంలో వాణిజ్యపంటలకు కొదువ లేదు. మనదేశ ప్రజలకు అవసరమైన అన్ని రకాల వాణిజ్య పంటలతో పాటు, ఉప్పులు,పప్పులు పండుతాయి. నూనెగింజలు పండుతాయి. అందులో పసుపు, మిర్చి, పత్తి, ధనియాలు, అల్లం, వెల్లుల్లి, వేరుశనగ, నువ్వులు, వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో పాలు రకరకాల వరిధాన్యం కూడా పండుతుంది. మన నేలలో ఈ పంటలకు అనువుగా ఉన్నాయి. నేలలకు అనువుగా మనకు నదులు, సరస్సులు ఉన్నాయి. క ష్టపడి పండిరచేందుకు అన్నదాతులు సిద్దంగా ఉన్నారు. లేనిదల్లా ప్రోత్సాహం ఒక్కటే. అయినా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా తిందామంటే తిండిదొరకని ఎన్నో కుటుంబాలను చూస్తున్నాం. దేశంలో పండుతున్న పంటను ప్రోత్సహించి, ప్రజలకు తిండిగింజల కొరత లేకుండా చేయడం ఒక ఎత్తు. వాణిజ్యపరంగా ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించి విదేశాలకు ఎగుమతులు చేయడం మరో ఎత్తు. ఇలా ఒక్క వ్యవసాయంతోనే మన దేశ దరిద్రం తీరుతుంది. భూములు, వనరులు, మానవ వనరులు ఉన్నా ఉపయోగించే నైపుణ్యం ప్రభుత్వాలకు ఉండడం లేదు. అందుకే దేశీయంగా పంటలను ప్రోత్స హించడం లేదు. గిట్టుబాటు ధరలు కల్పించడం లేదు. దీనికితోడు అసవర మున్నా లేకున్నా అన్నీ దిగుమతి చేసుకునేం దుకు అలవాటు పడ్డాం. ఈ క్రమంలో దేశీంగా పసుపు, మిర్చి, పత్తి పంటలు విపరీతంగా పండుతున్నా ధరలు లేక రైతులు దిగాలు పడుతున్నారు. ప్రజలేమో ధరలు పెట్టి కొనలేక బాధపడుతున్నారు. ఈ వ్యత్యాసాన్ని గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవు తున్నాయి. పసుపు రెండు వేల సంవత్సరాలుగా ఒక అద్భుత ఔషధంగా, సౌందర్య సాధనంగా, వంటలలో ముఖ్యమైన దినుసుగా, వస్త్రాలపై అద్దకంగా ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా హిందువులు తమ నిత్యజీవితంలో ఏ శుభకా ర్యమైనా పసుపుతోనే ప్రారంభిస్తారు. భారతదేశంలో పసుపు లేని ఇల్లు ఉండదని చెప్పడంలో అతిశయోక్తి లేదు. పసుపుతో పాటు మిర్చి, అల్లం వెల్లుల్లి కూడా వాణిజ్యస్థాయిలో పండిరచే సత్తా మన రైతులకు ఉంది. అలాంటి పసుపుకు బోర్డు కోసం రైతులు ఏళ్లుగా పోరాడాల్సి వచ్చింది. రైతు తలచు కుంటే పంట పండిరచడమే కాదు, పంటకి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించే బోర్డు ఎలా సాధించుకోవాలో కూడా తెలుసు. పసుపు బోర్డు సాధించి చూపించిన నిజామా బాద్ రైతులు దేశవ్యాప్తంగా ఎంతోమంది రైతులకు ఆదర్శంగా నిలిచారు. పసుపు బోర్డు కోసం 2006లో మొదలైన పోరాటం 2 దశాబ్దాలుగా అలుపెరగకుండా సాగింది. ఇకపోతే పంజాబ్, హర్యానా రైతులు కూడా పంటల గిట్టుబాటు ధరల కోసం ఏళ్లుగా పోరాడుతున్నారు. వారి వెనక రాజకీయ కోణాలు ఉన్నాయన్న విషయాన్ని పక్కన పెట్టి వారితో చర్చించి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ది ప్రకటించడం లేదు. ఇకపోతే తెలంగాణలో పసుసు బోర్డు ఏర్పాటయ్యింది కనుక ఇక వారి కష్టాలు గట్టెక్కాల్సిన అవసరం ఉంది. పసుపు బోర్డును నిజామాబాద్‌లో ఏర్పాటు చేసుకోవడం ఓ రకంగా రైతుల విజయానికి నాంది అనుకో వాలి. పసుపు బోర్డు సాధనలో వారు చూపిన తెగువ ఎనలేనిది. 2019 లోకసభ ఎన్నికల్లో 178 మంది పసుపు రైతులు నిజామాబాద్ ఎంపీ గా పోటీచేయడానికి నామి నేషన్ వేయడం. వీరికోసం ఏకంగా ఒక్కో బూత్‌లో 12 ఈవీఎం మిషన్లు వాడాల్సి రావండ వంటివన్నీ జాతీయస్థాయిలో సమస్యను చాటాయి. వీరు దాదాపు లక్ష ఓట్లు పొందడం ఆ ప్రాంతంలో పసుపు బోర్డు డిమాండ్ ఎంత బలంగా ఉందో అనడానికి నిదర్శనంగా నిలిచింది. అంతే కాకుండా వారణాశిలో 30 మంది పసుపు రైతులు నామినేషన్ వేసి మోదీపై పోటీకి దిగారు. 2014 లోక్ సభ ఎన్నికల్లో కూడా దాదాపు 27 మంది రైతులు పోటీచేశారు. పొలాల్లో పంటలు పండిరచడమే కాదు, రాజకీయ చతురత కూడా ప్రదర్శించగలమని రైతన్నలు నిరూపించారు. అయితే రైతులు పోరా టాలుచేస్తే తప్ప సమస్యలు గుర్తించకుండా ప్రభుత్వాలు కల్లబొల్లి కబుర్లు చెబుతు న్నాయి. ఇదే తరహాలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ కూడా ఉంది. నిజానికి రైతుల ఆకాంక్షల మేరకు బోర్డులు ఏర్పాటు చేయడో లేదా...పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా ప్రోత్సహించడం, ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయడం ప్రభుత్వాల విధి. ఒక బోర్డుల ఏర్పటును పరిశీలిస్తే...కాఫీ ఉత్పత్తులు పెంచ డానికి 1942లో బెంగళూరు కేంద్రంగా కాఫీ బోర్డును స్థాపించారు. రబ్బరులో శాస్త్రీయ, సాంకేతిక, ఆర్థిక పరిశోధనలు, మార్కెటింగ్‌ను ప్రోత్సహించడానికి 1947లో కేరళలోని కొట్టాయంలో రబ్బర్ బోర్డును స్థాపించారు.టీ ఉత్పత్తి, ఎగుమ తులు పెంచడానికి 1954లో కోల్‌కత్తాలో టీ బోర్డును స్థాపించారు. టొబాకో ఎగుమ తులు పెంచడానికి1976 లో ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరులో టొబాకో బోర్డు స్థాపించారు. కొబ్బరి ఉత్పాదకత పెరుగుదల, ఉత్పత్తుల వైవిధ్యీకరణపై దృష్టి సారించి దేశంలో కొబ్బరి ఉత్పత్తి, వినియోగం కోసం సమగ్ర అభివృద్ధి కోసం కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డును 1981లో కేరళలోని కొచ్చిన్ లో స్థాపించారు. ఇలా పంటల దిగుబడిని పెంచి, రైతులకు లాభాలు చేకూర్చడంతో పాటు, ఎగుమతుల ద్వారా ఆదాయం పెంచడం లక్ష్యంగా ఆయా బోర్డులను పెంచారు. అలాగే ఆయ పంటల ఉత్పత్తులపైనా ఇప్పుడు దృష్టి సారించాల్సి ఉంది. రైతులకు లాభం చేకూర్చేలా ఎగుమతులకు అనుకూల పరిస్థితులు సృష్టించడం, పంట నాణ్యతను మెరుగుపర్చడం, కొత్త వంగడాల అభివృద్ధి కోసం పరిశోధనలు నిర్వహించి సలహాలు అందించడం, పంట విస్తీర్ణాన్ని పెంచడం, అధిక దిగుబడుల కోసం కృషి చేయడం అవసరం. పసుపు సాగు, ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌ను ప్రోత్సహించడం,పసుపు రైతుల ఆదాయాన్ని పెంచడంతోపాటు పసుపు ఔషధ ప్రయోజనాలపై అవగాహన పెంచడం కోసం తాజాగా పసుపు బోర్డు ఏర్పాటు అయ్యింది. ఈ బోర్డు ద్వారా రైతులకు పసుపు తవ్వకం, ఆరబెట్టడం, ఉడకబెట్టడం, డ్రై చేయడం, పాలిష్ చేయడా నికి అవసరమైన యంత్రాలను రాయితీపై అందించడం జరుగుతుంది. పసుపు పంట విత్తిన తరువాత అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడం, నాణ్యత, దిగుబడి పెంచేలా రైతులకు సహకారం అందిస్తుంది. ఇక పసుపు పంట మార్కెటింవిగ్ కోసం అంతర్జాతీయ కంపెనీలను తీసుకువచ్చే బాధ్యత సైతం బోర్డు తీసుకుంటుంది. పసుపు పండిస్తున్న 20 రాష్ట్రాల రైతులకు ప్రత్యేక లాభం చేకూర నున్నది. అయితే పంట ఏదైనా దేశీయంగా చవకగా లభించి, ఎగుమతుల ద్వారా రైతులకు ఆర్జన చేసి పెట్టేలా పంటల విధానాన్ని ప్రభుత్వాలు అనుసరించాలి. అప్పుడే గ్రామీణ ఆర్ఖిక వ్యవస్త బలోపేతం కావడంతో పాటు, దేశ ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడగలదు.

## జయలలిత ఆస్తుల విలువ 4వేల కోట్లకు పైనే

వాటి విలువను 913.14 కోట్లుగా అధికారులు మదింపు వేయగా.. అది నేడు కనీసం రూ.4,000 కోట్లుగా ఉండొచ్చని అనధికారికంగా తెలుస్తోంది. అయితే ఇంతకుమించి ఉంటుందని అంటున్నారు. ఇక పోయెస్ గార్డెన్ గురించి వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఆదా యానికి మించిన ఆస్తుల కేసుకు సంబంధించి తమిళనాడు దివంగత సీఎం జయలలితకు చెందిన ఆస్తులు, పత్రాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి బెంగళూరులోని కోర్టు అధికారులు అప్పగిం చారు. బెంగళూరు పరప్పన అగ్రహార కారాగారంలో ఇప్పటి వరకు జయలలిత ఆస్తులు, పత్రాలను భద్రపరిచారు. 10,000 చీరలు, 750 జతల పాదరక్షలు, 27 కిలోల బంగారం, వజ్రాభరణాలు, రత్నాలు, 601 కిలోల వెండి వస్తువులు, 1,672 ఎకరాల వ్యవసాయ భూముల పత్రాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులు, 8,376 పుస్తకాలు తదితరాలను తీసుకు వెళ్లేందుకు భారీ భద్రతతో అధికారులు ఆరు ట్రంకు పెట్టెలు తీసుకువచ్చారు. న్యాయమూర్తి హెచ్‌ఎన్ మోహన్ సమక్షంలో వాటిని అధికారులకు అప్పగించారు. జయలలిత అక్రమార్జనకు సంబంధించిన కేసు 2004లో తమిళనాడు నుంచి కర్ణాటకకు బదిలీ అయిన పుడు అక్కడ జప్తు చేసిన ఆస్తులు, పత్రాలను ఇక్కడికి తీసుకువచ్చి భద్రపరిచారు. మరోవైపు తాము జయలలితకు వారసులమని, ఆ ఆస్తులను తమకే అప్పగించాలని జె.దీపక్, జె.దీప అనే వ్యక్తులు వేసుకున్న అర్జీని కర్ణాటక హైకోర్టు ఇదివరకే కొట్టివేసింది. దాన్ని సవాల్ చేస్తూ వారు సర్వోన్నత న్యాయస్థానంలో వేసిన పిటిషన్‌నూ అక్కడి ధర్మాసనం తోసిపుచ్చింది.

# పసుపు ఎగుమతుల ద్వారా విదేశీ మారకం

## - ప్రపంచ పసుపు ఉత్పత్తిలో 70శాతం భారత్‌దే - మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తే దూసుకెళ్లడం ఖాయం

**నిజామాబాద్,**

నిజామబాద్ కేంద్రంగా పసుపు బోర్డుల ఏర్పాటైనందున ఇక పసుపును అంతర్జాతీయంగా ఉత్పత్తి చేసి, ఎగుమతులు చేసేలా ప్రోత్సహించాల్సి ఉంది. ఇందుకు బోర్డు కార్యాచరణ కు దిగాలి. పసుపు బోర్డుకి సంబంధించిన ఈ విజయగాథ నిజామాబాద్ రైతుల పోరాట పటిమను, కృషిని, పట్టుదలని ప్రతిబింబిస్తోంది. దేశవ్యాప్తంగా ఇతర రైతులకు కూడా ఇది ఒక ఆదర్శంగా నిలిచింది. నిజామాబాద్‌తో పాటు జగిత్యాల, ఆదిలాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా పసుపు విరివిగా పండుతుంది. ఎపిలోని కొన్ని ప్రాంతాల్లో కూడా పసుపు పండుతుంది. మన పసుపు ఎక్కువగా బంగ్లాదేశ్, యూఏఈ, అమెరికా, మలేషి యాకి ఎగుమతి అవుతున్నది. కాగా, వ్యవసాయ విభాగానికి అందించే సబ్సిడీలు నేరుగా రైతులకు చేరాల్సిన అవసరం ఉంది. రైతులు, వ్యవసాయ పరిశ్రమల మధ్య లాభాలను సమానంగా పంచుకోవాలి. రైతులు వ్యవసాయానికి ఖర్చుచేసే ప్రతి రూపాయి దేశ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తుంది. గత సంవత్సరం, 2023-24, భారతదేశంలో 3.05 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 10.74 లక్షల టన్నుల ఉత్పత్తితో పసుపు సాగు చేయబడిరది. ప్రపంచ పసుపు ఉత్పత్తిలో 70శాతంనకు పైగా భారతదేశం పండిస్తోంది. మన దేశంలో 30 రకాల పసుపు ఉత్పత్తి అవుతోంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారు, వినియోగదారు, ఎగుమతిదారు. ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం 62శాతం కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది. 2023-24లో, 226.5 మిలియన్ డాలర్ల విలువైన 1.62 లక్షల టన్నుల పసుపు ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. భారతదేశం నుంచి పసుపు ఎగుమతులు 2030 నాటికి బిలియన్ డాలర్లకు పెరుగుతాయని అంచనా. ఇకపోతే పసుపుబోర్డుకు ముందు స్పెసెస్ బోర్డు అన్నారు. నిజానికి దీనిని 1987 కేరళలోని కొచ్చిన్ లో 52 సుగంధ ద్రవ్యాలు, మసాలా ఉత్పత్తుల ఎగుమతిని ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి స్థాపించారు.



పసుపు కూడా స్పెసెస్ బోర్డు పర్యవేక్షణలో ఉండేది. కానీ అంత ప్రాధాన్యం ఉండేది కాదు. కాబట్టి ప్రత్యేక బోర్డు సాధనకు 2019 లోక్ సభ ఎన్నికల్లో బాండ్ పేపర్ రాసి ఇచ్చిన బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను గెలిపించి, పసుపు రైతుల గళం ఢిల్లీలో వినిపించాలనుకున్నారు. 2020లో కేంద్రం నిజామా బాద్‌లో స్పెసెస్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం, ఎక్సటెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ఈ సెంటర్ 'ట్రేడ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఫర్ ఎక్స్‌పోర్ట్ స్కీమ్'ని అమలుపరుస్తూ పసుపు సాగుకు మౌలిక వసతులు కల్పిస్తూ ఎగుమతులకు పెంపొందించడానికి దోహద పడిరది. కానీ, పసుపు రైతులు ప్రత్యేక బోర్డు కావాలని పట్టుబ ట్టారు. రైతుల అలుపెరగని పోరాటాన్ని గుర్తించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలమూరు ప్రజాగర్జన సభలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఆ తర్వాత సంక్రాంతి పండుగ సందర్భంగా నిజామాబాద్ కేంద్రంగా పసుపు బోర్డు ప్రారంభోత్సవం చేశారు. ఇది ఓ విజయమైతే...రైతులు పంటలను పండిరచి, ఆదాయం పొందితే అంతకుమించిన విజయం ఉండదు.

# మిర్చి పంటకు దక్కని కనీస మద్దతు ధర

## మార్కెట్‌ను పంట ముంచెత్తినా కానరాని కొనుగోళ్లు - పెట్టుబడుల రాక అన్నదాతల ఆందోళన

**గుంటూరు,** (

గుంటూరు సహా ఖమ్మం, వరంగల్ జిల్లాలు మిర్చిపంటకు పెట్టింది పేరు. ఇక్కడ అతర్జాతీయ నాణ్యతలకు అనుగుణంగా మిర్చి పండుతోంది. అయితే ఏటా రైతులు మిర్చి బస్తాలను వేసుకుని మార్కెట్ యార్డుల్లో పస్తులు ఉంటున్నా ధరలు దక్కడం లేదు. ఈ క్రమంలో మిర్చిబోర్డు కూడా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలించాలి. ఇప్పటికే పంటలు రాక మొదలయ్యింది. వరంగల్ ఎనుమాముల, ఖమ్మంయార్డులతో పాటు, గుంటూరు మిర్చియార్డుల్లో నిల్వలు గుట్టలుగా కనిపిస్తున్నాయి. గిట్టుబాటు ధర రాక, ఇళ్లల్లో నిల్వ చేసుకునేందుకు అవకాశం లేక ఈ ఏడాది మిర్చి రైతులు అల్లా డుతున్నారు. ఎకరాకు లక్షన్నర రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి అవుతోంది. 15 క్వింటాలు కూడా దిగుబడి రావడం లేదు. గిట్టుబాటు ధర లభించకపో వడం లేదు. దీంతో, తీవ్రంగా నష్టపోతున్నారు. గతేడాది ఫిబ్రవ రిలో క్వింటాలుకు రూ.18 వేల నుంచి రూ.20 వేల వరకు ధర పలికింది. ప్రస్తుత ఏడాది రూ.9 వేలకు నుంచి రూ.13 వేల మించి ధర లభించడం లేదు. గత వారం రోజుల్లో క్వింటాలుకు రూ.3 వేలు తగ్గింది. అయినా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. వాణిజ్య పంటల్లో పొగాకు, తేయాకు, పసుపు తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తోంది. మిర్చికి మాత్రం ప్రకటించడం లేదు. దీంతో, వ్యాపారుల దాయా దక్షిణ్యాలపై రైతులు ఆధారపడాల్సి వస్తోంది. 2018 నుంచి

2023 వరకు ధరలు మెరుగ్గా ఉన్నాయి. గత ఐదేళ్లలో సగటు ధర రూ.18 వేలకు తగ్గలేదు. గరిష్టంగా రూ.27 వేల వరకూ పలికింది. గతేడాది నుంచి ధరల తగ్గుదల ప్రారంభమైంది. మిర్చి ధరలో ఎంత భారీ వ్యత్యాసం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం అధ్యయనం చేయాలి. సీజన్ మొదట్లోనే ధర తగ్గితే చివరికి ఎంత పతనం అవుతుందోనని ఆందోళనగా ఉంది. నష్టాలను భరించ లేము. గిట్టుబాటు ధర కల్పించాలి.గతే డాది కనీస ధర రూ.12 వేల గరిష్ట ధర రూ.20 వేల వరకు వచ్చింది. ప్రస్తుత ఏడాది కనీస ధర రూ.9 వేలు, గరిష్ట ధర రూ.13 వేలు మాత్రమే వస్తోంది. తేమ శాతం, తాలు సాకులు చూపి ధరను రూ.7 వేలకు కూడా తగ్గించేస్తు



న్నారని రైతులు వాపోతున్నారు. ఎగుమతులు లేవని చెబుతున్న వ్యాపారులు రోజుకు లక్ష టిక్కిలు వచ్చినా కొనేస్తున్నారని, తాము పండిరచిన సరుకు అంతా ఎటుపోతుందోనని ప్రశ్నిస్తు న్నారు. బహిరంగ మార్కెట్లో రిటైల్ ధర కిలో రూ.200 నుంచి రూ.220 వరకు పలుకుతుండడాన్ని వారు గుర్తు చేస్తున్నారు. వారం రోజులుగా యార్డుకు సగటున రోజు 90 వేల నుంచి లక్ష టిక్కిల వరకు సరుకు వస్తోంది. ధరల తగ్గుదలపై రైతులు జిల్లాలోని ప్రజాప్రతినిధులపై రైతులు ఒత్తిడి తేగా, స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం తమ ఆర్థిక పరిస్థితి బాగా లేదని రైతులను ఆదు కోవాలని సిఎం చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల టిడిపి ఎంపిలు, ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకులు లావు శ్రీకృష్ణదేవ రాయలు ఢల్లీలోని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలని కేంద్రం ప్రతిపా దించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని, మొత్తం కేంద్రమే భరించాలని ఎంపిలు కోరారు. ఈ అంశంపై ఇంతవరకూ కేంద్రం నుంచి స్పందన లేదు. తక్షణం క్వింటాలుకు రూ.12 వేలు తగ్గకుండా మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం కింద సాయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. కేంద్రం ఇంతవ రకు సానుకూలంగా స్పందించకపోవడంతో రైతులు దిక్కుతో చని స్థితిలో ఉన్నారు. కనీస మద్ధతు ధర క్వింటాలుకు రూ.15 వేలు ప్రకటించాలని వారు కోరుతున్నారు.

# కేజ్రీవాల్‌కు 'శీష్‌మహల్' ఉచ్చు

**న్యూఢిల్లీ, (నినాదం):**

ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజీవ్రాల్‌ను కష్టాలు వెంటాడు తున్నాయి. ఇప్పటికే ఢిల్లీలో అధికారం కోల్పోయి.. నిరాశలో ఉన్న కేజీవ్రాల్‌కు కేంద్రం షాకిచ్చింది. 'శీష్ మహల్' అక్రమాలపై దర్యాప్తునకు కేంద్రం ఆదేశించింది. బంగ్లా పునరుద్ధరణ పనుల్లో అక్రమాలు జరిగాయాంటూ బీజేపీ ఎమ్మెల్యే విజేంద్ర గుప్తా లెఫ్టినెంట్ గవర్నర్ వీకే. సక్సేనాకు ఫిర్యాదు చేశారు. ఎల్జీ ఆదేశాలతో ఫిబ్రవరి 13న కేంద్ర ప్రజా పనుల శాఖ నివేదిక సమర్పించింది. తాజాగా పునరుద్ధరణలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేయాలంటూ కేంద్రం ఆదేశించింది. ప్రభుత్వ ఖజానాను విలా సవంతమైన వస్తువులకు ఖర్చు చేశారని బీజేపీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ దర్యాప్తుకు ఆదేశించింది. దాదాపు 8 ఎకరాల విస్తీర్ణంలో 6 ప్లాగ్‌స్టాఫ్ బంగ్లాను పునరుద్ధరణకు ఆప్ ప్రభుత్వం భవన నిబంధనలను ఉల్లంఘించిందనే ఆరోపణలపై విచారించి సమగ్ర నివేదిక తయారుచేయాలని కేంద్రం సీపీడబ్ల్యూడీని ఆదేశించింది. అధికా రిక నివాసానికి పొరుగునున్న నాలుగు ప్రభుత్వ ఆస్తులను చట్టవిరుద్ధంగా విలీనం చేసి విలాస వంతమైన శీష్‌మహల్ ను విస్తరించారని ఢిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా ఆరోపిం చారు. ఆ ఆస్తుల విలీనాన్ని రద్దు చేయాలని కోరుతూ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు లేఖ రాశారు. దేశ రాజధానిలో భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాక నూతన ముఖ్యమంత్రి శీష్‌మహల్‌లో ఉండబోరని పేర్కొన్నారు. ఢిల్లీలోని 6 ప్లాగ్ స్టాఫ్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ బంగ్లాను అరవింద్ కేజీవ్రాల్ సీఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. ఈ బంగ్లాను 'శీష్ మహల్ గా భాజపా అభివర్ణిస్తోంది. ప్రజా



ధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7-స్టార్ రిసార్ట్‌గా మార్చుకున్నారని విమర్శించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ఆప్ మోసాలకు ఆ మహల్ ఓ ఉదాహరణ అంటూ భాజపా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని, కానీ.. తానేమీ అద్దాల మేడ కట్టుకోలేదని ప్రధాని మోదీ దుయ్యబట్టిన సంగతి తెలిసిందే. ఆప్ ప్రభుత్వంపై వచ్చిన ఈ అవినీతి ఆరోప ణలు అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని దెబ్బతీ శాయి. భాజపాకు విజయాన్ని కట్టబెట్టాయి. అందుకే విమర్శలకు తావులేకుండా ఆ బంగ్లాకు దూరంగా ఉండాలని భాజపా యోచి స్తున్నట్లు సమాచారం. ఈ బంగ్లాలో 2015 నుంచి 2024 వరకు కేజ్రీవాల్ నివాసం ఉన్నారు. ఆ సమయంలో బంగ్లా పునర్ నిర్మాణ పనుల్లో ప్రభుత్వ ఖజానాను వృధా చేశారని బీజేపీ ఆరోపించింది. మొత్తానికి ఆప్ అధికా రాన్ని కూడా కోల్పోయింది. ఇక 27 ఏళ్ల తర్వాత బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకుంది. ఈ నేపథ్యంలో ఆప్ హయాంలో జరిగిన అవక తవకలపై కేంద్రం దృష్టి సారించింది. ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. బీజేపీ 48, ఆప్ 22 స్థానాలు గెలుచుకుంది. ఇక ముఖ్యమంత్రి పేరును ఇంకా ప్రకటించలేదు. ఇందుకోసం అధిష్టానం తీవ్ర కసరత్తు చేస్తోంది. మహిళలకు ఛాన్స్ ఉండొచ్చని ఊహా గానాలు వినిపిస్తున్నాయి. ఇంకోవైపు కేజీవ్రాల్‌ను ఓడిరచిన పర్వేష్ వర్మకు ముఖ్య మంత్రిగా అవకాశం ఉండే ఛాన్సుందని వార్తలు వినిపిస్తున్నాయి.

# జీరో గ్రావిటీ నుంచి గ్రావిటీకి సునీత విలియమ్స్

**న్యూయర్క్:**

ఎనిమిది నెలల ఎదురుచూపుల తర్వాత.. మార్చి 19న వారు భూమి మీదకు బయల్దేరనున్నారు. జీరో గ్రావిటీ నుంచి గురుత్వాకర్షణ కలిగిన భూ వాతావరణంలోకి రానున్న వారికి సమస్యలు తప్పవని అంటున్నారు. వారి దేహం మొత్తం చిక్కి శల్యమైనట్లుగా మారింది. వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు చేయాల్సి ఉంటుంది. ఇదేగాకుండా అంతరిక్షంలో ఎక్కువ కాలం ఉండటం కూడా వారి ఆరోగ్య పరిస్థితిపై ప్రభావం చూపుతుంది. ఒక వ్యోమగామి అంతరిక్షంలోకి ప్రవేశించిన వెంటనే శరీరం స్పేస్ ఎనీమియాకు గురవడం మొదలవు తుందని నాసా నివేదిక చెబుతోంది. ఎర్రరక్తకణా లను నాశనం చేయడం ద్వారా మైక్రోగ్రావిటీ పరిస్థితుల్లో శరీరం ఆక్సిజన్ అవసరాలను తగ్గించు కుంటుంది. శరీరంలో సమతుల్యతను కాపాడే క్రమంలో వాటి సంఖ్య తగ్గిపోతూ ఉంటుంది. దాంతో అలసట, నిస్సత్తువ, శారీరక, మానసిక పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపిం చొచ్చు. అలాగే గుండె పనితీరు దెబ్బతినే అవకాశమూ ఉంది. ఎముకల సాంద్రత తగ్గిపోతుంది. అందుకే వారు తిరిగి వచ్చాక పెన్సిల్ లేపినా వర్కౌట్ చేసినట్టే ఉంటుంది. ఈవిషయాన్ని విల్మోర్ మీడియాకు వెల్లడిరచారు. 'గ్రావిటీలో చాలా ఇబ్బందిగా అనిపిస్తుంది. భూమిపై పరిస్థితులకు సర్దు కుపోయే క్రమంలో అసౌకర్యంగా ఉంటుంది. శరీరమంతా భారమైన భావన కలుగుతుంది. పెన్సిల్ ఎత్తినా వర్కౌట్‌తో సమానమవుతుందని విల్మోర్ వెల్లడిరచారు. స్పేస్‌లో తెలియాడుతూ ఉండే వ్యోమ గాములు.. భూమి మీదకు వచ్చిన 24 గంటల్లో ఆ ప్రత్యేక అనుభూతికి దూరమవుతూ ఉంటారు. బోయింగ్ క్రూ ఫ్లైట్ టెస్ట్‌లో భాగంగా నాసా గత జూన్‌లో ఈ ప్రయోగాత్మక పరీక్ష చేపట్టింది. అయితే వారంలోగా వ్యోమగాములు భూమి పైకి తిరిగి రావాల్సిఉంది. కానీ, ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ యాత్రలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వాహక నౌక థ్రస్టర్లలో లోపాలు తలెత్త టంతో పాటు హీలియం లీకేజీ సమస్యగా పరిణమించింది. దీంతో అందులో ప్రయాణించడం సురక్షితం కాదని నాసా తేల్చింది. దాంతో ఎనిమిది నెలలుగా వారు అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపో యారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ వ్యోమనౌకలో వారు తిరిగి భూమి మీదకు బయల్దేరనున్నారు. వారు చేరుకున్న తరవాత పరిస్థితులు అధ్యయనం చేస్తారు.



# బీటెక్ పట్టభద్రులకు "బీఎఫ్ఎస్ఐ - స్కిల్లింగ్" కోర్సు

- జీసీసీలలో తెలంగాణ యువతకు ఉద్యోగాలు దక్కేలా చొరవ...
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 15:** గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)లో తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు దక్కేలా ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. అనుకూలమైన వాతావరణం ఉండటంతో హైదరాబాద్ జీసీసీలకు హబ్ గా మారుతోందన్నారు. ప్రస్తుతం నగరంలో 355 జీసీసీలుండగా, 3 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. ప్రముఖ దిగ్గజ కంపెనీలు కొత్తగా తమ జీసీసీలను ఇక్కడ ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్(బీఎఫ్ఎస్ఐ) రంగంలో ఏర్పాటవుతున్న జీసీసీల సంఖ్య పెరుగుతుందన్నారు. బీఎఫ్ఎస్ఐ కన్సార్షియం, ఎక్విప్ సహకారంతో స్కిల్ యూనివర్సిటీ ద్వారా బీఎఫ్ఎస్ఐ జీసీసీలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులుగా తెలంగాణ యువతను తీర్చి దిద్దాలని సంకల్పించామన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా బీఎఫ్ఎస్ఐ - స్కిల్లింగ్ పేరిట ప్రత్యేక ప్రోగ్రాం ను ప్రారంభించినట్లుగా చెప్పారు. బీటెక్ పట్టభద్రులకు నాలుగు నెలల పాటు బ్యాంకింగ్ ఆపరేషన్స్, ఫైనాన్షియల్ మార్కెట్స్, ఇన్సూరెన్స్, ఇన్వెస్ట్ మెంట్ బ్యాంకింగ్, సాఫ్ట్ వేర్, ప్రోగ్రామింగ్, అప్లికేషన్ అండ్ డేటాబేస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, సాఫ్ట్ స్కిల్స్ తదితర అంశాలపై తర్ఫీదునిస్తామన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు ప్లేస్ మెంట్స్ పొందేలా సహకరిస్తామన్నారు. ఈ కోర్సు కోసం ప్రత్యేకంగా ఎలాంటి ఛార్జీలు వసూలు చేయమని, కేవలం సర్టిఫికేట్, ఇతర అడ్మినిస్ట్రేటివ్ అవసరాలకు ఒక్కసారి రూ.5వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ కోర్సులో శిక్షణ పొందేందుకు అర్హులైన అభ్యర్థులను ప్రత్యేక పరీక్షను నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు. ఈ దఫా కోర్సుకు 1320 మంది బీటెక్ పట్టభద్రులు రిజిస్టర్ చేసుకున్నారన్నారు. వీరందరికి ఆదివారం గచ్చిబౌలీలోని ఇంజినీరింగ్ స్టాఫ్ ఆఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(ఈఎస్ఐసీ) ప్రాంగణంలో పరీక్షను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త కోర్సులను ప్రవేశపెడు



తున్నామన్నారు. ఉద్యోగాలు కోసం ప్రయత్నిస్తున్న పట్టభద్రులు స్కిల్స్ యూనివర్సిటీ వెబ్ సైట్‌ను తరచూ సందర్శించాలని కోరారు.

# రామగుండం సిపి స్థల పరిశీలన



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** పోలీస్ సిబ్బంది వెల్ఫేర్‌లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం వెళ్లే రహదారి ప్రాంతంలో క్యాంటీన్, వెల్ఫేర్ షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పోలీసు అధికారులతో కలిసి శనివారం స్థల పరిశీలన చేశారు. సిపి వెంట అడిషనల్ డిసిపి సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఆర్ఐ సంపత్ తదితరులున్నారు.

# బదిలీపై వెళుతున్న డాక్టర్‌కు వీడ్కోలు సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** బదిలీపై వెళుతున్న అల్లూరు గ్రామ ప్రాథమిక వైద్య కేంద్రం డాక్టర్ నీలిమ ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘన సన్మానంతో వీడ్కోలు తెలిపారు. ఉదయం గ్రామంలోని ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, రెండు సంవత్సరాల పాటు ఇక్కడ విధులు నిర్వహిస్తూ స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందించి, బదిలీపై గోదావరిఖని వెళుతున్న డాక్టర్ నీలిమ కు శాలువాలతో సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ కార్య క్రమంలో కార్పొరేటర్ బి. శంకర్ నాయక్, నాయకులు జె. దామోదర్ రావు, మారెల్లి చిన్న రాజిరెడ్డి, దేవనపల్లి చక్రపాణీ, ఇరికి రాజేశ్వరి, మహేష్, వెంకట్రారాజం, ఎస్. కుమార్, శ్రీనివాస్, సిబంది తదితరులు పాల్గొనారు.

# కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు మొక్కలు నాటాలి

- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం ఫిబ్రవరి 17 సందర్భంగా శనివారం ముందస్తుగా పెద్దపల్లి బి.ఆర్.ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో మొక్కలు నాటి ముందస్తు జన్మదిన వేడుకలను పెద్దపల్లి నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నాయకులు, అనాటి ఉద్యమ నేత, తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రియతమ నాయకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి ముందస్తు జన్మదిన వేడుకలను జిల్లా పార్టీ కార్యాలయంలో మొక్కలు నాటి నిర్వహించుకోవడం జరుగుతుందని, అదేవిధంగా 17 తారీఖున కెసిఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గ బి.ఆర్.ఎస్ శ్రేణులందరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ గారి జన్మదినాన్ని గ్రీన్ ఇండియా చాలెంజ్ నిర్వహిస్తున్న వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కేసీఆర్ గారికి ముందస్తుగా జన్మదిన శు



భాకాంక్షలు తెలుపుతూ,ఆ భగవంతుడు వారికి ఆరోగ్యాన్ని, ఆనందాన్ని, సంతోషాన్ని ఇవ్వాలని కోరుకుంటూ, తిరిగి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి చేపట్టి రాష్ట్ర ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, సుల్తానాబాద్ మాజీ ఎంపీపీ బాలాజీ రావు, పెద్దపల్లి బి.ఆర్.ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, పట్టణ 7వ వార్డు ఇన్చార్జి వెన్నం రవీందర్, బి ఆర్ ఎస్ నాయకులు వాయిదా శ్రీనివాస్, పల్లె మధు, బొంకూరి నిఖిల్, బొంకూరి అఖిల్, రేండ్ల నాగరాజు, కుక్క మనోజ్, కొమ్మరాజుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను తనిఖీ చేసిన జె సి



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** రామగుండం కార్పొరేషన్ పరిధి లోని 18 వ డివిజన్ లోని అభివృద్ధి పనులను శనివారం పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్, రామగుండం కార్పొరేషన్ ఇంచార్జీ కమిషనర్ అరుణ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. డివిజన్ పరిధి లోని చేపట్టిన అభివృద్ధి పనులు మార్కెట్, శ్మశాన వాటిక, హనుమాన్ టెంపుల్ వెనుక రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఇక జాయింట్ కలెక్టర్ వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు జి. రాజేష్, ఉన్నారు.

# న్యాయవాదుల మద్దతు కోరిన ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ



**ధర్మపురి, ఫిబ్రవరి 15, (ది క్రైమ్ న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ని ధర్మపురి బార్ అసోసియేషన్ కు విచ్చేసిన సందర్భంగా న్యాయవాదులు వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాదులతో సమావేశం మై పలు అంశాలపై ఆయన చర్చించి న్యాయవాదుల మద్దతును కోరారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులను ఉద్దేశించి వారి యొక్క అభ్యున్నతికి కృషి చేస్తానని పట్టబద్రుల అభ్యున్నతికి చాలా సంవత్సరాలుగా కృషి చేసిన విషయాన్ని ఆయన వారికి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గడ్డం సత్యనారాయణ, ఎన్ సురేందర్, జాజాల రమేష్ బత్తిని ఇంద్రకరణ్, ఇమ్మడి శ్రీనివాస్, సుంకె రాజు, కలమడుగు కీర్తి, పుల్లురి సాయి శ్రీ రమ్య, న్యాయవాదులు పాల్గొన్నారు.

# "చలో" హైదరాబాద్ కార్యక్రమానికి తరలి రండి

- "ఇఫ్టు" కార్యదర్శి ఈ.నరేష్

**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** ఈ నెల 20న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ. నరేష్ పిలుపునిచ్చారు. కాలనీ లో శనివారం జరిగిన కాంట్రాక్టు కార్మికుల ద్వారా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన కాంట్రాక్టు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆరోపించారు. 14 నెలల కావస్తున్నా నేటికీ ఇచ్చిన హామీలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని, ఈ మేరకే సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బస్సు ఫ్రీ పథకం మినహా, మిగిలిన ఏ ఒక్కటీ అమలు చేయలేదని ఆరోపించారు. ప్రధానంగా కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం ఇస్తామని, ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని, స్థలాలు లేని వారికి ఇంటి స్థలం ఇస్తామని, ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని దుయ్యబట్టారు.




ఇచ్చిన హామీల అమలుకై సంఘం తలపెట్టిన ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికులంతా కదిలి రావాలని ఆయన కోరారు. ఇంకా ఈ సమావేశం లో ఐఎఫ్టియూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ. వెంకన్న, సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి బి. అశోక్, ఐఎఫ్టీయూ నాయకులు గట్టయ్య, రాజు, రాము, నరసయ్య, రాయమల్లు, దేశాయి నాయక్, వనమాల, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి...





**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి15(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కరీంనగర్ నగరంలోని కోతి రాంపూర్ పోచమ్మ వాడ అల్కాపూర్ కాలనీ లక్ష్మీ నగర్ గణేష్ నగర్ తిరుమల్ నగర్ కట్టరాంపూర్ భగత్ నగర్ గోదాం గడ్డ శివాలయం ఏరియా లో బిజెపి నాయకుడు జే కుమార్ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ డివిజన్లలో ఉన్న ఓటర్స్‌ని కలిసి బిజెపి పార్టీ బలపరుస్తున్న అభ్యర్థికి మొదటి ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కలవాల శ్రీధర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# జంతువులను వేటాడుతే చర్యలు తప్పవు

**కాటారం, ఫిబ్రవరి -15:(ది క్రైమ్ న్యూస్):** కాటారం మండలంలోని గుండత్ పెల్లికి చెందిన నలుగురు వ్యక్తులను కాటారం రెవెన్యూ తాసిల్దార్ ముందు బైండోవర్ చేయించారు. శుక్రవారం కాటారం ఫారెస్ట్ అధికారులు మరియు పోలీస్ లు రెవెన్యూ తాసిల్దార్ ముందు బైండోవర్ చేశారు. అనంతరం జంతువుల వేట కోసం, పొలం గెట్ల పైన కానీ, అడవులలో కానీ జంతువులను వేటాడడం కోసం ఉచ్చులు, కరెంటు తీగలు అమర్చితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అభినవ్ కౌన్సిలింగ్ ఇచ్చారు.





# రామగుండం నగర పాలక సంస్థలోని పలు డివిజన్‌లలో పర్యటించిన జిల్లా అదనపు కలెక్టర్

• సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన అదనపు కలెక్టర్ అరుణ శ్రీ



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ శనివారం వివిధ డివిజన్లలో పర్యటించి పలు సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 15వ డివిజన్ ఎస్ టి కాలనీలో మురుగు నీరు సాఫీగా వెళ్లేలా భూగర్భ మురుగునీటి కుండీ పునర్నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. 18 వ డివిజన్ హనుమాన్ నగర్ లో కొత్తగా యుజిడి నిర్మించిన నేపథ్యంలో శిథిలమైన రోడ్డును పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాడుకలో లేని మార్కెట్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరగా తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అల్లూరు రోడ్డులో పెద్ద కాలువ నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. నీటి సౌకర్యం కల్పించి సులబ్ మరుగుదొడ్లు ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. స్మశాన వాటికకు వెళ్లే రహదారి నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. గత కొన్నేళ్లుగా డంపింగ్ యార్డ్ గా ఉపయోగపడుతున్న స్థలాన్ని అప్పగించవలసిందిగా ఎన్ టి పి సి అధికారులకు లేఖ రాయడంతో పాటు ఆ స్థలంలో డి ఆర్ సి సి కేంద్రాన్ని ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు. అనంతరం 39 వ డివిజన్ మాతంగి కాలనీ సందర్శించారు. కాలుష్యం కారణంగా బావుల్లో నీరు కలుషితమయిన నేపథ్యంలో మంచి నీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.కాలనీలో అందుబాటులో ఉన్న పంపిణీ లైన్లను మెయిన్ లైన్ తో త్వరగా అనుసంధానించి సాధ్యమయినంత త్వరగా రక్షిత మంచి నీరు సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట ఇ ఇ రామన్, సానిటరీ ఇన్స్పెక్టర్లు కుమార స్వామి, నాగ భూషణం, సూపర్ వైజర్ సారయ్య , శశి తదితరులు ఉన్నారు.

## పాఠశాలల్లో ట్రాఫిక్ అవగాహన పార్కుల ఏర్పాటుకు

# ఏకశిలా విద్యాసంస్థల చేయూత

• ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి



**హుజురాబాద్ ఫిబ్రవరి 15 (ది క్రైమ్ న్యూస్):** విద్యార్థులలో రహదారి భద్రత మరియు ట్రాఫిక్ అవగాహన పెంపొందించడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ట్రాఫిక్ అవేర్నెస్ పాఠశాలల్లో ఏర్పాటు చేయడం తప్పనిసరి అని రవాణా శాఖ కమిషనర్ కే సురేంద్రమోహన్ తెలిపారు. విద్యార్థులకు చిన్న వయసు నుండే ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రతా చర్యలు మరియు బాధ్యతాయుతమైన ప్రయాణ అలవాట్లపై అవగాహన కల్పించడానికి ఈ పార్కులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఎంతో మంది యువత ట్రాఫిక్ నియమాలు పాటించకుండా, క్రమశిక్షణ లేకుండా వాహనాలను నడుపుతూ, ప్రమాదాల పాలవుతున్నారని, ఇటువంటి నివారించడానికి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులను ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు, ఈ పార్కుల ఏర్పాటుతో విద్యార్థుల్లో కీలకమైన ట్రాఫిక్ క్రమశిక్షణ పెంపొందించి సురక్షితమైన రహదారులను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.ఈ సందర్భంగా ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండి ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత గురించి రవాణా శాఖ కమిషనర్ చొరవను అభినందించారు. ఈ ప్రాజెక్టు అమల్లో తమ విద్యాసంస్థల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు, ప్రాథమిక దశలోనే పిల్లలకు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించడం చాలా అవసరం అని, ఈ దృక్పథాన్ని నిజం చేసేందుకు అధికారులతో కలిసి పని చేయడానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఏకశిలా విద్యా సంస్థలు సంపూర్ణ విద్యనే కాకుండా సామాజిక బాధ్యతలో తమ వంతుగా ప్రయత్నాలు కొనసాగిస్తాయని, విద్యార్థులకు అవసరమైన జీవన నైపుణ్యాలను నేర్పించడంలో ఏకశిలా విద్యా సంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేజోనేన్స్ మరియు సర్వాంగ్య విద్యాసంస్థల చైర్మన్ ఆర్ వి నాగేంద్ర కుమార్, కే స్ ర్ పబ్లికేషన్స్, పవర్ ప్రింటర్స్ అధినేత డాక్టర్ కె ఎస్ ఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జమాతే ఇస్లామీ హింద్, పెద్దపల్లి యూనిట్ ఆధ్వర్యంలో శనివారం ఫారాన్ కాంప్లెక్స్ లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన లభించిందని పెద్దపల్లి అధ్యక్షులు అబ్దుల్ హై జావీద్ అన్నారు.లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఫార్చున్ మెడ్ కేర్ ఆసుపత్రి,న్యూ పల్స్ ఆసుపత్రి,శరత్ మ్యాక్సీ విజన్ వారి సౌజన్యం నిర్వహించామన్నారు. కార్డియాలజిస్ట్ (హృదయ సంబంధిత చికిత్స) విభాగంలో 152 మంది పరీక్షలు, జనరల్ మెడిసిన్ (సాధారణ ఆరోగ్య సమస్యలు)విభాగంలో 123 మందికి ఆర్థోపెడిషియన్ (ఎముకలు, కీళ్ల సమస్యలు) విభాగంలో 52 మందికి కంటి పరీక్షలు 134 మందికి డెంటల్ సర్జన్ (పళ్ళు, నోటి సంబంధిత చికిత్స) విభాగంలో 67 మందికి, పీడియాట్రీషియన్ (శిశువుల, పిల్లల ఆరోగ్య సేవలు) విభాగంలో 54 మందికి గైనకాలజిస్ట్ (మహిళల ఆరోగ్య సేవలు) విభాగం లో 72 మందికి మొత్తం సుమారు 450 మందికి పరీక్షలు చేసి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పాల్గొని డాక్టర్ల బృందానికి శాలువలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గోపగోని సారయ్య గౌడ్,సయ్యద్ మస్రత్,మొహమ్మద్ ఖాలీమోద్దీన్, జావీద్ అలీ అజ్మి,డాక్టర్ల బృందం డా.జునైద్ పిల్లల వైద్య నిపుణులు,డా.రుహి,డా.ఫహాద్,డా.రాజ్ కుమార్, ఫార్చ్యూన్ మెడ్ కేర్ ఆసుపత్రి క్యాంపు ఇంచార్జి గజవెల్లి గణేష్ పాల్గొన్నారు.

## పైరవీలకు తావు లేకుండా

# న్యాయం చేయండి

- రామగిరి తహసిల్దార్ సుమన్‌నీ కోరిన పాత్రికేయులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్) ఫిబ్రవరి 15:** పైరవీలకు తావు లేకుండా సామాన్యులకు న్యాయం చేయండనీ రామగిరి పాత్రికేయులు తహసీల్దార్ సుమన్‌నీ కోరారు. బదిలీపై నూతనంగా రామగిరి మండలానికి తహసిల్దార్ గా విచ్చేసిన సుమన్‌ని శనివారం రామగిరి పాత్రికేయులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులు ఎవరైనా, నేరుగా కార్యాలయంలో సంప్రదించాలని, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటానని ఈ సందర్భంగా తహసిల్దార్ సుమన్ తెలిపారు. కాపర్తి వెంకటేష్ (గాంధీగిరి), సూత్రం. శ్రీధర్ (ప్రజాజ్యోతి), చిలుక సురేష్ (మనం), చింతం కిరణ్ (అక్షరం), జ్యోతుల ప్రవీణ్ (ఇంద్రప్రభ )పోలు మధుకర్ (ది క్రైమ్ న్యూస్) లు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్‌కు సన్మానం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 15:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో రెండు సంవత్సరాల పాటు పనిచేసిన మేనేజర్ కార్తీక్ చౌదరి పంజాబ్ కు బదిలీ అవ్వడం జరిగింది.మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో మేనేజర్ కార్తీక్ చౌదరిని శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఇన్ని రోజులు కల్వచర్ల గ్రామంలో రైతులకు ,మహిళా సంఘాలకు, ఇతర ప్రజలకు అందుబాటులో ఉంటూ, సహకరించిన మేనేజర్ కార్తీక్ చౌదరి కి కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటారని, ఉద్యోగంలో బదిలీలు సాధారణమైనప్పటికీ వెళ్లిన చోట ప్రజల మన్నలను పొందడం గర్వకారణం, బదిలీపై వెళు_న్న మీరు అక్కడ కూడా మంచి పేరు తెచ్చుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వచర్ల మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, బ్యాంకు సిబ్బంది బీఎం క్రాంతి, క్యాషియర్ శ్రీనివాస్, క్రాంతి,శేషు తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు సేకరణకు టెండర్లను ఆహ్వానించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 15**: వ్యవసాయ కార్మిక సంఘం కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో మంథని అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్ గారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ.. అడవి ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న గ్రామాలలోని ఆదివాసులు గిరిజనులు దళితులు బడుగు బలహీన వర్గాల ప్రజలకు వేసవికాలంలో రెండవ పంటగా పరిగణించబడుతున్న తునికాకును సేకరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు పేద వర్గాల ప్రజానీకానికి వేసవికాలంలో ఆర్థికంగా ఊరటానిస్తున్న తునికాకు సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయడం సరికాదని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి తునికాకు సేకరణకు టెండర్లను ఆహ్వానించి తునికాకు సేకరణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రసాద్, కిష్టయ్యలు పాల్గొన్నారు.

# ఆర్టీఏ అధికారులు వేధిస్తున్నారు

- మామూళ్లు ఇవ్వకపోతే నా లారీలపై కేసులు
- అవినీతి అధికారుల వేధింపులతో నాకు చావే పరిష్కారం
- పెద్దపల్లి ఆర్టీవో కార్యాలయం ముందు లారీ ఎక్కి విద్యుత్ వైర్లను పట్టుకోబోయిన బాధితుడు అనిల్ గౌడ్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఆర్టీఏ అధికారులు వేధిస్తున్నారని మామూలు ఇవ్వకపోతే కేసులు చేస్తున్నారని అవినీతి అధికారుల వేధింపులతో తనకు చావే పరిష్కారమని ఆరోపిస్తూ శనివారం బసంత్ నగర్‌కు చెందిన అనిల్ గౌడ్ పెద్దపల్లి ఆర్టీవో కార్యాలయం ముందు లారీ ఎక్కి విద్యుత్ తీగలు పట్టుకుంటానని హల్ చల్ చేశాడు. ఆర్టీఏ అధికారులకు మామూలు ఇవ్వనందుకు తన లారీలపై కేసులు చేసినట్టు. ఒక్కో లారీకి నెలకు 8000 రూపాయల లంచం వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు చేశాడు. నిత్యం ఓవర్ లోడ్ తో ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండా పట్టపగలే వందలాది లారీలు నడుస్తున్న పట్టించుకోని అధికారులు నాపై పగ పట్టినట్లు నా వెంటపడి వేధిస్తూ నా లారీల పైనే కేసులు చేస్తున్నారని వెనకటి కాలంలో దొంగలు దోచుకునేవారని కానీ ఇప్పుడు యూనిఫామ్ వేసుకున్న దొంగలు దోచుకుంటున్నారని అధికారులపై పలు ఆరోపణలు చేశాడు. జిల్లా రవాణా శాఖ అధికారి దేవుడని కింది స్థాయి అధికారుల వేధింపులపై తాను సైతం మందలించిన వారి ప్రవర్తనలో మార్పు రాలేదని వారే స్వయంగా చెప్పారని అడ్డగోలుగా దోచుకుంటున్న ఆర్టీఏ అధికారుల వేధింపులకు తనకు చావే పరిష్కారమని, అవినీతి అధికారుల బాగోతం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి వెళ్లేలా చూడాలని ప్రాధేయపడ్డాడు. సమాచారం అందుకున్న పెద్దపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అనిల్ ను లారీ పైనుండి కిందికి దిగి రావాలని కోరిన తాను మాత్రం నసే మీరా దిగనున్నట్లు విద్యుత్ వైర్లను తాకే ప్రయత్నం చేశాడు జిల్లా రవాణా శాఖ అధికారి వచ్చి న్యాయం చేస్తానని లారీ పైనుండి కిందికి దిగాలని చెప్పగా అవినీతి అధికారులను విధుల నుంచి తొలగించాలని తనకు న్యాయం జరిగే వరకు లారీ దిగనని



తేల్చి చెప్పాడు. ఎట్టకేలకు పోలీసులు రవాణా శాఖ అధికారుల హామీ తో బాధితుడు లారీ పైనుండి కిందికి దిగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- గంజాయితో పాటు గుడుంబా నివారణకు చర్యలు
- మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్ డి.వేణు





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో మాదకద్రవ్యాలను నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు చేయాలని, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాల ద్వారా అలవాటు మానిపించాలని అన్నారు. విద్యా సంస్థల్లో నిర్వహించే పేరెంట్ టీచర్స్ సమావేశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే వచ్చే పరిణామాలు, మాదకద్రవ్యాల బానిసత్వం నివారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ మొదలగు అంశాలను వివరించాలని, పేరెంట్స్ చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ రోడ్డు భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పన, బర్డ్ ఫ్లూ అంశాలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా ఆప్కారి శాఖ అధికారి మహిపాల్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ని తరిమికొడదాం, భవిష్యత్తును కాపాడుదాం

ఇల్లందకుంట ఫిబ్రవరి 15 (ది క్రైమ్ న్యూస్): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట యందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే జయప్రకాష్ అధ్యక్షతన కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం పుడమి నాయకులను ఎన్నుకున్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ప్రోగ్రాం ఆఫీసర్ పాలడుగు నగేష్ మరియు జిల్లా ఇన్చార్జ్ మామిడి శంకరయ్య మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులను చిన్నపిల్లల నుండే పర్యావరణ పరిరక్షణకై నాయకత్వ లక్షణాలను పెంపొందించే దిశగా ప్రేరేపించాలని పర్యావరణంలో భాగంగా భూమాతను పరిరక్షించాలని మట్టి, గాలి, నీరుతో మనం నిత్యం సంబంధం కలిగి ఉన్నామని అవి లేకపోతే మానవుని మొనగాడలేదని మొక్కల సంరక్షణ, ఔషధ మొక్కల పెంపకం వాటి



ఉపయోగం పై అవగాహన కల్పించాలని ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ, నీటినీ నిల్వ చేయడంపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కలిగించడం జరిగినది. పాఠశాలలోని ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అందర్నీ తరగతికి ఇద్దరు చొప్పున స్కూల్ ఎర్త్ క్లబ్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని , పై అంశంపై విద్యార్థులందరికీ అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు. తర్వాత పాఠశాలలోని పురాతన చెట్టును మొదటిగా గుర్తించి ఆ చెట్టును అలంకరించి ఒక పర్యావరణ దేవతగా పూజించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్, మెంటర్ టీచర్ జె. రాధిక రాణి, సుధాకర్ మరియు సిహెచ్. వేణు, కే .శంకర్, ఎం. సమ్మిరెడ్డి. అన్నపూర్ణ. కే. సత్యనారాయణ, సిహెచ్. కౌసల్య, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ , డి .ఉమాదేవి, మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడల్లో పథకాలు సాధించిన కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు

- జిల్లా స్థాయి యూత్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**బెల్లంపల్లి ఫిబ్రవరి 15. ( ది క్రైమ్ న్యూస్ ):** బెల్లంపల్లి గురువారం రోజున మంచిర్యాల గవర్నమెంట్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానం లో జరిగిన అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ ఈ మారయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యూత్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో బెల్లంపల్లి కృష్ణవేణి కళాశాల విద్యార్థులు పథకాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ ఈ రవి ప్రసాద్, ప్రిన్సిపల్ యం. రాజా రమేష్ లు తెలియజేశారు. ఇందులో భాగంగా అండర్-14 విభాగంలో కే. దీక్ష (ఏడవ తరగతి), త్రయాత్లోన్ లో సిల్వర్ మెడల్స్ ను, అండర్ - 16 విభాగంలో ఓ. రుచిత (9వ తరగతి), లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్ ను, 400 మీటర్స్ పరుగు పందెంలో బ్రాంజ్ మెడల్ ను ఎం. సింధుజ (9వ తరగతి), జావలిన్ త్రోలో బ్రాంజ్ మెడల్ ను ఓ. నిత్య శ్రీ (9వ తరగతి), షాట్ పుట్ లో గోల్డ్




మెడల్ ను సాధించారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈనెల 18. వ,, తేదీన ఉస్మానియా యూనివర్సిటీ క్రీడా మైదానంలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి యూత్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో పాల్గొననున్నారని . అలాగే మెడల్స్ సాధించిన క్రీడాకారులను మరియు వ్యాయామ ఉపాధ్యాయులు వి. మల్లేష్ యాదవ్, యస్. సంతోష్ యాదవ్ ను వారు అభినందించారు.

# కాటమయ్య రక్షణ కవచ్ పై అవగాహన

**- మంథని ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్**





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 16:** రామగిరి మండలంలోని చందనాపూర్ ఎల్లమ్మ గుడి వద్ద శనివారం చందనాపూర్, జల్లారం, నాగారం, సింగిరెడ్డిపల్లి, కన్నాల గ్రామాలలో శనివారం మంథని ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ కాటమయ్య రక్షణ కిట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామగిరి మండలం చందనాపూర్ ఎల్లమ్మ గుడి వద్ద శనివారం చందనాపూర్, జల్లారం, నాగారం, సింగిరెడ్డిపల్లి, కన్నాల గ్రామాల కల్లుగీత కార్మికులకు మంథని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాటమయ్య రక్షణ కవచ్ కిట్టు ఉపయోగాలపై అవగాహన కల్పించి శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కే సమయంలో ప్రమాదాలు జరుగకుండా కాటమయ్య రక్షణ కిట్ ఉపయోగించే విధానం గురించి అవగాహన కల్పించారు. అలాగే గీత కార్మికులు కాటమయ్య రక్షణ కిట్లపై అవగాహన పెంచుకోవాలని తద్వారా కల్లు గీసే సమయంలో ప్రమాదాల నుండి రక్షణ పొందుతారని తెలిపాడు. కాటమయ్య రక్షణ కవచ్ కిట్టును ఉపయోగించి గీత వృత్తిలో భాగంగా తాడిచెట్టు పైనుండి పడి శాశ్వత అంగవైకల్యం లేదా మరణించడం లాంటి ప్రమాదాలు జరగకుండా కాటమయ్య రక్షణ కవచ్ ఎంతో ఉపయోగపడుతుందని ఎస్ఐ సాయికుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజేందర్, రఘురాం, శ్రీనివాస్, ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బీమా చెక్కులు అందచేసిన కేడిసిసి బ్యాంకు

**- ఎజీఎమ్ మీరజా ఇంతాజ్ ఆలీ బేగ్**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 15:-** కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్. సెంటినరీ కాలనీ లో శనివారం రోజున పీఎంజే జేబీవై స్కీం ద్వారా మా బ్యాంకు ఖాతా ధారూలు అయినా ఉడుత సంతోష్, బండి రమాదేవిల నామినీలకు ఒక్కొక్కరికి 200000/- మొత్తం 400000/-ల చెక్కును కేడిసిసి బ్యాంకు ఎజీఎమ్ మీరజా ఇంతాజ్ ఆలీ బేగ్ అందించడం జరిగింది. కావున బ్యాంకు ఖాతా దారులు పీఎంజే జేబీవై 436/- ,పీఎంఎస్బీవై 20/- ద్వారా ఇన్సూరెన్స్ చేసుకోవాలని ఆయన కోరారు. డిపాజిట్ల పై అత్యధిక వడ్డీ రేట్లను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు. ఫిక్సడ్ డిపాజిట్ల పై వస్తున్న వడ్డీ శాతం గురించి ఆయన వివరించారు. సీనియర్ సిటిజన్ లకు 8.10 శాతం, నార్మల్ వాళ్లకు 7.6%. వడ్డి బ్యాంకు కల్పిస్తున్నట్లు తెలియ చేశారు. బ్యాంకు యందు లాకర్ సౌకర్యం, బంగారు ఆభరణముల పైన 5300/- గ్రాముకు ఋణమును, గృహనిర్మాణ రుణం, కొనుగోలు కొరకు రుణం, విద్యా ఋణములు, వ్యవసాయ ఋణములు, వ్యవసాయే -తర ఋణములు ఈ బ్యాంక్ ద్వారా ఇవానున్నట్లు ఆయన వివరించారు. ఖాతాదారులందరూ ఫోన్ పే గూగుల్ పే కే డి సి సి అప్లికేషన్ సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఎల్.గాంధీ నాయక్, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలు కొరకు మేనేజర్ 9121014924 కి కాల్ చేయండని ఎజీఎమ్ తెలిపారు.

# భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం గ్రామ కమిటీ ఏర్పాటు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 15:** రామగిరి మండలం కల్వచర్ల భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం కార్యాలయంలో సమావేశం శనివారం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి, రామగిరి మండల అధ్యక్షులు తొగరి చంద్రయ్య హాజరైనారు. ఈ సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.. సంఘం బలోపేతానికి కార్మికులు,కార్మిక నాయకులు, సహకరించాలన్నారు. గ్రామ కమిటీలతోటే సంఘం బలోపేతం జరుగు తుందన్నారు. అనంతరం నూతన గ్రామ కమిటీని కార్మికుల సమక్షంలో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. అధ్యక్షులుగా ఎస్.కె షరీఫ్, ఉపాధ్యక్షులుగా బైరి శంకర్, జనరల్ సెక్రటరీగా కుసుమ సురేష్, కోశాధికారిగా వెంగలి రాములు, గౌరవ అధ్యక్షులుగా పిల్లి మల్లయ్య ను ఎన్నుకున్నారు. సంఘం నాయకులు మధునయ్య, రాజయ్య, మల్లయ్య, ప్రభాకర్, సంతోష్, అంజయ్య, తిరుపతి, సమ్మయ్య, సారయ్య, రాయమల్లు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థి పూట్కూరి నరేందర్ రెడ్డినే గెలిపించండి

## • ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్ (ది క్రైన్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూరులోని లక్ష్మీనర్సింహ కన్వెన్షన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన మానకొండూర్ నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పరిచయం అక్కరలేని వ్యక్తని, విద్యాసంస్థలను స్థాపించి కష్టపడి ఎదిగిన నరేదంర్ రెడ్డి పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడమే కాకుండా తమ సంస్థల్లో 5వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. నరేందర్ రెడ్డిని గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ అండదండలతో విద్యారంగ సమస్యలతో పాటు పట్టభద్రుల సమస్యలను తీర్చగలుగుతారని నరేందర్ రెడ్డిని గెలుపించుకోవాల్సిన బాధ్యత పట్టభద్రులపైనే ఉందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సూచించారు.గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిన విషయం ఆత్మ పరిశీలన చేసుకుని అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే కాంగ్రెస్ 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన విషయాన్ని పట్టభద్రులు గుర్తుంచుకోవాలని కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో నిరంతరం శ్రమిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాల్సిన బాధ్యత విద్యావంతులుగా పట్టబద్రులైన నిరుద్యోగులదేనని పేర్కొన్నారు. కాంగ్రెస్, రెండు లక్షల రుణమాఫీని 90 శాతం మందికి వర్తింపజేయగా సాంకేతిక కారణాలతో రుణమాఫీ పొందని పదిశాతం మందితో ప్రతిపక్షాలు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయిస్తున్నాయని ఎమ్మెల్యే కవ్వంపల్లి దుయ్యబట్టారు.కాంగ్రెస్ గట్టు కాలంలో గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టి.జీవన్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించుకున్న మనం ఇప్పుడు అధికారంలో ఉండి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవడం కష్టమా ఎమ్మెల్యే ప్రశ్నించారు. అతి నమ్మకంతో కాకుండా పార్టీ శ్రేణులంతా కసిగా పని చేసి అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కులమతాల పేరుతో ఓట్లు దండుకునేందుకు కొన్ని శక్తులు కుట్రపన్నుతున్నాయని ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆరోపిస్తూ మరింత అప్రమత్తతో వారి కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఓ ఎమెల్సీ అభ్యర్థి దేవుళ్ల పేరుతో ఓట్లు అడుగుతున్నారని అలా అడగటం సహేతుకం కాదని, కులమతాలకు అతీతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...... రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన అద్భుతంగా ఉందని, ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగుతూ ఏడాదిలోపే 55వేల మందికి ఉద్యోగాలు కల్పించి కాంగ్రెస్ మరింత మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు వీలుగా మెగా డీఎస్సీ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ ఎన్నికల్లో తనను గెలిపిస్తే విద్యారంగ అభివృద్ధికి, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి, జాతీయ విద్యాసంస్థలను తీసుకు రావడానికి చిత్తశు ద్ధితో పాటుపడుతానని హామీ ఇచ్చారు. సామాజిక మాధ్యమాల్లో తనపై తప్పుడు ప్రచారాలు చేయించడానికి ప్రత్యర్థులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని,ఎదుగుతున్న వ్యక్తిని లాగేయాలనే ప్రయత్నంలో భాగమే ఈ తప్పుడు ప్రచారాలని విమర్శలు చేశారు. పట్టభద్రులు వాస్తవాలు గ్రహించి విజ్ఞతతో మొదటి ఓటు వేసి తనను గెలిపించాలని నరేందర్ రెడ్డి పట్టభద్రులను కోరారు.కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, అన్ని మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నందగిరి రవీంద్రచారి, గోపగోని బస్వాగౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, బి.రాఘవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు పులి కృష్ణ, మర్రి ఓదెలు యాదవ్, ఐరెడ్డి చైతన్య-మహేందర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అట్ల అనిల్ కుమార్, మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కవ్వ పద్మ,అల్గునూరు డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి నాయకులు నియోజకవర్గంలోని పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలు బంద్ చేయిస్తానన్నమాట ఏమైంది

- తాత ముత్తాతల సొత్తును ఎవరు దోచుకుపోతాండ్లు - 24గంటల ఇసుక పాలసీని తీసుకువచ్చిన ఎమ్మెల్యే
- ఇసుక తరలింపుపై ఇచ్చిన మాటకు సమాధానం చెప్పాలే - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 15:** తనను గెలిపిస్తే అక్రమ ఇసుక లారీలను బందు చేపిస్తానని ప్రగల్భాలు పలికిన శ్రీధర్ బాబు కాంగ్రెస్ ప్రభుత్వం 24గంటల ఇసుక పాలసీని తీసుకురావడంపై ప్రజలకు ఏం సమాధానం చెబుతాడని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఎద్దేవా చేశారు .శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసాలకు నిదర్శనమని, ఢిల్లీనుంచి గల్లీ వరకు కాంగ్రెస్ పార్టీలోని నాయకులు ఒకే విధంగా ఉంటారని ఆయన అన్నారు. అధికారం కోసం అబద్దాలు ఆడే సీఎం రేవంత్‌రెడ్డిని తలదన్నే విధంగా మంథని ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఆనాడు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇసుక లారీలను బంద్ చేయిస్తానని మాట ఇచ్చారని, అంతేకాకుండా నియోజకవర్గంలోని తాత ముత్తాతల సొత్తు అయిన ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించుకుపోతున్నారని మాట్లాడిన మంథని ఎమ్మెల్యే ఈనాడు ఇసుక తరలింపుపై ఎందుకు స్పందించడం లేదన్నారు. మంథని ఎమ్మెల్యే అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలో లేనప్పుడు ఒక మాట మాట్లాడుతూ ఊసరవెల్లిని తలపిస్తున్నాడని అన్నారు. అంతేకాకుండా ఇది వరకు ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతులు ఉండేవని, కానీ ప్రస్తుతం 24గంటల ఇసుక పాలసీని తీసుకువచ్చారని, ఈ పాలసీ వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనించాలన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే ఇతర ప్రాంతాలకు ఇసుక తరలించకుండా అడ్డుకున్నాడని, పెద్దపల్లి ప్రాంతం నుంచి ఇసుక లారీలు వెళ్లడం లేదని, అలాగే భూపాలపల్లి ఎమ్మెల్యే సైతం ఇసుక లారీలను బంద్ చేయించాడని ఆయన గుర్తు చేశాడు. పెద్దపల్లి ఎమ్మెల్యేకు ఉన్న ఆలోచన మంథని ఎమ్మెల్యేకు లేదా అని ఆయన ప్రశ్నించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే అక్కడి ప్రజల గురించి ఆలోచన చేస్తే మంత్రిగా మంథని ప్రజల గురించి మంథని ఎమ్మెల్యే ఎందుకు ఆలోచన చేయడం లేదన్నారు. ఆనాడు అక్రమంగా ఇసుక లారీలు తరలిపోతున్నాయని గొగ్గోలు చేశారని, కానీ ఈనాడు వందల లారీలు ఎలాంటి పర్మిట్‌లు లేకుండా ఇసుకను తరలిస్తున్నాయని ఆయన అన్నారు. ఒక చదువుకున్న వ్యక్తిగా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే ఆలోచన మంథని ఎమ్మెల్యేకు ఎందుకు రావడం లేదన్నారు. కేవలం ఎన్నికలు వస్తే నోట్ల సంచులు తీసుకువస్తే ఓట్లు పడుతాయని మంథని ఎమ్మెల్యే బావిస్తున్నాడని, ప్రజలంటే భయం లేదన్నారు. 40ఏండ్లు ఓట్లు వేసి అధికారం ఇచ్చిన మంథని ప్రజల గురించి ఆలోచన చేయడం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే ప్రజలకు ఇచ్చిన మాటలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపిన సర్దార్ రవీందర్ సింగ్




**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి15(ది క్రైమ్ న్యూస్):** లంబాడా, బంజారా ప్రజలకు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అడవి బిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడడం కోసం సేవ్ లాల్ చేసిన కృషి గొప్పదన్నారు. తన ప్రజలను బయటి సమాజం నుంచి అనుక్షణం రక్షించుకునే దిశగా సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితాంతం పోరాటం సాగించారన్నారు. ఆ దిశగా వారు కల్పించిన చైతన్యం, వారు చేపట్టిన కార్యాచరణ దేశవ్యాప్తంగా వున్న లంబాడా, బంజారాలకు రక్షణ కవచంగా నిలిచిందన్నారు. బంజారాలకు స్ఫూర్తి ప్రదాతగా నాటి కాలంలో వారు చేసిన కృషి, విశ్వవ్యాప్తంగా వున్న బంజారాలకు వారిని ఆధ్యాత్మిక గురువుగా, తమ ఆరాధ్య దైవంలా కొలిచేలా చేసిందని, సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.బ్రిటిష్ , మొగల్ పాలకుల మత మార్పిడికి వ్యతిరేకంగా పోరాటం చేసి , బంజారాలను సన్మార్గం వైపు మళ్లించి వారి చరిత్రను , సంస్కృతిని పరిరక్షించిన బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవ్లాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మాజీ మేయర్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన నల్లగొండ తిరుపతి గౌడ్



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం మద్దికుంటలో ఇటీవల ఒక ఆడ బిడ్డకు జన్మనిచ్చి మృతి చెందిన నల్లగొండ అఖిల కుటుంబ సభ్యులను శనివారం గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ పరామర్శించి మృతురాలి చిత్ర పటానికి నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.మద్దికుంట మాజీ సర్పంచ్ నాగిశెట్టి రాజయ్య, మాజీ ఉప సర్పంచ్ బుర్ర శ్రీధర్, మడ్డి రాములు, శ్రీనివాస్, కాటా కనకయ్య గ్రామ ప్రజా ప్రతినిధులు గౌడ సంఘం సభ్యులు తదితరులు పరామర్శలో పాల్గొన్నారు.

# బాధిత కార్యకర్తకు మానకొండూర్ బిజెపి నాయకుల చేయూత



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):**కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం అన్నారంకి చెందిన ఆరెల్లి తిరుపతి బిజెపిలో దళిత మోర్చా మండల అధ్యక్షులుగా, బిజెపి మండల కార్యదర్శిగా గతంలో పనిచేశారు. ఇటీవల తిరుపతి బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతూ కరీంనగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న బిజెపి మండలనాయకులు శనివారం తిరుపతిని పరామర్శించి మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తల ద్వారా 12000/- రూపాయల సహాయాన్ని ఆసుపత్రిలో బాధితుడి కుటుంబీకులకుఅందజేశారు.బిజెపిమండలఅధ్యక్షులుకందిరాజిరెడ్డి,మాజీ మండలాధ్యక్షులు రాపాక ప్రవీణ్, కార్మికుల జిల్లా కన్వీనర్ పూదరి రమణ గౌడ్, మండల ఉపాధ్యక్షులు ఉషకోయిలరమేష్, సీనియర్ నాయకులు వంగల ఆంజనేయులు పరామర్శలో పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**మానకొండూర్(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లిలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు లబ్ధిదారులు పెంచాల రామయ్యకు 60వేల రూపాయలు,దయ్యాల రాజయ్యకు 27వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం గ్రామ కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంచాల రాజయ్య, మాజీ ఎంపిటిసి ఆకుల నర్సింగరావు, పార్టీ జిల్లా కార్యదర్శి పాండ్రాల కనకరాజేశం, గ్రామ శాఖ అధ్యక్షులు కనకం కుమార్ నాయకులు నీరట మొగిలి, ఆకుల బాపూరావు, వీర మల్లేశం, కనకం సమ్మయ్య, ఆకుల రాజారాం, పెంచాల రామయ్య, దయ్యాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కందికట్కూరు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా బిగుళ్ల విజయ్



**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా బిగుళ్ల విజయ్ ని నియమిస్తూ పార్టీ మండలాధ్యక్షుడు బొంపల్లి రాఘవరెడ్డి నియామక పత్రాన్ని శనివారం విజయ్‌కి అందజేశారు. ఈ సందర్భంగా బిగుళ్ళ విజయ్ మాట్లాడుతూ.... కందికట్కూర్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు అహర్నిశలు పనిచేస్తానని, తనపై నమ్మకంతో గ్రామ శాఖ అధ్యక్ష పదవిని అందించడంలోసహకరించినఎమ్మెల్యేకవ్వంపల్లిసత్యనారాయణకు,నియోజకవర్గ ప్రతినిధి పసుల వెంకటికి, మనకొండూర్ యూత్ అధ్యక్షుడు అంతగిరి వినయ్, ఏఎంసి వైస్ చైర్మన్‌ఎలగందులప్రసాద్,కాంగ్రెస్‌మండల నాయకులకు పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ధన్య వాదాలు తెలిపారు.

## టీఎస్ జేయు జిల్లా ఉపాధ్యక్షుడిని సన్మానించిన జర్నలిస్టులు



**జయశంకర్ భూపాలపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 15 హైదరాబాద్ న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీఎస్ జేయు ఉపాధ్యక్షులుగా ఎన్నికైన అరిగెల జనార్దన్ గౌడ్ ను కాటారం మండల జర్నలిస్టులు ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అరిగెల జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ పావు శెట్టి శ్రీనివాస్, గాదె రమేష్, కాయిత తిరుపతి, కుడుదల కిష్టయ్య, ఈర్నాల సుమన్, గోనే సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అడ్వంట సీడ్స్ కంపెనీ వారి మిర్చి పంట క్షేత్ర ప్రదర్శన




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 హైదరాబాద్ న్యూస్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని బేగ్లూరు గ్రామంలో రైతు గాయ బాపు మిరప తోటలో ఈ రోజు అద్వంట సీడ్స్ గోల్డెన్ వండర్ రకం మిర్చి పంట పైన క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు సుమారు 150 మంది రైతులు తిలకించారు ప్రస్తుత వాత వరణాన్ని చీడ పీడలు తట్టుకొని పంట ఏపుగా పెరిగి మంచి కాపు వచ్చిందని పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేశారు కంపెనీ మేనేజర్ మనోజ్ చౌదరి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంచుకోవాలని అదిక దిగుబడి పొందడానికి సలహాలు సూచనలు అందించారు ఈ కార్య క్రమంలో డీలర్లు కటకం అశోక్, కారు సమ్మయ్య, రాజకుమార్, కంపనీ ప్రతినిది తోట సమ్మయ్య మరియు రైతులు పాల్గొన్నారు.


## న్యాయమూర్తిని కలిసిన కమిషనర్



**జయశంకర్ భూపాలపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 15, హైదరాబాద్ న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి నారాయణ బాబును ఇటీవల భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన బిరు శ్రీనివాస్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## జయలలిత ఆస్తుల విలువ 4వేల కోట్లకు పైనే

## కళ్లుచెదిరేలా ఆభరణాలు, చెప్పులు, చీరలు



**బెంగళూరు,ఫిబ్రవరి15(హైదరాబాద్ న్యూస్):** దివంగత తమిళనాడు సిఎం జయలలిత ఆస్తులు చూస్తే కళ్లు చెదిరి పోవాల్సిందే. బంగారం, వజ్ర వైఢూర్యాలు మొదలు కాళ్లకు వేసుకునే చెప్పుల వరకు అన్నీ ప్రత్యేకమే. ఇప్పుడు ఆ ఆస్తులను జప్తు చేసుకున్న సమయంలో వాటి విలువను 913.14 కోట్లుగా అధికారులు మదింపు వేయగా.. అది నేడు కనీసం రూ.4,000 కోట్లుగా ఉండొచ్చని అనధికారికంగా తెలుస్తోంది. అయితే ఇంతకుమించి ఉంటుందని అంటున్నారు. ఇక పోయెస్ గార్డెన్ గురించి వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుకు సంబంధించి తమిళనాడు దివంగత సీఎం జయలలితకు చెందిన ఆస్తులు, పత్రాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి బెంగళూరులోని కోర్టు అధికారులు అప్పగించారు. బెంగళూరు పరప్పన అగ్రహార కారాగారంలో ఇప్పటి వరకు జయలలిత ఆస్తులు, పత్రాలను భద్రపరిచారు. 10,000 చీరలు, 750 జతల పాదరక్షలు, 27 కిలోల బంగారం, వజ్రాభరణాలు, రత్నాలు, 601 కిలోల వెండి వస్తువులు, 1,672 ఎకరాల వ్యవసాయ భూముల పత్రాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులు, 8,376 పుస్తకాలు తదితరాలను తీసుకు వెళ్లేందుకు భారీ భద్రతతో అధికారులు ఆరు ట్రంకు పెట్టెలు తీసుకువచ్చారు. న్యాయమూర్తి హెచ్ఎన్ మోహన్ సమక్షంలో వాటిని అధికారులకు అప్పగించారు. జయలలిత అక్రమార్జనకు సంబంధించిన కేసు 2004లో తమిళనాడు నుంచి కర్ణాటకకు బదిలీ అయినప్పుడు అక్కడ జప్తు చేసిన ఆస్తులు, పత్రాలను ఇక్కడికి తీసుకువచ్చి భద్రపరిచారు. మరోవైపు తాము జయలలితకు వారసులమని, ఆ ఆస్తులను తమకే అప్పగించాలని జె.దీపక్, జె.దీప అనే వ్యక్తులు వేసుకున్న అర్జీని కర్ణాటక హైకోర్టు ఇదివరకే కొట్టివేసింది. దాన్ని సవాల్ చేస్తూ వారు సర్వోన్నత న్యాయస్థానంలో వేసిన పిటిషన్‌నూ అక్కడి ధర్మాసనం తోసిపుచ్చింది.

## ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

### -సిబ్బంది, నిర్వాహకులు, దాతలకు అభినందనలు

**హైదరాబాద్,ఫిబ్రవరి15 (హైదరాబాద్ న్యూస్):** సమాజ సేవా రంగంలో ఎన్టీఆర్ ట్రస్ట్ 28 ఏళ్లుపూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ట్రస్ట్ సిబ్బందికి, నిర్వాహకులకు, దాతలకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజే శారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, విపత్తు నిర్వ హణ సాయం, సాధికారత జీవనోపాధి రంగాలలో పేదలకు, ఆపన్నులకు చేయూతనిస్తున్న మీ సేవా స్ఫూర్తి ప్రశంసనీయమన్నారు. ఈ క్రమంలో మహనీయుడు ఎన్టీఆర్ ఆశయాలను నెరవేరుస్తూ... మీ కృషి ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు చంద్రబాబు.

# దోపిడీ అంటేనే దుద్దిళ్ల కుటుంబం

- ఇసుక లారీలు బంద్ చేయిస్తానన్నమాట ఏమైంది
- తాత ముత్తాతల సొత్తును ఎవరు దోచుకుపోతాండ్లు
- 24గంటల ఇసుక పాలసీని తీసుకువచ్చిన ఎమ్మెల్యే
- ఇసుక తరలింపుపై ఇచ్చిన మాటకు సమాధానం చెప్పాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 హైదరాబాద్ న్యూస్ :** మంథని నియోజకవర్గంలో దోపిడి అంటేనే దుద్దిళ్ల కుటుంబమని, ఏ అంశాన్ని వదలకుండా అన్నింటిని దోచుకుంటున్నారని మంథని మాజీఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 24గంటల ఇసుక పాలసీని తీసుకురావడంపై శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసాలకు నిదర్శనమని, ఢిల్లీనుంచి గల్లీ వరకు కాంగ్రెస్ పార్టీలోని నాయకులు ఒకే విధంగా ఉంటారని ఆయన అన్నారు. అధికారం కోసం అబద్దాలు ఆడే సీఎం రేవంత్‌రెడ్డిని తలదన్నే విధంగా మంథని ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఆనాడు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇసుక లారీలను బంద్ చేయిస్తానని మాట ఇచ్చారని, అంతేకాకుండా నియోజకవర్గంలోని తాత ముత్తాతల సొత్తు అయిన ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించుకుపోతున్నారని మాట్లాడిన మంథని ఎమ్మెల్యే ఈనాడు ఇసుక తరలింపుపై ఎందుకు స్పందించడం లేదన్నారు. మంథని ఎమ్మెల్యే అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలో లేనప్పుడు ఒక మాట మాట్లాడుతూ ఊసరవెల్లిని తలపిస్తున్నాడని అన్నారు. అంతేకాకుండా ఇది వరకు ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతులు ఉండేవని, కానీ ప్రస్తుతం 24గంటల ఇసుక పాలసీని తీసుకువచ్చారని, ఈ పాలసీ వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనించాలన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే ఇతర ప్రాంతాలకు ఇసుక తరలించకుండా అడ్డుకున్నాడని, పెద్దపల్లి ప్రాంతం నుంచి ఇసుక లారీలు వెళ్లడం లేదని, అలాగే భూపాలపల్లి ఎమ్మెల్యే సైతం ఇసుక లారీలను బంద్ చేయించాడని ఆయన గుర్తు చేశాడు. పెద్దపల్లి ఎమ్మెల్యేకు ఉన్న ఆలోచన మంథని ఎమ్మెల్యేకు లేదా అని ఆయన ప్రశ్నించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే అక్కడి ప్రజల గురించి ఆలోచన చేస్తే మంత్రిగా మంథని ప్రజల గురించి మంథని ఎమ్మెల్యే ఎందుకు ఆలోచన చేయడం లేదన్నారు. ఆనాడు అక్రమంగా ఇసుక లారీలు తరలిపోతున్నాయని గొగ్గోలు చేశారని, కానీ ఈనాడు వందల లారీలు ఎలాంటి పర్మిట్‌లు లేకుండా ఇసుకను తరలిస్తున్నాయని ఆయన అన్నారు. ఒక చదువుకున్న వ్యక్తిగా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే ఆలోచన మంథని ఎమ్మెల్యేకు ఎందుకు రావడం లేదన్నారు. కేవలం ఎన్నికలు వస్తే నోట్ల సంచులు తీసుకువస్తే ఓట్లు పడుతాయని మంథని ఎమ్మెల్యే బావిస్తున్నాడని, ప్రజలంటే భయం లేదన్నారు. 40ఏండ్లు ఓట్లు వేసి అధికారం ఇచ్చిన మంథని ప్రజల గురించి ఆలోచన చేయడం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే ప్రజలకు ఇచ్చిన మాటలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# పిఎం శ్రీ పథకానికి పాఠశాల ఎంపిక చేసిన అంశాలపై కలెక్టర్ సమీక్షా





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 హైదరాబాద్ న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా శాఖ అధికారులతో పిఎం శ్రీ నిధులు వినియోగం, సమగ్ర శిక్షా నిధులు ఖర్చులు, 10 వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధన, ఆపార్ నమోదు, డిఎస్సీ 2008 అభ్యర్థులకు నియామక పత్రాలు జారీ తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం శ్రీ పథకం క్రింద జిల్లాలోని టీఎస్ ఎంఎస్ మల్హర్, జడ్పిహెచ్ఎస్ టేకుమట్ల,కాళేశ్వరం, గొల్లబుద్దారం, చెల్పూర్, టీఎస్ డబ్ల్యు ఆర్ ఈ ఎస్ చిట్యాల, టిఎస్ ఎంఎస్ ఘన్‌పూర్, ఎంపిపిఎస్ యమన్‌పల్లి పాఠశాలలు ఎంపిక చేసినట్లు తెలిపారు. పిఎం శ్రీలో ఎంపిక చేసిన ఎనిమిది పాఠశాలలకు 73,76,640 రూపాయల నిధులు కాగా ఇప్పటి వరకు 49,29,356 రూపాయలు ఖర్చు చేశారని, మిగిలిన నిధులలో నిర్దేశించిన పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి దశలో మంజూరు చేసిన నిధులు వినియోగం అయితేనే రెండో విడత నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. పిఎం శ్రీ నిధుల పర్యవేక్షణకు ఎం ఈ ఓ లు నోడల్ అధికారులుగా వ్యవహరించాలని, ఆయా పాఠశాలల్లో జరుగుతున్న పనులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు, కంపోస్టు, స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహణ, సోలార్ విద్యుత్తు, గ్రీన్ పాఠశాలలు, ఏకో పార్కు, చారిత్రక ప్రాంతాలకు విద్యార్థులకు విజ్ఞాన, విహార యాత్రలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు వివిధ అంశాలలలో క్రీడలు, వ్యాసరచన వంటి పోటీలు నిర్బహించి బహుమతులు అందచేయాలని సూచించారు. పిఎం శ్రీ నిధులతో చేపట్టిన కార్యక్రమాలతోడాక్యూమెంట్ తయారు చేయాలని అన్నారు. బాలికలకు స్వీయ రక్షణ కార్యక్రమాలు.నిర్బహించాలని, అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో అత్యవసర సేవల ఫోన్ నంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆటలు ఆడించాలని, అందుకు కావాల్సిన మెటీరియల్ అందుబాటులో ఉంచాలని అన్నారు. యు డైస్ నమోదులో జాప్యం జరగొద్దని ఆదేశించారు. ఉన్నతి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. 10 తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలన్నారు. సమయం ఉన్నందున సబ్జెక్టుల్లో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని తెలిపారు. నమూనా పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు పరీక్షలు అంటే భయం పోగొట్టాలని అన్నారు. డిఎస్సి 2008 లో ఎంపికైన అభ్యర్థులు జిల్లాలో 43 మంది ఉన్నారని, వారందరి విద్యార్హతలు పరిశీలించి, ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా పకడ్బందీగా నియామకాలు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల నమోదు ఆపార్ ప్రక్రియ 58 శాతం పూర్తి అయిందని మిగిలిన శాతం పూర్తి చేసిన నూరు శాతం నామోదు పూర్తి చేయాలని ఆదేశించారు. పిఎం శ్రీ క్రింద ఎంపిక చేసిన పాఠశాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పిఎం శ్రీ పథక లక్ష్య సాధనకు కృషి చేయాలని స్పష్టం చేశారు. పథక సమాచారం ఎప్పటికప్పుడు అందించడానికి వీలుగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లతో వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేయాలని డీఈఓకు సూచించారు. పాఠశాలల్లో పచ్చదనం పెంపుకు విరివిగా మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులకు వర్షపు నీరును భూమిలోకి ఇంకింప చేయు కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, ఎఫ్ఏఓ కార్తీక్, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలాన్ మస్క్ బిడ్డకు జన్మనిచ్చా

**న్యూయర్క్,ఫిబ్రవరి15(హైదరాబాద్ న్యూస్):** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు సంబంధించి రచయిత్రి ఆష్లీ సెయింట్ క్లెయిర్ సంచలన విషయం వెల్లడించారు. తన బిడ్డకు తండ్రి మస్క్ అంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. 'ఐదు నెలల క్రితం నేనో బిడ్డకు జన్మనిచ్చాను. నా చిన్నారికి ఎలాన్ మస్క్ తండ్రి. మా బిడ్డ గోప్యత, భద్రతను దృష్టిలోఉంచుకొని ఇంతకుముందు నేను ఈ విషయాన్ని బహిర్గతం చేయలేదు. కానీ కొన్ని మీడియా సంస్థలు మాత్రం ఆ విషయాన్ని బయటపెట్టాలని ప్రయత్నించాయి. అందుకే నేనే వాస్తవాలు వెల్లడిస్తున్నా. మా సంతానం సురక్షిత వాతావరణంలో జీవించాలని నేను కోరుకుంటున్నాను. మా గోప్యతకు ఎవరూ భంగం కలిగించొద్దని విజ్ఞప్తి చేస్తున్నాను' అని తన పోస్టులో కోరారు. అయితే దీనిపై ప్రస్తుతానికి మస్క్ నుంచి ఎలాంటి స్పందన లేదు. మస్క్‌కు 12 మంది సంతానం. మొదటి భార్య జస్టిన్‌కు జన్మించిన తొలిబిడ్డ అనారోగ్య కారణాలతో 10 వారాలకే మృతి చెందింది. తర్వాత ఆ జంట ఐవీఎఫ్ పద్ధతిలో ఐదుగురు పిల్లలకు జన్మనిచ్చింది. 2008లో వారిద్దరూ విడిపోయారు. తర్వాత బ్రిటన్ నటి తాలులాహ్ రిలేను ఈ టెస్లా సీఈఓ వివాహమాడారు. అయితే వారికి సంతానం లేదు. అనంతరం కెనడియన్ గాయని గ్రిమ్స్‌తో సంబంధం నెరిపారు. వారికి ముగ్గురు పిల్లలు. తన ప్రతిష్ఠాత్మక సంస్థ బ్రెయిన్ టెక్నాలజీ స్టార్టప్ న్యూరాలింక్‌లో పనిచేస్తోన్న ఎగ్జిక్యూటివ్‌తోనూ మరో ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చినట్లు ఇటీవల మస్క్ వెల్లడించారు. ఇదిలాఉంటే.. మస్క్-జస్టిన్ దంపతులకు పుట్టిన జేవియర్ అలెగ్జాండర్ కొంతకాలం క్రితం అమ్మాయిగా మారారు. తన తండ్రితో కలిసి జీవించకపోవడంతో పాటు ఆకారం లేదా ఇతర ఏ రూపంలోనూ ఆయనతో సంబంధం లేకుండా ఉండాలని కోరుకుంటున్నట్లు జేవియర్ వెల్లడించారు. జేవియర్ పేరును జెన్నా విల్సన్‌గా పేరు మార్చుకున్నారు. దీనిపై ఓ సందర్భంలో మస్క్ స్పందించారు.'జెన్నాకు కమ్యూనిస్టు భావాలు ఎక్కువ. డబ్బులున్న వాళ్లందరూ చెడ్డవాళ్లని భావిస్తుంది. ఆమె అలా మారడానికి తను చదువుకున్న స్కూలే కారణం. తిరిగి ఆమెతో సత్సంబంధాలు ఏర్పరచుకోవడానికి చాలాసార్లు ప్రయత్నించి విఫలమయ్యాను. కానీ ఆమె నాతో కాస్త సమయం కూడా గడపడానికి ఇష్టపడటం లేదు. జెన్నాతో విభేదాలు రావడం చాలా బాధాకరం. నా మొదటి కుమార్తె మరణం కంటే జెన్నాతో విభేదాలే నన్ను ఎక్కువ బాధించాయి' అని వ్యాఖ్యానించారు. ఎలాన్ మస్క్ తండ్రి ఎర్రాల్ మస్క్. ఆయన ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. ఎలాన్ మస్క్ మంచి తండ్రి కాదన్నారు. 'ఎలాన్ తొలి సంతానం ఎక్కువ సమయం నానీల సంరక్షణలోనే ఉండేవాడు. కొన్ని వారాలకే ఆ బాబు చనిపోయాడు. నా కుమారుడు ప్రపంచ కుబేరుడు. తన ఒక్కో బిడ్డను ఒక్కో నానీ చూసుకుంటుంది. పిల్లల కోసం మస్క్ పెద్దగా సమయం కేటాయించడని వెల్లడించారు. ఈక్రమంలో రచయిత్రి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు బహిర్గతం కావడంతో సంచలనంగా మారింది..

# ఆందోళన కలిగిస్తున్న సైబర్ నేరాలు

- -సమిష్టి కృషితోనే వీటిని అరికట్టగలం
- -సిసి కెమెరాలు తప్పనిసరి చేసుకోవాలి
- -హోంమంత్రి అనిత



**విజయవాడ,ఫిబ్రవరి15(హైదరాబాద్ న్యూస్):** సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులపై అత్యాచారాలు దురదృష్టకరమని అన్నారు. విజయవాడలో డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పాల్గని ప్రసంగించారు. న్యాయవాదులందరినీ ఒకచోట చేర్చి సదస్సు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. న్యాయవ్యవస్థలో మహిళలు ఎక్కువగా ఉండటం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని అన్నారు. దొంగలు చాలా తెలివి మీరిపోయారని చెప్పారు. ప్రతి వ్యక్తి తనకు తాను నిఘా పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు చాలా అవసరమన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకుని నేరాలను నియంత్రించాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పోలీసు, న్యాయవ్యవస్థ సమన్వయంతో చాలా కేసులు ఛేదించ వచ్చన్నారు. బాధితులకు అండగా నిలిచేందుకు మనమంతా ఏకమవుదాం అని పిలుపునిచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుదాం అని హోం మంత్రి అనిత పిలుపునిచ్చారు. డిజిటల్ ఎవిడెన్స్‌పై సమన్వయం చేసుకుని పని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసు శాఖ, న్యాయ శాఖ మధ్య సమన్వయం ఉండాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఒక గౌరవమైన వృత్తిలో న్యాయ వ్యవస్థ ఉందని.. పోలీసులు, లాయర్లను చూసి ఇప్పుడు గర్వపడుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో సైబర్ నేరాలు మరింత ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. ప్రస్తుతం దొంగలు.. మన కన్నా షార్ప్ గా ఉన్నారు. డిజిటల్ ఎవిడెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుంది. సైబర్ నేరాలు బాగా పెరుగుతున్నాయి. లాయర్లు, డాక్టర్లు, పోలీసులు కూడా సైబర్ క్రైంలో చిక్కుకున్నారు. ఈజీ మని కోసం జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. డిజిటల్ క్రైం, డిజిటల్ ఎవిడెన్స్‌పై అవగాహన ఉండాలని చెప్పుకొచ్చారు. నిందితులకు శిక్ష పడే విషయంలో కాలయాపన జరుగుతోందన్నారు. ఏదైనా ఒక నేరం జరిగి కేస్ వస్తే లీగల్ టీం పోలీసు డిపా÷-టం÷-మెంట్‌కు సపోర్ట్ చేస్తే ఎందుకు శిక్షలు ఆలస్యం అవుతాయని అన్నారు. ఎవిడెన్స్ కలెక్ట్ చేసే విషయంలో జాగ్రత్తలు ముఖ్యమని వెల్లడించారు. న్యాయవ్యవస్థకు గౌరవం ఇవ్వాలంటే పోలీసులకు కూడా న్యాయవాదులు అంతే గౌరవం ఇస్తే న్యాయం త్వరగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. విజయనగరం జిల్లాలో ఆరు నెలల చిన్నారిపై అత్యాచారం జరిగిందని.. మూడు నెలల్లోనే నిందితుడికి 25 సంవత్సరాల జైలు శిక్ష పడిందన్నారు. పోలీస్ న్యాయ వ్యవస్థ సక్రమంగా పని చేయడం వల్ల ఇది సాధ్యం అవుతుందని చెప్పారు. ఇంట్లో టీవీ, ఫ్రిజ్ ఉన్నట్టే సీసీ టీవీ కూడా ఉండాలన్నారు. డ్రోన్ సహాయంతో ట్రాఫిక్ జామ్‌పై దృష్టి పెట్టామని..ట్రాఫిక్ కంట్రోల్‌కు డిజిటల్ టెక్నాలజీ వాడుతున్నామన్నారు. ఏదైనా కష్టం వస్తే పోలీసులు గుర్తొస్తున్నారని అంతవరకు సంతోషమన్నారు. పబ్లిక్‌కు అర్థమయ్యే భాషలో ప్రాసిక్యూటర్లు కూడా మాట్లాడితే కేసు ఏంటి అనేది అర్థం అవుతుందని తెలిపారు. న్యాయవాదులు, పోలీసులు కలిసి పని చేస్తే తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. న్యాయవ్యవస్థకు పోలీసుల సహకారం తప్పకుండా ఉంటుందని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.ఇదిలావుంటే వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్ట్‌పై హోంమంత్రి అనిత స్పందించారు. వంశీ తప్పు చేసినట్లు అన్ని ఆధారాలు ఉన్నాయని.. ఆధారాలతో వంశీని అరెస్టు చేసి పోలీసులు జైలుకు పంపారని తెలిపారు. దళితుడిని భయపెట్టి బెదిరించి వంశీ కిడ్నాప్ చేయించార న్నారు. డీజీపీ ఆఫీసు పక్కనే ఉన్న టీడీపీ ఆఫీసుపై దాడి జరిగితే కనీసం రక్షణ కల్పించలేదని అన్నారు. సీఎంను తిడితే బీపీ పెరిగి దాడి చేశారని నాడు జగన్ చెప్పాడరని.. వంశీ అరెస్టుపై నీతి కబుర్లు సత్య వర్ధన్ బ్రదర్ వచ్చి వంశీని బెదిరించి బలవంతంగా అఫిడవిట్ దాఖలు చేశారని చెప్పారని.. జగన్ తెగ బాధ పడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. గత 5 ఏళ్లు టీడీపీపై అబద్ధపు కేసులు పెట్టారని, దాడులు చేశారని గుర్తు చేశారు. 'మేము రివేంజ్ తీర్చుకోవాలని అనుకుంటే ఇన్ని నెలలు సమయం తీసుకోమని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

## మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులకుప్పలుగా మార్చారు

### -రహదారుల అభివృద్ధి కేంద్రం వేల కోట్లు

### - సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి




**నల్లగొండ, ఫిబ్రవరి 15 (హైదరాబాద్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు రాష్ట్రం మిగులు బడ్జెట్‌గా ఉందని, ఆ తరువాత అప్పులకుప్పలుగా మార్చా రని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు కేం ద్రం నిధులు కేటాయిం చడం లేదన్నది పూర్తిగా అవాస్తమన్నారు. తెలంగాణ కు ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని రేవంత్ ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో జాతీయ రహదారుల కోసం లక్షా 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. రూ. 80వేల కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. కేంద్రం నుంచి రీజనల్ రింగ్ రోడ్, మెగా టెక్స్ టైల్ పార్క్, రైల్వే కోచ్ తెచ్చామని ఉద్ఘాటించారు. శనివారం నల్గొండలో కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మూడు ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల అకాంక్షల కోసం బీజేపీ పనిచేస్తుందని అన్నారు. రూ. 7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి చేసే పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూమి పూజ చేశారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఎరువులకు సబ్సిడీ ఇస్తూ రైతులను బీజేపీ ఆదుకుంటుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కేంద్రం ఏం ఇచ్చిందని అడగడం ఫ్యాషన్‌గా మారిందని విమర్శించారు. 2014 మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను పూర్తిగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే దివాలా తీయించామని ఆరోపించారు. 11 ఏళ్లలో రూ.10 లక్షల కోట్లు రెండు పార్టీలు కలిసి అప్పులు చేశాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. అద్భుతమైన తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## పాలనపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు

### -రేవంత్ పాలనలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు

### -రిమాండ్‌లో ఉన్న లక్కినేని సురేందర్‌ని పరామర్శించిన కవిత

**ఖమ్మం, ఫిబ్రవరి15(హైదరాబాద్ న్యూస్):** సీఎం రేవంత్ పాలనలో ఓ ఒక్క వర్గం సంతోషంగా లేదని, పాలనపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఎమ్మెల్యే కవిత విమర్శించారు. ఖమ్మంలో కవిత శనివారం పర్యటించారు. ఖమ్మం సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న లక్కినేని సురేందర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. లక్కినేని సురేందర్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కట్టడి చేయాలని చూస్తున్నారని కవిత మండిపడ్డారు. రేవంత్‌వి అన్నీ దొంగ మాటలే..బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేస్తే కేసీఆర్‌ను అడ్డుకున్నట్లేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుబంధు, రైతు బీమా , పింఛన్, ఉద్యోగాలు రాలేదని మండిపడ్డారు. రేవంత్‌వి అన్నీ దొంగ మాటలేనని విమర్శించారు. 14 నెలల కాంగ్రెస్ పాలనలో దొంగహామీలే తప్ప చేసింది ఏం లేదని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఖచ్చితంగా ప్రశ్నిస్తామని అన్నారు. రేవంత్ ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదేలే అని హెచ్చరించారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా కల్పించారు. కేసులకు భయపడొద్దు, ప్రజాక్షేత్రంలో పోరాడుతూనే ఉందామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కాగా అంతకుముందు ఖమ్మం వెళు న్న ఎమ్మెల్సీ కవితకు చౌటుప్పల్‌లో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రాంత ట్రిబుల్ ఆర్ రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని కవిత అన్నారు. త్రిపుల్ ఆర్ రైతులకు గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా ఉంటానని చెప్పి.. అధికారంలోకి రాగానే రేవంత్ మాట మరిచారని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్నా త్రిపుల్ ఆర్ రైతుల సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి త్రిపుల్ ఆర్ బాధితుల విషయంలో చొరవ తీసుకోవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు.

## ఘనంగా కొనసాగుతున్న సమతా కుంభ్ ఉత్సవాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి15(హైదరాబాద్ న్యూస్):** ఆధ్యాత్మిక నగరిగా భాసిల్లుతున్న రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లోని శ్రీ రామానుజక్షేత్రంలో సమతా కుంభ్ 2025 ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు పాల్గొంటున్నారు. సమతాకుంభ్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఆరో రోజు ఉదయం సుప్రభాత గోష్ఠితో పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి. చినజీయర్‌స్వామి మార్గనిర్దేశంలో అందరూ ధ్యాన పద్ధతిని నేర్చుకున్నారు. ఆ తర్వాత అష్టాక్షరీ మంత్రజపంతో పాటు ఆరాధన కార్యక్రమాలు జరిగాయి. సేవాకాలం, శాత్తుముఱై తర్వాత భక్తులందరికీ స్వామివారు తీర్థం అందజేశారు.

## ఏప్రిల్ 1 నుంచి కొత్త పింఛన్ విధానం

**హైదరాబాద్, ఫిబ్రవరి15(హైదరాబాద్ న్యూస్):** కేంద్రం ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త పెన్షన్ విధానం అమలుకు కసరత్తు పూర్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఇక పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు యూపీఎస్ పథకం అమలు కానుంది. ఈ పథకం ఇప్ప టికే ఎన్పీఎస్ లో ఉన్న ఉద్యోగులకూ వర్తిస్తుంది. ఇది పాత పెన్షన్ పథకం, జాతీయ పెన్షన్ వ్యవస్థ రెండింటి ప్రయోజనాలను కలిపి యూపీఎస్‌గా రూపకల్పన చేసారు. ఇప్పుడు ఉద్యోగులు దీని నుంచి పెన్షన్ పొందుతున్నారు. యూపీఎస్ అనేది ప్రభుత్వ కొత్త పథకం. జనవరి 24న ప్రభుత్వం యూపీఎస్ ను అధికారికంగా నోటిఫై చేసింది. ఎన్పీఎస్ కిందకు వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ యూపీఎస్ పథకం వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేసారు. వాజ్‌పేయి హయాంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పీఎస్‌ను ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో పాత పెన్షన్ పథకం, ఎన్పీఎస్ ప్రయోజనాలను కలిపి తాజాగా యూపీఎస్‌గా రూపొందించారు. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు చివరిగా వారు తీసుకున్న జీతంలో 50% పెన్షన్‌గా అందిస్తుంది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం, కుటుంబ పెన్షన్, ఏకమొత్తం చెల్లింపు వంటి ప్రయోజనాలు అందుతాయి. ఎన్పీఎస్ కింద ఉన్న ఉద్యోగులకు సైతం యూపీఎస్ ఎంచుకునే అవకాశం ఉంటుంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా యూపీఎస్ కింద ప్రయోజనాలను అందిస్తారు. యూపీఎస్ కింద ఉద్యోగి మరణించిన తర్వాత, పెన్షన్‌లో 60% అతని కుటుంబానికి కుటుంబ పెన్షన్‌గా ఇస్తారు.

## రాష్ట్రంలో ఊపందుకున్న మద్యం అమ్మకాలు

### -డిమాండ్ తగ్గట్టుగా బీర్ల ఉత్పత్తి..




**హైదరాబాద్, ఫిబ్రవరి15 (హైదరాబాద్ న్యూస్):** రాష్ట్రంలో మద్యం అమ్మకాల జోరు ఊపందుకుంది. రోజురోజుకూ ఎండలు మండిపో తున్నాయి. మరోవైపు పెళ్లిళ్లు, శుభకార్యాల సీజన్.. దీంతో రాష్ట్రం లో బీర్ల అమ్మకాలు పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ వర్గాలు చెబుతున్నా యి. ఈమేరకు డిమాండ్ కు తగ్గట్లు బీర్ల కంపెనీలు ఉత్పత్తిని పెంచేశాయి. డిమాండ్ కు తగ్గట్లు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. రాష్ట్రంలో మొత్తం 13 సంస్థలు బీర్లను తయారు చేస్తుండగా.. నాలుగు కంపెనీల్లో మూడు షిఫ్టుల్లోనూ తయారీని వేగవంతం చేశారు. ఒక్కో కంపెనీ రోజుకు 2 లక్షల బీర్లను తయారు చేసి డిపోలకు సరఫరా చేసేలా ప్రణాళికలు వేసుకున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కువశాతం బీర్లు తయారు చేసే కంపెనీ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్. అయితే ఈ కంపెనీ సహా మొత్తం 13 కంపెనీలు రోజుకు సగటున 1.5 లక్షల నుంచి 2 లక్షల కాటన్ల బీర్లను డిపోలకు సప్లయ్ చేసే విధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నాయి. సంబంధిత రుసుములు కూడా చెల్లించాయి. సాధారణ రోజుల్లో రోజుకు రెండు షిఫ్టుల్లో మాత్రమే బీర్లను తయారీ చేస్తుంటారు. అయితే ప్రస్తుతం డిమాండ్ పెరిగింది. దీంతో మూడు షిఫ్టుల్లో పనులు నిర్వహిస్తున్నాయి. వీటిలో కింగ్‌ఫిషర్ సహా వివిధ బ్రాండ్లకు చెందిన బీర్లు సప్లయ్ అవుతున్నాయి. ఇలా ఆయా కంపెనీల నుంచి ప్రతి రోజు సగటున లక్షన్నర కాటన్ల బీర్లు 19 డిపోలకు చేరుతున్నాయి. మరోవైపు ఇటీవల బీర్ల ధరలను 15 నుంచి 20శాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పెరిగిన మద్యం ధరలు ఈనెల 11 నుంచే అమల్లోకి వచ్చాయి. ధరల పెంపు వల్ల ఏడాదికి రూ.2వేల కోట్లు ఆదాయం వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# జీరో గ్రావిటీ నుంచి గ్రావిటీకి సునీత విలియమ్స్

### -భూమ్మీదకు వచ్చిన తరవాత ఆనేక ఆరోగ్య సమస్యలు

### -వెల్లడించిన మరో ఆస్ట్రోనాట్ బుచ్ విల్మోర్



**న్యూయర్క్,ఫిబ్రవరి15(హైదరాబాద్ న్యూస్):** అనుకోని పరిస్థితుల్లో అంతరిక్ష కేంద్రంలో ఉండిపోవాల్సి వచ్చిన ఇద్దరు నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూమ్మీదకు చేరుకున్నాక ప్రత్యేక పరిస్థితుల్లో ఉండాల్సి ఉంటుంది. వారి దేహం సాధారణ స్థితికి రావడానికి కొంత సమయం పడుతుందని నాసా నిపుణులు తెలిపారు. ఇప్పటికే వారి తిరుగు ప్రయాణం దాదాపు ఖరారైంది. ఎనిమిది నెలల ఎదురుచూపుల తర్వాత.. మార్చి 19న వారు భూమి మీదకు బయల్దేరనున్నారు. జీరో గ్రావిటీ నుంచి గురుత్వాకర్షణ కలిగిన భూ వాతావరణంలోకి రానున్న వారికి సమస్యలు తప్పవని అంటున్నారు. వారి దేహం మొత్తం చిక్కి శల్యమైనట్లుగా మారింది. వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు చేయాల్సి ఉంటుంది. ఇదేగాకుండా అంతరిక్షంలో ఎక్కువ కాలం ఉండటం కూడా వారి ఆరోగ్య పరిస్థితిపై ప్రభావం చూపుతుంది. ఒక వ్యోమగామి అంతరిక్షంలోకి ప్రవేశించిన వెంటనే శరీరం స్పేస్ ఎనీమియాకు గురవడం మొదలవుతుందని నాసా నివేదిక చెబుతోంది. ఎర్రరక్తకణాలను నాశనం చేయడం ద్వారా మైక్రోగ్రావిటీ పరిస్థితుల్లో శరీరం ఆక్సిజన్ అవసరాలను తగ్గించుకుంటుంది. శరీరంలో సమతుల్యతను కాపాడే క్రమంలో వాటి సంఖ్య తగ్గిపోతూ ఉంటుంది. దాంతో అలసట, నిస్సత్తువ, శారీరక, మానసిక పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపించొచ్చు. అలాగే గుండె పనితీరు దెబ్బతినే అవకాశమూ ఉంది. ఎముకల సాంద్రత తగ్గిపోతుంది.అందుకే వారు తిరిగి వచ్చాక పెన్సిల్ లేపినా వర్కౌట్ చేసినట్టే ఉంటుంది. ఈవిషయాన్ని విల్మోర్ మీడియాకు వెల్లడించారు. 'గ్రావిటీలో చాలా ఇబ్బందిగా అనిపిస్తుంది. భూమిపై పరిస్థితులకు సర్దుకుపోయే క్రమంలో అసౌకర్యంగా ఉంటుంది. శరీరమంతా భారమైన భావన కలుగుతుంది. పెన్సిల్ ఎత్తినా వర్కౌట్‌తో సమానమవుతుందని విల్మోర్ వెల్లడించారు. స్పేస్‌లో తెలియాడుతూ ఉండే వ్యోమగాములు.. భూమి మీదకు వచ్చిన 24 గంటల్లో ఆ ప్రత్యేక అనుభూతికి దూరమవుతూ ఉంటారు. బోయింగ్ క్రూ ఫ్లైట్ టెస్ట్‌లో భాగంగా నాసా గత జూన్‌లో ఈ ప్రయోగాత్మక పరీక్ష చేపట్టింది. అయితే వారంలోగా వ్యోమగాములు భూమి పైకి తిరిగి రావాల్సిఉంది. కానీ, ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ యాత్రలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వాహక నౌక థ్రస్టర్లలో లోపాలు తలెత్తటంతో పాటు హీలియం లీకేజీ సమస్యగా పరిణమించింది. దీంతో అందులో ప్రయాణించడం సురక్షితం కాదని నాసా తేల్చింది. దాంతో ఎనిమిది నెలలుగా వారు అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ వ్యోమనౌకలో వారు తిరిగి భూమి మీదకు బయల్దేరనున్నారు. వారు చేరుకున్న తరవాత పరిస్థితులు అధ్యయనం చేస్తారు.

# పది పరీక్షల నిర్వహణకు పటిష్ట భద్రత

### -పరీక్షా సెంటర్ల వద్ద 8వేలకు పైగా సీసీ కెమెరాలు

### -40 మంది సిబ్బందితో కమాండ్ సెంటర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (హైదరాబాద్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో వచ్చే నెల 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పరీక్షల్లో పారదర్శ కత కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాట్లు చేస్తున్న పరీక్ష కేంద్రాల్లో 8 వేలకిపైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళికి వివరించారు. ఇప్పటికే ప్రారంభమైన ఇంటర్ ప్రయోగ పరీక్షలపై పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందనీ, వాటిని బోర్డులోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా కఠినమైన నిఘా ఉంటుందని వివరించారు. దేశ వ్యాప్తంగా ఉన్న విద్యా వ్యవస్థలకు ఇదొక ఉదాహరణగా నిలుస్తుందని ఆయన వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలలో ఏర్పాటు చేసిన 8 వేలకి పైగా కెమెరాలను పర్యవేక్షించ డానికి 40 మంది సిబ్బందితో ఓ కమాండ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్చి 5 నుంచి 25 వరకు జరగనున్న సమయంలో పారద ర్శకత, సమగ్రత, భద్రతను నిర్ధారించడం ఈ నిఘా వ్యవస్థ ప్రధాన లక్ష్యం. ఈ మేరకు విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు, జ్యోత్స్నారెడ్డి పరీక్ష కేంద్రాల్లో కెమెరా వ్యవస్థ పనితీరును పరిశీలించారు. ఇంటర్ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడకుండా లీకేజీలను నివారించడానికి, పరీక్ష మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండేలా ఏకకాలంలో పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తుంది. ఎస్ఎస్‌సీ హిందీ ట్రాన్స్‌లేటర్స్ పేపర్ 1 ఫలితాలు వచ్చేశాయ్.. ఎంత మంది క్వాలిఫై అయ్యారంటే? స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన కంబైన్డ్ హిందీ ట్రాన్స్‌లేటర్స్ పరీక్ష ఫలితాలు తాజాగా విడుదల య్యాయి. ఈ మేరకు కమిషన్ ప్రకటనను జారీ చేసింది. కంబైన్డ్ హిందీ ట్రాన్స్‌లేటర్స్ (పేపర్-1) పరీక్ష డిసెంబర్ 9న దేశవ్యాప్తంగా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్ష ద్వారా మొత్తం 312 ఖాళీలు భర్తీ చేయనున్నారు. పేపర్ 1లో క్వాలిఫై అయిన వారికి పేపర్2 (డిస్క్రిప్టివ్) పరీక్షకు హాజరు కావడానికి అవకాశం ఉంటుంది. పేపర్‌లో మొత్తం 21 45 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్ట్ చేసినట్లు కమిషన్ వెల్లడించింది.

# మోసపూరిత కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

### -ప్రధాని మోదీ వర్గానికి.. కాదు.. ప్రజలందరినీ మనిషి

### -ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్



**సిద్దిపేట, ఫిబ్రవరి15(హైదరాబాద్ న్యూస్):**కాంగ్రెస్ మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని బీజేపీ రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ బోర్డ్ మెంబర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కులంపై సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ బోర్డ్ మెంబర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్ అన్నారు. సిద్దిపేటలో లక్ష్మణ్ పర్యటించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. మోదీ ఒక వర్గానికి, సమాజానికి చెందిన వారు కాదు.. ప్రజలందరి మనిషి. ప్రపంచ ఖ్యాతి కలిగిన వ్యక్తి అని తెలిపారు. మోదీపై గతంలో రాహుల్ గాంధీ కూడా ఇలాగే అవాకులు, చెవాకులు పేలారని అన్నారు. రాహు ల్‌కు పట్టిన గతే రేవంత్ కు పట్టడం ఖాయమని హెచ్చరిం చారు. మోదీని విమర్శిస్తే, పేరు వస్తుందని రేవంత్ అనుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన తప్పుల తడకగా మారిం దని విమర్శించారు. మైనా రిటీ బుజ్జగింపు రాజకీయా లకు నిదర్శనం మైనార్టీల తో కూడిన బీసీ కుల జాబితా అని చెప్పారు. ముస్లింలను బీసీలో చేర్చి..ఓట్ల కోసం పాకులడుతున్నారని మండిపడ్డారు. మత ప్రాతపదికన రిజర్వేషన్లను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించదని చెప్పారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన గ్యారెంటీలకు తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రజలు నిరాశతో ఉన్నారని చెప్పారు. మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్‌గా భావించి ప్రభుత్వానికి కళ్లెం వేయాలని అన్నారు. మేధావులు ఆలోచన చేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని లక్ష్మణ్ అన్నారు. రేవంత్ రెడ్డిను చూసి సమాజం తల దించుకుంటోందని విమర్శించారు. 20 మ్యాచ్ ఆడిన కేసీఆర్‌కు పట్టిన గతే.. రేవంత్‌కూ పడుతుందని మండిపడ్డారు. 15 ఏళ్లల్లో ఢిల్లీలో మూడు సార్లు రాహుల్ డకౌట్ అయ్యారని విమర్శించారు. మోదీ తినే ఆహారాన్ని, వేసుకునే బట్టలను విమర్శిస్తారా అని ప్రశ్నించారు. తెలంగాణకు మోదీ వేల కోట్ల నిధులు ఇస్తున్నా.. ఇన్ని విమర్శలా చేస్తారా అని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆసక్తిరేపుతున్న సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన

### -స్థానిక సంస్థల ఎన్నికలు, మంత్రివర్గ విస్తరణపై రాహుల్‌గాంధీతో చర్చలు



**హైదరాబాద్, ఫిబ్రవరి15(హైదరాబాద్ న్యూస్):** తెలంగాణ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ పార్టీ అధినాయకత్వంతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో పాటుగా.. మంత్రివర్గ విస్తరణ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పైనా రేవంత్ పార్టీ ముఖ్య నేత రాహుల్ తో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఆరుగురికి అవకావం పైనా ప్రతిపాదలు కోరారు. ఇక, టీపీసీసీకి కొత్త ఇంఛార్జ్ రావటంతో.. పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యల పైన నిర్ణయాలు తీసుకున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీ పర్యటన ఆసక్తి కరంగా మారింది. తెలంగాణ కాంగ్రెస్ కు కొత్త ఇంఛార్జ్ ను నియ మిస్తూ ఏఐసీసీ నిర్ణయం తీసుకుంది. తక్కవ కాలంలోనే తెలంగాణ పార్టీ ఇంఛార్జ్ ల మార్పు రాజకీయంగా చర్చకు కారణమవుతోంది. ఇప్పుడు నూతన బాధ్యతలను మీనాక్షి నటరాజన్ కు అప్పగించారు. రాహుల్ టీం లో కీలకంగా ఉన్న మీనాక్షికి తెలంగాణ బాధ్యతలు అప్పగించటం ద్వారా రాష్ట్రంలో వ్యవహారాల పైన పార్టీ హైకమాండ్ మూడ్ ఏంటనేది స్పష్టం అవుతోంది. ఇదే సమయంలో ఢిల్లీ నుంచి వచ్చిన పిలుపు మేరకు సీఎం రేవంత్ పార్టీ అగ్ర నాయకత్వంతో సమావేశం అవుతున్నారు. ఈ భేటీలో కీలక అంశాల పైన చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతుండగా.. ఇప్పుడు ఆమోదం దిశగా చర్చ జరుగుతోందని సమాచారం. కులగణన పూర్తి చేయటంతో సూర్యాపేటలోనూ.. గద్వాల్ లోనూ ఏప్రిల్ నూ సభలు ఏర్పాటు చేయాలని రేవంత్ భావిస్తున్నారు. ఈ సభలకు రాహుల్‌గాంధీని ఆహ్వానించనున్నారు. ఇక.. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల పూర్తి చేసిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై తీసుకున్న నిర్ణయాలను పార్టీ నాయకత్వానికి వివరించనున్నారు. మంత్రివర్గ విస్తరణకు ఈ సారి ఆమోదం లభిస్తుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. మంత్రివర్గంలో ఎవరికి అవకాశం ఇవ్వాలనే అంశం పైన సామాజిక సమీకరణాల ఆధారంగా తుది జాబితా ఖరారు చేయనున్నారు. అదే విధంగా నామినేటెడ్ పదవుల భర్తీ పైన చర్చించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కు ముందే నామినేటెడ్ పదవులు భర్తీ చేయటం ద్వారా పార్టీలో జోష్ వస్తుందని భావిస్తున్నారు. అందులో భాగంగా ఈ పదవుల ఖరారు పైన నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.


## పారిశ్రామికవేత్త జనార్దన్‌రావు హత్య కేసులో కొనసాగుతున్న విచారణ



**హైదరాబాద్, ఫిబ్రవరి15(హైదరాబాద్ న్యూస్):** పారిశ్రామికవేత్త వెలమాటి చంద్రశేఖర్ జనార్దన్ రావు హత్య కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్న కీర్తి తేజను రెండో రోజు పంజాగుట్ట పోలీసులు విచారిస్తున్నారు. తాత జనార్దన్ రావును 72 సార్లు కత్తితో పొడిచి హత్య చేశాడు నిందితుడు. మొదటిరోజు విచారణలో భాగంగా పోలీసులకు కీర్తి తేజ సహకరించలేదని తెలుస్తోంది. హత్యకు దారి తీసిన పరిస్థితులపై పోలీసులు ఎంత ప్రశ్నించినా నోరు మెదపలేదని సమాచారం. ఈరోజు ఘటనాస్థలికి తీసుకుని వెళ్లి సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రెండో రోజు విచారణలో భాగంగా కీలక విషయాలు వెలుగు చూసే అవకాశం ఉన్నట్లు సమాచారం. మొదటి రోజు విచారణలో కీర్తి తేజ పోలీసులకు సహకరించకపోవడం, డొంకతిరుగుడు సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. హత్యకు దారి తీసిన పరిస్థితులపై కీర్తి తేజ నోరువిప్పని పరిస్థితి. ఎక్కడైతే తాత జనార్దన్ రావును అతికిరాతకంగా దాదాపు 72సార్లు కత్తితో పొడిచి హత్య చేశాడో ఆ ప్రాంతంలో నిందితుడు కీర్తి తేజను తీసుకెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసే అవకాశం ఉంది. అయితే అమెరికాలో ఉన్న సమయంలో కీర్తి తేజ డ్రగ్స్‌కు బానిసయ్యారని, హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత తల్లి డిఅడిక్షన్ సెంటర్‌కు తీసుకెళ్లి అతడికి కౌన్సిలింగ్ ఇప్పించినప్పటికీ తీరు మారలేదు. అయితే ఇక్కడ కూడా డ్రగ్స్‌కు అలవాటు పడ్డాడా, మద్యం మత్తులో కిరాతకానికి ఒడిగట్టాడా అనే అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ జరపనున్నారు పోలీసులు. ఇప్పటికే కీర్తి తేజకు సంబంధించిన కుటుంబసభ్యుల స్టేట్‌మెంట్‌లను కూడా రికార్డు చేశారు. వారిచ్చిన ఫిర్యాదుపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నారు. శనివారం సీన్ రీకన్‌స్ట్రక్షన్ తర్వాత మరిన్ని విషయాలు బయటపడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా.. ప్రముఖ పారిశ్రామి కవేత్త జనార్దన్ రావు.. సొంత మనవడి చేతిలోనే అతి దారుణంగా హత్యకు గురవడం రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. వెల్జాన్ గ్రూపు సంస్థల అధినేత అయిన జనార్దన్ రావును మనవడు కీర్తి తేజ దారుణంగా 72సార్లు కత్తితో పొడిచి హత్య చేశాడు. ఆస్తి గొడవల కారణంగానే హత్య జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల కంపెనీలో డైరెక్టర్ పోస్టును ఓ మనవడికి ఇచ్చారు జనార్దన్. తనకు కూడా డైరెక్టర్ పోస్టు కావాలని కీర్తితేజ పట్టుబట్టగా అందుకు ఆయన నిరాకరిం చాడు. కీర్తి తేజ ఉన్న చెడు వ్యసనాల కారణంగా డైరెక్టర్ పోస్టు ఇచ్చేందుకు జనార్దన్ రావు అంగీకరించలేదు. దీంతో కోపంతో రగిలిపోయిన కీర్తి తేజ తాత అని చూడకుండా జనార్దన్ రావు కత్తితో దాదాపు 72 సార్లు పొడిచాడు.. అంతేకాకుండా అడ్డుగా వచ్చిన తల్లిపై కూడా 12సార్లు కత్తితో దాడి చేశాడు. వెంటనే కుటుంబసభ్యులు అక్కడకు చేరుకుని అప్పటికే తీవ్రంగా గాయపడిన జనార్దన్ రావు మృతిచెందగా.. గాయాలపాలైన తల్లిని ఆస్పత్రికి తరలించారు కుటుంబసభ్యులు. కీర్తి తేజను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు.

## 42 లక్షల మందికి బోర్డు పరీక్షలు..

### భారత్‌తో సహా 27 దేశాల్లో షురూ..



**హైదరాబాద్, ఫిబ్రవరి15(హైదరాబాద్ న్యూస్):** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ దేశవ్యాప్తంగా 2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి, 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15న నుంచి ప్రారంభమయ్యాయి. మొత్తం 42 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాస్తున్నారు. భారత్ సహా 27 దేశాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. పదో తరగతి పరీక్షలు మార్చి 18వ తేదీ వరకు, 12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. తొలిరోజు పదో తరగతి ఇంగ్లిష్ సబ్జెక్టు, 12వ తరగతికి ఆంత్రప్రెన్యూర్‌షిప్ సబ్జెక్టుల పరీక్షలు జరిగాయి. నేటి నుంచి ఆయా తేదీల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఇక తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు. తెలంగాణ నుంచి పదో తరగతి విద్యార్థులు సుమారు 50 వేల మంది, 12వ తరగతి విద్యార్థులు దాదాపు 10 వేల మంది పరీక్షలకుపైగా విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 80 శాతం మంది విద్యార్థులు గ్రేటర్ హైదరాబాద్‌లోనే ఉన్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పదో తరగతి విద్యార్థులు దాదాపు 40 వేలు, 12వ తరగతి విద్యార్థులు 12 వేల మంది వరకు ఉన్నారు. కాగా ఇప్పటికే సీబీఎస్ఈ ప్రాక్టికల్ పరీక్షలు జనవరిలో ముగియగా.. 10వ తరగతి, 12వ తరగతికి సంబంధించిన థియరీ పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభమయ్యాయి. ప్రాక్టికల్/ప్రాజెక్ట్/ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు సంబంధించి మార్కులను అప్‌లోడ్ చేసేటప్పుడు పాఠశాలలు కొన్నిసార్లు తప్పులు చేస్తున్నాయని, ఈ సారి ఈ విధమైన తప్పులు చోటు చేసుకోకుండా.. ఆయా పాఠశాలలకు ప్రాక్టికల్, ప్రాజెక్ట్, అంతర్గత మూల్యాంకనం, థియరీ పరీక్షలను సజావుగా నిర్వహించడంలో సహాయపడటానికి సబ్జెక్టుల జాబితా సమాచారం వివరాలను కూడా బోర్డు ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. కామన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్టు (సీమ్యాట్) 2025 తుది ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీయే) విడుదల చేసింది. మొత్తం 74,012 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 63,145 అంటే 85.32 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. జనవరి 31వ తేదీన ప్రాథమిక కీ విడుదలైంది. జనవరి 2 వరకు అభ్యంతరాలు స్వీకరించింది. పరీక్ష రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో అప్లికేషన్ నెంబరు, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా జనవరి 25న 107 నగరాల్లో రెండు షిఫ్టుల్లో ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే.

## సేవాలాల్ మార్గం ఆచరణీయం

### -జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు

**అమరావతి,ఫిబ్రవరి15(హైదరాబాద్ న్యూస్):** సంత్ సేవాలాల్ ఎపిలో పుట్టినా.. ఇతర రాష్ట్రాల్లో ఎక్కువ సేవ చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మహాత్మగాంధీ కంటే ముందే సంత్ సేవాలాల్ అహింస పాటించారని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో చంద్రబాబు పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ అహింస సిద్ధాంతం బోధించారని తెలియజేశారు. ఈనాడు మనం ఆచరిస్తున్న ఆర్థిక విధానాలు ఆయన అప్పుడే బోధించారని, సంత్ సేవాలాల్ మార్గంలో ప్రయాణిస్తే అందరికి మేలు జరుగుతుందని సిఎం చెప్పారు. అందరి మనోభావాలను కాపాడుతూనే కూటమి సర్కారు పనిచేస్తుందని, పేదలు, ప్రత్యేకంగా గిరిజనులు సేవ చేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందని వెల్లడించారు. గిరిజనుల్లోని వెనుకబాటును తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిరిజన చట్టాలను కూటమి ప్రభుత్వం కాపాడుతుందని పేర్కొన్నారు. వెల్త్, హెల్త్, హ్యాపీ అనే సిద్ధాంతాలతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, తండాల నుంచి ఎంతో మందిని రాజకీయంగా ప్రోత్సహించామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## వైసిపి నుంచి భారీగా వలసలు

### టిడిపిలో చేరిన పదిమంది తుని కౌన్సిలర్లు

### కండువా కప్పి ఆహ్వానించిన మాజీమంత్రి యనమల

**కాకినాడ, ఫిబ్రవరి 15(హైదరాబాద్ న్యూస్):** జిల్లాలో వైసీపీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఒక్కొక్కరుగా వైసీపీని వీడుతూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి షాక్ ఇస్తున్నారు. ఇప్పటికే తుని పట్టణానికి చెందిన ముగ్గురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరగా.. అదే పార్టీకి చెందిన మరో 10 మంది కౌన్సిలర్లు తాజాగా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో మొత్తం 13 మంది కౌన్సిలర్లు వైసీపీకి గుడ్ బై చెప్పినట్లయ్యింది. వీరందరికీ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. త్వరలో తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఒక్కసారిగా ఇంత మంది పార్టీని వీడడంపై జిల్లాలో ఇప్పుడు పెద్దఎత్తున చర్చ నడుస్తోంది. జిల్లాకు చెందిన మరికొంతమంది ముఖ్య నేతలు సైతం కూటమిలోని ఏదో ఒక పార్టీలో చేరేందుకు చూస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, గతేడాది జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైన సంగతి తెలిసిందే. అప్పట్నుంచి వైఎస్ జగన్ తాడేపల్లి ప్యాలెస్‌కు పరిమితం అయ్యారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైసీపీ శ్రేణులు కూటమి వైపు చూస్తున్నారు. మరోవైపు ఎన్నికల్లో ఘోర ఓటమి, జగన్ తీరుపైనా నేతలు, కార్యకర్తల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిపోతోంది. దీంతో చాలా మంది నేతలు ఆయనకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఏపీ మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని సైతం టీడీపీలో చేరారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఆళ్ల నానికి టీడీపీ కండువా కప్పిన సీఎం చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. ఏలూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఉన్న ఆయన మూడు నెలల క్రితమే వైసీపీకి రాజీనామా చేసి తాజాగా టీడీపీ గూటికి చేరారు.

## రుషికొండ కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపు

### -అధికారుల తీరుపై మండిపడ్డ మంత్రి పయ్యావుల



**అమరావతి,ఫిబ్రవరి15 (హైదరాబాద్ న్యూస్):** రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపు వ్యవహారంపై ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు ఎందుకు చెల్లించా రంటూ ఆర్థిక శాఖ ఉన్నతాధి కారులపై మండిపడ్డారు. దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశించా రు. అదే సంస్థ చేపట్టిన వేరే పనులకు బిల్లులు చెల్లించినట్లు అధికారులు వివరణ ఇచ్చారు. వేరే బిల్లులైనా సరే.. ఎందుకు చెల్లించారని అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో దీని గురించి చెప్పినా.. వినకుంటే ఎలా అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈ కాంట్రాక్టర్‌కు ఏయే పనులకు బిల్లులు చెల్లించారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. చెల్లింపుల కోసం ఎవరైనా సిఫార్సు చేశారా? సొంత నిర్ణయమా? అంటూ ప్రశ్నించారు. ఆ కాంట్రాక్టర్ చేపట్టిన ఏ పనులకైనా ఇకపై చెల్లింపులు చేయొద్దని మంత్రి స్పష్టం చేశారు. సీఎం లేదా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. రుషికొండపై జగన్ సర్కార్ చేపట్టిన నిర్మాణాలపై ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. గత ప్రభుత్వం రుషికొండ ప్యాలెస్ నిర్మాణాలు చేపట్టడంతో మరోసారి ఇది హాట్ టాపిక్ అయ్యింది. అయితే రుషికొండ ప్యాలెస్ నిర్మాణ కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపు వ్యవహారంపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ (ఖజాజీలబ్గీ÷జీ ఐ।బరజీల) సీరియస్ అయ్యారు. రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టర్‌కు ఎందుకు బిల్లులు చెల్లించారని ఆర్థిక శాఖ ఉన్నతాధికారులపై పయ్యావుల మండిపడ్డారు. రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టర్‌కు బిల్లులు ఎందుకు చెల్లించారో వివరణ ఇవ్వాలని మంత్రి పయ్యావుల ఆదేశాలు జారీ చేశారు. రుషికొండ ప్యాలెస్ నిర్మాణ పనుల బిల్లులను చెల్లించలేదని అధికారులు వెల్లడించారు. ఇకపై ఆ కాంట్రాక్టర్ చేపట్టిన ఎలాంటి పనులకైనా సరే బిల్లులు చెల్లించవద్దని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు లేదా తన దృష్టికి తీసుకు రాకుండా బిల్లుల చెల్లింపులు జరిపితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఏ లెక్కన 42శాతం రిజర్వేషన్లు ఇస్తారు



**ఖమ్మం, ఫిబ్రవరి15 (హైదరాబాద్ న్యూస్):** బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణమని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందని తెలిపారు. అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లీంలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లీంలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లీంల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లీంల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దని సూచించారు.గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయపెట్టలేదని, దాన్ని కూడా వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తేల్చుకోగలుగుతారని తెలిపారు. సర్వే లో పాల్గొని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, రీ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలని , టోల్ ఫ్రీ నెంబరులో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. 2014 సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తేలిన జనాభా ప్రకారం నిధులు ఖర్చు చేసుకున్నామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ ఉంటే అభివృద్ధిలో భారత్ ఎప్పుడో అమెరికాను దాటిపోయేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ జాగృతి సంస్థ బీసీలకు న్యాయం కోసం పోరాటం చేస్తుందని, సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని చెప్పారు. జాగృతి పోరాటాల వల్లనే అసెంబ్లీలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు, బతుకమ్మ పండగకు రాష్ట్ర హోదా సాధ్యమయ్యిందని గుర్తు చేశారు.

# ఓర్వకల్లుకు ఆనాడే ఉయ్యాలవాడ పేరు ఖరారు

**-ఇప్పుడు కొత్తగా బాబు ఉయ్యాలవాడ పేరుతో డ్రామా**

**-మండిపడ్డ వైసిపి ప్రతినిధి పుత్తా శివశంకర్ రెడ్డి**



**అమరావతి,ఫిబ్రవరి15(హైదరాబాద్ న్యూస్):** ఓర్వకల్లు విమానాశ్రయానికి 'ఉయ్యాలవాడ' పేరు అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న డ్రామాలతో ఆయన ప్రచార పిచ్చి పీక్కు చేరుకుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ రెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కర్నూలులోని ఓర్వకల్లు విమానాశ్రయానికి నాలుగేళ్ల క్రితమే నాటి సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారికంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టారని గుర్తు చేశారు. ఈ విషయం కూడా తెలుసుకోకుండా సీఎం చంద్రబాబు ఈ అంశంపై మాజీ సీఎం వైఎస్ జగన్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు.. రెడ్డి సంఘం ప్రతినిధుల పేరుతో కొందరిని పిలిపించుకుని వారితో ఒక వినతిపత్రం తీసుకున్నారు. సదరు సంఘం ప్రతినిధులు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్‌కు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని, గతంలో ఈ మేరకు సీఎంగా పనిచేసిన వైఎస్ జగన్ హామీ ఇచ్చి విస్మరించారంటూ చంద్రబాబుకు విన్నవించుకున్నారు. వెంటనే చంద్రబాబు చాలా అన్యాయం జరిగింది.. ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ కు ఉయ్యాలవాడ పేరును పెడతానంటూ హామీ ఇచ్చేశారు. ఇదంతా కూడా నిత్యం చంద్రబాబుకు వంతపాడే ఎల్లో మీడియా పత్రికలో పెద్ద ఎత్తున ప్రచురించారు. నిత్యం వైఎస్ జగన్‌పై బురద చల్లాలనే లక్ష్యంతో పనిచేస్తున్న చంద్రబాబు తాజాగా ఓర్వకల్లు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు అంటూ చేసిన హంగామా ఆయన దిగజారుడు రాజకీయాలకు అద్దం పడుతోంది. గతంలోనే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ ఎయిర్ పోర్ట్‌కు ఉయ్యాలవాడ పేరును ప్రకటించడంతో పాటు, అధికారికంగా ఉత్తర్వులు జారీ జారీ చేసింది. రాష్ట్ర ప్రజలందరికీ ఈ విషయం తెలుసు. మార్చి 25, 2021న ఏపీ సీఎంగా వైఎస్ జగన్ ఓర్వకల్లు ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేస్తూ విమానాశ్రయానికి బ్రిటీష్ వారిపై పోరు సల్పిన మహనీయుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును పెడుతున్నట్టు బహిరంగ సభలో ప్రకటించారు. దీనిని అన్ని ప్రముఖ మీడియా సంస్థలు ప్రముఖంగా ప్రచురించాయి. అంతేకాకుండా దీనిపై మే 16, 2021న నాటి వైయస్ జగన్ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ నెంబర్ 21ని విడుదల చేసింది. వాస్తవానికి రాష్ట్రంలో కేవలం 6 విమానాశ్రయాలుంటే నాలుగోసారి ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబుకి వాటి పేర్లు కూడా తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉంది. స్వాతంత్ర కాంక్షను ప్రజల్లో రగిలించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును ఓర్వకల్లు విమానాశ్రయంకు పెట్టి నాలుగేళ్లు అయ్యిందని తెలిసి కూడా తెలియనట్లు వ్యవహరించడం చంద్రబాబుకే చెల్లింది. చివరికి తన ప్రచార యావ, వైఎస్ జగన్‌పై విషప్రచారం చేయాలనే ఉద్దేశ్యంతో మహనీయుల పట్ల కూడా అగౌరవంగా వ్యవహరించిన చంద్రబాబు.. ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఎప్పుడైనా జాతికి మార్గదర్శకులుగా వ్యవహరించిన మహనీయుల విషయంలో స్పందించే సమయంలో వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని, ముఖ్యమంత్రి హోదాకు ఉన్న గౌరవాన్ని దిగజార్చకూడదని సూచిస్తున్నాం అని అన్నారు.

# తప్పుచేసిన వారిని వదిలే ప్రసక్తి లేదు

**-గంజాయి సహా మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం**

**-రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసేవారిపై కఠిన చర్యలు**

**-నెల్లూరు పర్యటనలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు**



**నెల్లూరు,ఫిబ్రవరి15(హైదరాబాద్ న్యూస్):** రాష్ట్రంలో తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గంజాయి సహా మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు ఆయన చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా సహా ఇతర నేరాలకు పాల్పడిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కందుకూరు మండలం దూబగుంటలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానికులతో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి. పరిసరాలు శుభ్రంగా ఉండేందుకు అందరూ శ్రమించాలి. ఏపీని స్వచ్ఛాంధ్ర చేయాలని సంకల్పించాం. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలి. స్వచ్ఛమైన ఆలోచనలు చేస్తేనే రాష్ట్రానికి మేలు జరుగుతుంది. నేరస్థుల పట్ల కఠినంగా ఉంటాం. ఆడబిడ్డల జోలికి వచ్చిన వారిని వదిలేది లేదు. గంజాయి ఉత్పత్తి చేస్తే ఉపేక్షించం. గంజాయి రవాణాదారులపై ఉక్కుపాదం మోపుతున్నాం. గత ప్రభుత్వంలో చెత్తపైనా పన్ను వేసి ప్రజలను వేధించారు. ప్రస్తుతం చెత్తను పునర్వినియోగం చేసేందుకు యోచిస్తున్నాం. చెత్త నుంచి సంపద సృష్టికి ప్రయత్నిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌ను వైసీపీ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చింది. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతుంది. ఏపీలో 50 శాతం పచ్చదనం పెంచేందుకు కృషి చేస్తున్నాం. ప్రతినెలా పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33 వేలకోట్ల పెన్షన్లు ఇస్తున్నాం. గత ఐదేళ్లుగా రోడ్లపై ట్టటెడు మట్టి కూడా వైసీపీ సర్కార్ వేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలన్నీ పూడ్చి వేశాం. కేవలం 8 నెలల్లోనే ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. దీపం పథకం కింద మహిళలకు ఉచిత సిలిండర్లు ఇస్తున్నాం. ప్రజల కోసం ఇంకా ఎంతో చేయాలని ఉంది. ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదనే.. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. సెల్‌ఫోన్ ద్వారానే సేవలు పొందేలా ఏర్పాట్లు చేశాం. ఒక్క మెసేజ్ పెడితే చాలు సర్టిఫికెట్ వచ్చేస్తుంది. యువత ఉద్యోగం చేయడం కాదు.. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. ఎన్టీఆర్ హయాంలో మండల వ్యవస్థలు తీసుకువస్తే.. ప్రస్తుతం ప్రజల వద్దకే పాలన మేము తీసుకొచ్చామని' చెప్పారు. కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు.'పట్టణాల్లో 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. అక్టోబరు 2 నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్‌శాఖకు అప్పగించాం. పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒకరోజు కేటాయించాలి. ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదు. చెత్తను పునర్వినియోగం చేసి.. సంపద సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నాం. ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతుంది. నేరస్థుల పట్ల కఠినంగా ఉంటాం. వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టం' అని చంద్రబాబు హెచ్చరించారు. కార్యక్రమంలో మంత్రులు నారాయణ, ఆనం తదితరులు పాల్గొన్నారు.

# అప్పులు చేస్తే తప్ప సంక్షేమ పథకాలు సాగేలా లేవు

**-సేంద్రియ వ్యవసాయానికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం**

**-రసాయన ఎరువుల వాడకంతో క్యాన్సర్ ముప్పు**

**-చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీకి ఏర్పాట్లు**

**-నెల్లూరు పర్యటనలో సిఎం చంద్రబాబు**



**నెల్లూరు,ఫిబ్రవరి15(హైదరాబాద్ న్యూస్):** అప్పులు చేస్తేనే సంక్షేమ పథకాలు అమలు చేసే పరిస్థితి వచ్చిందని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. నెల్లూరు జిల్లా కందుకూరులో మాట్లాడిన ఆయన.. రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది.. అప్పులు చేస్తేనే కానీ సంక్షేమ పథకాలు అమలు చేసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ఒకప్పుడు వ్యవసాయానికి పంజాబ్ ఎంతో ప్రసిద్ధి చెందింది.. పురుగుమందులు విచ్చలవిడిగా వాడడం వల్ల అక్కడ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన చెందారు. చాలా మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు.. రాబోయే రోజుల్లో క్యాన్సర్ విస్తృతం కానుంది.. ఇప్పటి నుంచే ప్రజలు అప్రమత్తం కావాలని హెచ్చరించారు. ఎరువులు వేయకుండా పాత పద్ధతిలో వ్యవసాయం చేసే విధానాలను ప్రోత్సహిస్తున్నాను.. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది.. ప్రకృతి సేద్యాన్ని మరింత ప్రోత్సహిస్తామని అన్నారు.. చెత్త నుంచి సంపదను సృష్టించే కార్యక్రమాలను చేపడుతున్నాం.. పేపర్లు . బాటిళ్లను రీసైక్లింగ్ చేసే విధానాలను తీసుకువస్తున్నాం.. కందుకూర్‌లో 25 టన్నుల టన్నుల చెత్తను రీ సైక్లింగ్ చేసే పక్రియను ప్రారంభించడం అభినందనీయం అన్నారు.. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యతను సర్పంచులు తీసుకోవాలి.. కంపోస్ట్ తయారు చేసేందుకు షెడ్లు కూడా నిర్మించాం.. గ్రామాల్లో చెత్త పేరు కోకుండా సర్పంచులు చూసుకోవాలి.. ఏ సర్పంచ్ బాగా చేస్తే వారిని ప్రోత్సహిస్తాం అని బాబు అన్నారు. మున్సిపాలిటీలలో మునిసిపల్ చైర్మన్ లపై ఆ బాధ్యత ఉంటుంది.. అందరికీ ర్యాంకులు ఇస్తాం.. రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ చేసే వరకూ కార్యక్రమాలను కొనసాగిస్తాం.. 30 ఏళ్ల ముందు నేను డ్రిప్ ఇరిగేషన్ పెడితే అందరూ ఎగతాళి చేశారు.. ఇప్పుడు అది సర్వసాధారణమైంది.. గతంలో ఐ.టీ. గురించి మాట్లాడా.. ఇప్పుడు ఏ.ఐ. గురించి మాట్లాడుతున్నా.. గతంలో ఉద్యోగాలు చేయమని చెప్పా.. ఇప్పుడు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుతున్నాను అన్నారు. ప్రజల ఆహారపు అలవాట్లు మారాయి.. గతంలో అందరూ రాగిసంగటి తినేవారు.. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు రూపాయల కిలో బియ్యం తీసుకువచ్చారు.. ఇప్పుడు తృణ ధాన్యాలపై ప్రజల ఆసక్తిని చెబుతున్నారు.. రైతులలో కూడా మార్పు రావాలి.. ప్రజల అవసరాలకు అనువైన పంటలను పండించాలని సూచించారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం కింద ఇంటి వద్ద విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చు.. పేదరికం లేని సమాజాన్ని సాధించేందుకు అండగా ఉంటా.. పి 4 విధానాన్ని తీసుకువస్తున్నాం.. స్కిల్ డెవలప్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ పెడతాం అన్నారు చంద్రబాబు.. పొదుపు సంఘాలు పెట్టినప్పుడు కొందరు ఎగతాళి చేశారు.. ఆరోజు వేసిన విత్తనం ఈరోజు ఎంత ఎదిగిందో అందరూ చూస్తున్నారు.. గ్రామాల్లో డైరీ పరిశ్రమకు ప్రాధాన్యం ఇవ్వాలి.. ప్రస్తుతం జనాభా పెరగాల్సిన అవసరం ఉంది.. దీనిని బాధ్యతగా తీసుకోవాలి.. కొన్ని దేశాల్లో మనుషుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది.. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఈ ప్రాంతానికి నీటి సమస్య ఉండేది కాదు.. నదుల అనుసంధానాన్ని కూడా చేస్తాం.. విద్యుత్ చార్జీలు తగ్గించేందుకు సోలార్ ..విండ్ ఎనర్జీని తీసుకువస్తున్నాం.. ప్రపంచంలోనే ఉత్తమ విధానాలను తీసుకువచ్చి అమలు చేస్తాం..

## నేను సినిమాల్లోకి రావటానికి కారణం ఆమె : నిధి అగర్వాల్



అందాల భామ నిధి అగర్వాల్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చిన ఈ చిన్నది ఇప్పుడు తెలుగులో క్రేజీ ఆఫర్స్ ఆ అందుకుంటుంది. యంగ్ హీరోలతో మొదలు పెట్టి ఇప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసే రేంజ్ కు ఎదిగింది ఈ వయ్యారి భామ. నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.తొలి సినిమా ఫ్లాప్ అయినా కూడా ఈ అమ్మడు మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత అక్కినేని హీరో అఖిల్ సరసన సినిమా చేసింది. అఖిల్ నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేదు. వరుస ఫ్లాప్స్ పలకరిస్తున్న సమయంలోనే పూరి సినిమాలో ఛాన్స్ అందుకుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఈ సినిమా లో నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ వయ్యారి. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను కవ్వించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత క్రేజీ ఆఫర్స్ అందుకుంది. ఇక ఇప్పుడు ప్రభాస్ రాజా సాబ్, పవన్ కళ్యాణ్ హరిహరవీరమల్లు సినిమాలో నటిస్తుంది. ఈ రెండు సినిమాల షూటింగ్స్ శరవేగంగా జరుగుతున్నాయి. ఈ రెండు సినిమాల షూటింగ్స్ లో బిజీగా గడుపుతున్న ఈ అమ్మడు తాజాగా చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ బీగా మారాయి. నిధి అగర్వాల్ అంత ఈజీగా హీరోయిన్ అవ్వలేదు. ఎన్నో కష్టాలు భరించింది ఈ అమ్మడు. మొదటి సినిమా సమయంలో దాదాపు రెండేళ్లు సినిమా ఆఫీసుల చుట్టూ తిరిగిందట. తన కష్టాల గురించి ఓ ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె చూసి తాను కూడా సినిమాల్లోకి రావాలనుకున్నా.. ఆమెను ఇన్స్పిరేషన్‌గాతీసుకున్నా.. మొదట్లో ఇంట్లో ఒప్పుకోలేదు. ఆతర్వాత నన్ను ఎంకరేజ్ చేశారు. దాదాపు రెండేళ్ల పాటు ఆఫీసుల చుట్టూ తిరిగాను. ఆఫీసుల చుట్టూ తిప్పించుకొని ఆతర్వాత అవకాశం లేదు అంటూ పంపించేశారు.



## రూ. 300 కోట్ల క్లబ్‌లో చేరిన “సంక్రాంతికి వస్తున్నాం”

విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అంతేగాకుండా తెలుగులో ఈ రికార్డు సాధించిన తొలి చిత్రంగా రికార్డు నమోదు చేసింది. మరోవైపు టాలీవుడ్ నుంచి సీనియర్ నటులలో రూ.300 కోట్ల క్లబ్‌లో ఎంటర్ అయిన నటుడిగా వెంకీ మామ రికార్డు సృష్టించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అంతర్జాతీయ స్థాయిలో టాప్ కంపెనీ సీఈఓ సత్య ఆకెళ్ల (అవసరాల శ్రీనివాస్)భారత్ పర్యటనకు వస్తారు. ఈ నేపథ్యంలో తమ రాష్ట్రానికి పెట్టుబడుల కోసం ఆయనను ముఖ్యమంత్రి (నరేశ్) తెలంగాణకు ఆహ్వానిస్తారు. పార్టీ ప్రెసిడెంట్ (వీటీవీ గణేశ్) స్పెషల్ పార్టీ అని సత్య ఆకెళ్లను తన ఫాంహౌస్‌ను తీసుకెళ్లడంతో కొందరు దుండగులు సత్య ఆకెళ్లను కిడ్నాప్ చేసి.. జైల్లో ఉన్న తమ అన్న పప్పా పాండేను విడుదల చేయాలని డిమాండ్ చేస్తారు. ఇక సత్య కిడ్నాప్ అంశం బయటకు వస్తే రాష్ట్ర పరువు పోతుందని భావించిన సీఎం మాజీ పోలీసాఫీసర్ ఐడీ రాజు (వెంకటేశ్)ని తేవాలనుకుంటాడు. అయితే నిజాయితీ గల ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన వైడీ రాజు రాజమండ్రిలో తన భార్య (ఐశ్వర్యరాజేశ్) పిల్లలతో హాయిగా గడుపుతుంటాడు. దీంతో రాజును తీసుకొచ్చేందుకు సత్యకు సెక్యూరిటీ ఇచ్చిన అతని మాజీ ప్రేయసి (మీనాక్షి చౌదరి) వెళ్తుంది. ఇంతకీ రెస్క్యూ ఆపరేషన్ చేసేందుకు వైడీ రాజు ఒప్పుకున్నాడా..? మీనాక్షి, రాజు విడిపోయేందుకు కారణాలేంటి.. ప్రేయసి వచ్చాక రాజు భార్య ఎలా మారింది.. సత్య ఆకెళ్లను కిడ్నాప్ నుంచి రాజు కాపాడాడా..? అన్నదే కథ.




## గ్రామీ అవార్డులో సత్తాచాటిన భారత సంతతి మహిళ

సంగీత రంగంలో ప్రతిష్ఠాత్మకంగా అందించే 67వ ‘గ్రామీ అవార్డుల’ ప్రదానోత్సవం అమెరికాలోని లాస్‌ఏంజిల్స్‌లో ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకకు దిగ్గజ సంగీత దర్శకులతో పాటు సింగర్స్ హాజరై సందడి చేశారు. ఇక ఈ అవార్డు వేడుకలలో భారత సంతతికి చెందిన ఇండో-అమెరికన్ సింగర్, వ్యాపారవేత్త చంద్రికా టాండన్ అవార్డు అందుకుంది. చంద్రిక రూపొందించిన ‘త్రివేణి’ అనే ఆల్బమ్ బెస్ట్ న్యూ ఏజ్ యాంబియంట్ ఆర్ చాంట్ ఆల్బమ్‌గా అవార్డును దక్కించుకుంది. ఉత్తమ లాటిన్ పాప్ ఆల్బమ్‌కి గాను పాప్ సింగర్ షకీరా అవార్డును అందుకోగా.. ఉత్తమ డ్యాన్స్ పాప్ రికార్డింగ్ విభాగంలో చార్లీ %శజశ% అవార్డును దక్కించుకుంది.



## ఇప్పుడు పోస్టర్‌తో బయట, త్వరలో పోస్టర్‌లో లోపట..

### ఆసక్తికరంగా మోనాలిసా పోస్టు

మహా కుంభ మేళాలో వైరల్ అయిన పూసలమ్ముకునే 16 ఏళ్ల అమ్మాయి మోనాలిసా భోస్లే బాలీవుడ్ ఛాన్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. హిందీ సినిమా ‘ది డైరీ ఆఫ్ మణిపూర్’ తో తెరంగేట్రం చేసేం దుకు సిద్ధమైంది. ఈ సినిమాలో నటించేందుకు మోనాలిసా నుంచి రచయిత, దర్శకుడు సనోజ్ మిశ్రా సంతకం కూడా తీసుకున్నారు. చిత్రీకరణ సైతం ఈ నెలలోనే ప్రారంభం కాబోతోంది. ఈ క్రమంలో తన సినీ ప్రయాణంపై మోనాలిసా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. థియేటర్ బయట అల్లు అర్జున్ పుష్ప-2 పోస్టర్ పక్కన నిలబడిన ఫొటోను మోనాలిసా ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఇప్పుడు పోస్టర్ బయట నిలబడ్డానని, త్వరలోనే పోస్టర్‌లో కనిపిస్తానంటూ తెలిపింది. ‘ఈ రోజు పోస్టర్ బయట. రేపు పోస్టర్ లోపల. కాలచక్రం అంటే ఇదే. త్వరలోనే ముంబైలో కలుద్దాం. అల్లు అర్జున్ పుష్ప-2’ అంటూ’ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు ఆమెకు ఆల్‌ది బెస్ట్ చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు.



## గోవా ఆత్మహత్య చేసుకున్న కబాలి నిర్మాత కేపీ చౌదరి

ప్రముఖ నిర్మాత కేపీ చౌదరి (కృష్ణప్రసాద్) ఆత్మహత్య చేసుకున్నారు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కేపీ చౌదరి గోవాలో బలవన్మరణానికి పాల్పడ్డారు. సోమవారం ఉదయం పోలీసులు వెళ్లి చూసేసరికి ఆయన నిర్జీవంగా కనిపించారు. దీంతో పోలీసులు ఆత్మహత్య కేసు నమోదు చేసుకున్నారు. కేపీ చౌదరి పూర్తి పేరు కృష్ణప్రసాద్ చౌదరి. 2016లో సినీ రంగంలోకి ప్రవేశించాడు. సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన కబాలి సినిమా తెలుగు వర్షన్‌కు ఆయన నిర్మాతగా వ్యవహరించారు. పలు తెలుగు, తమిళ సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. సర్దార్ గబ్బర్ సింగ్, అర్జున్ సురవరం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు వంటి పలు సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. అయితే నిర్మాతగా మారిన తర్వాత కేపీ చౌదరికి కలిసి రాకపోవడంతో గోవాలో ఓమ్ పబ్‌ను స్టార్ట్ చేశాడు. అక్కడ కూడా లాస్ రావడంతో తనకు ఉన్న పరిచయాలతో సెలబ్రెటీలకు డ్రగ్స్ విక్రయాలు చేయడం మొదలుపెట్టారని అప్పట్లో వార్తలు వచ్చాయి.హైదరాబాద్‌లోని వరలక్ష్మీ టిఫిన్స్ డ్రగ్స్ కేసులోనూ కేపీ చౌదరి నిందితుడిగా ఉన్నారు.

## ప్రళయ కాల రుద్రుడిగా ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు కుటుంబం నుంచి వస్తున్న ఈ మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ని ప్రకటించింది. ఈ మూవీ నుంచి ప్రభాస్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో రుద్రుడిగా ప్రభాస్ నటించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్ విడుదల చేసింది. ప్రళయ కాల రుద్రుడు.. త్రికాల మార్గదర్శకుడు, శివాజ్ఞ పరిపాలకుడు అంటూ ప్రభాస్ పోస్టర్‌ని పంచుకుంది. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది.




Printed, Published & Owned by G.Soumya, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: G.Soumya, RNI NO. APTEL/2007/19965, Cell : 8989575586,